వెబ్, డిజిటల్ & ప్రింటింగ్ న్యూస్ పేపర్

THE MOST Sensational TELUGU DAILY IN TELUGU STATES

www.kakatiyadaily@gmail.com



ఎడిటర్ ఇన్ చీఫ్ బెనర్జీనాథ్ చౌదరి

POSTAL REGD.NO.AP/VJ/GTR/58/2005

RNI.REGD.No.APTEL/2003/14530

"ప్రజాపక్షం- ప్రత్యక్షర సాక్ష్యం"

Estd: 2003

# కాకతీయ ®

దినపత్రిక

13-09-2026 | ఆదివారం | గుంటూరు | రూ - 1-00 | పేజీలు : 8 | సంపుటి - 23 | సంచిక - 129

Epaper: kakatiyadaily.com | facebook: Kakatiya Daily | twitter.com: kakatiya | instragram.com : Kakatiya Daily

Editor in Chief Benarji Naddh 7729995277, 9989320577

Published From : GUNTUR, KHAMMAM, ANANTAPUR & KAKINADA


కాకతీయ ఈ పేపర్ కొరకు kakatiyadaily.com లాగిన్ అవ్వండి.. 7729995277 వాట్సప్‌కు జాయిన్ అవ్వండి..



Legal affairs
All Legal Affairs About kakatiya Should be filed in Guntur Courts only


# కూటమికి "లోకల్" టెస్ట్..

- స్థానిక పోరు.. పాలనకు రెఫరెండమా?
- వైసీపీకి పొలిటికల్ ఛాన్స్!
- ఎవరు గెలిచినా.. సంకేతాలు మాత్రం కీలకమే!
- కూటమి రెండేళ్లకు ప్రజల మార్కులెన్ని?
- స్థానిక ఎన్నికలు.. 2029కు ట్రైలర్?




- బ్యాలెట్ బాక్సుల్లో కూటమి పాలనకు పరీక్ష!
- సర్వేలకు భిన్నంగా.. గ్రామం నుంచి నగరం వరకు అసలైన తీర్పు
- అధికార పక్షం అంగీకరించకపోయినా.. ఫలితాలపై రాజకీయ ప్రభావం తప్పదా?

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు శరవేగంగా సాగుతున్న నేపథ్యంలో.. ఈ ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనకు రెఫరెండంగా మారతాయా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. సర్వే సంస్థలు, ఒపీనియన్ పోల్స్ ఎన్ని వచ్చినా.. గ్రామం నుంచి నగరం వరకు ఓటర్లు నేరుగా తమ ఓటు హక్కును వినియోగించుకునే స్థానిక ఎన్నికల ఫలితాలు మాత్రం క్షేత్రస్థాయి ప్రజాభిప్రాయానికి మరింత దగ్గరగా ఉంటాయన్న అభిప్రాయం ఉంది. అయితే, ఈ పోరును బహిరంగంగా పాలనపై రెఫరెండంగా అంగీకరించేందుకు అధికార కూటమి సిద్ధపడుతుందా? అన్నదే ఇప్పుడు ఆసక్తికర ప్రశ్న. సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా అధికారంలో ఉన్న పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలను తమ ప్రభుత్వ పనితీరుపై రెఫరెండంగా ప్రకటించేందుకు అంతగా ఆసక్తి చూపవు. ఇందుకు ప్రధాన కారణం.. స్థానిక ఎన్నికల స్వభావమే. రాష్ట్రస్థాయి ప్రభుత్వ పనితీరుతో పాటు స్థానిక అభ్యర్థి వ్యక్తిగత ఇమేజ్, కుల సమీకరణాలు, స్థానిక సంబంధాలు, ఆర్థిక ప్రభావం, గ్రామీణ వర్గాల మధ్య ఉన్న సమీకరణాలు వంటి అనేక అంశాలు ఫలితాలను ప్రభావితం చేస్తాయి. ప్రభుత్వంపై సానుకూలత ఉన్నప్పటికీ.. ఒక సర్పంచ్, ఎంపీటీసీ లేదా కార్పొరేటర్ అభ్యర్థిపై స్థానికంగా ఉన్న వ్యతిరేకత కారణంగా ఆ పార్టీ అభ్యర్థి ఓడిపోవచ్చు. అందుకే అధికార కూటమి ఈ ఎన్నికల్లో భారీ విజయం సాధిస్తామనే ధీమా వ్యక్తం చేసినా.. వాటికి ముందుగానే 'రెఫరెండం' అనే ముద్ర వేయడం ద్వారా రాజకీయంగా అనవసరమైన రిస్క్ తీసుకునే అవకాశం తక్కువ.

అయితే ప్రైవేటు సర్వేలు, ఒపీనియన్ పోల్స్‌కు భిన్నంగా స్థానిక ఎన్నికలు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితిని కొంత స్పష్టంగా ఆవిష్కరించే అవకాశం ఉంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన తీర్పు తర్వాత కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల స్పందన ఎలా ఉందన్నది ఈ ఎన్నికల్లో కొంతవరకు ప్రతిబింబించవచ్చు. సూపర్ సిక్స్ హామీల అమలు, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి సంక్షేమ కార్యక్రమాలు, అమరావతి అభివృద్ధి, మౌలిక వసతులపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు.. గ్రామీణ, పట్టణ ఓటర్లపై ఎలాంటి ప్రభావం చూపాయన్నది స్థానిక ఫలితాల్లో కనిపించే అవకాశం ఉంది. ముఖ్యంగా ప్రభుత్వం పట్ల ఉన్న సంతృప్తి లేదా అసంతృప్తి.. స్థానిక అభ్యర్థుల ఎంపిక, పార్టీ సమీకరణాలతో కలిసిపోయి ఓటర్ల తీర్పులో బయటపడుతుంది.

## వైసీపీకి 'రెఫరెండం' రాజకీయ ఆయుధమా?

ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీకి మాత్రం ఈ ఎన్నికలు మరో విధంగా కీలకం. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, హామీల అమలులో జాప్యాన్ని ఎత్తిచూపుతూ.. స్థానిక ఎన్నికలను ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణగా ప్రచారం చేసే అవకాశం ఉంది. అయితే ఈ వాదనను రాజకీయంగా బలంగా వినిపించాలంటే వైఎస్సార్‌సీపీకి కేవలం ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరిపోదు. క్షేత్రస్థాయిలో ప్రతి పంచాయతీ, ప్రతి వార్డు, ప్రతి స్థానంలోనూ గట్టి పోటీ ఇవ్వాల్సి ఉంటుంది. ముఖ్యంగా 2024 ఎన్నికల తర్వాత పార్టీ ఎదుర్కొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. స్థానిక ఎన్నికల్లో తన బలం ఎంతమేరకు పునరుద్ధరించుకుందో నిరూపించుకోవాల్సిన అవసరం ఆ పార్టీకి ఉంది.


## కూటమికి అసలు పరీక్ష ఇక్కడే!

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి కూడా ఈ ఎన్నికలు అంత సులభమైనవి కావు. రాష్ట్రస్థాయిలో మిత్రపక్షాల మధ్య ఉన్న సమన్వయం క్షేత్రస్థాయిలో ఎంతవరకు కొనసాగుతుందన్నది కీలకం. గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల స్థాయిలో సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపిక, టికెట్ల కేటాయింపు సమయంలో పార్టీల మధ్య పోటీ, అసంతృప్తి, అంతర్గత విభేదాలు తలెత్తకుండా చూడటం కూటమి నాయకత్వానికి పెద్ద సవాలుగా మారవచ్చు. అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి సాధించిన విజయాన్ని స్థానిక స్థాయిలోనూ కొనసాగించగలిగితే.. కూటమి సమన్వయం మరింత బలపడినట్లవుతుంది. అదే సమయంలో స్థానికంగా మిత్రపక్షాల మధ్య ఓట్ల బదిలీ ఎంతవరకు జరుగుతుందన్నదీ ఈ ఎన్నికలు తేల్చే అవకాశం ఉంది.

## అంగీకరించకపోయినా.. ప్రజల తీర్పే!

అధికార కూటమి ఈ ఎన్నికలను పాలనపై రెఫరెండంగా అంగీకరించకపోవచ్చు. వైఎస్సార్‌సీపీ మాత్రం దానిని రెఫరెండంగా ప్రచారం చేయవచ్చు. కానీ చివరకు రాజకీయ పార్టీల వాదనల కంటే.. బ్యాలెట్ బాక్సుల నుంచి వచ్చే ఫలితాలకే ప్రాధాన్యం ఉంటుంది. కూటమి స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించి భారీ విజయాన్ని సాధిస్తే.. అది ప్రభుత్వానికి రాజకీయంగా బలమైన ఆమోదంగా భావించే అవకాశం ఉంటుంది. అదే సమయంలో వైఎస్సార్‌సీపీ గణనీయమైన స్థాయిలో పుంజుకుంటే.. ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి మొదలైందనే రాజకీయ చర్చకు అది బలం చేకూర్చవచ్చు. అందుకే అధికారికంగా ఏ పార్టీ అంగీకరించినా, అంగీకరించకపోయినా.. స్థానిక ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వానికి ఒక రకమైన పాలనా గ్రేడింగ్‌గా నిలిచే అవకాశముంది. గ్రామం నుంచి నగరం వరకు ప్రజలు ఇచ్చే తీర్పు.. కూటమి రెండేళ్ల పాలనపై ఉన్న మూడ్‌ను అంచనా వేసేందుకు రాజకీయ పార్టీలకు కీలక సంకేతాలను ఇవ్వనుంది. అంతేకాదు.. ఈ ఫలితాలు 2029 సార్వత్రిక ఎన్నికల దిశగా ఏ పార్టీకి ఎలాంటి వ్యూహం అవసరమో సూచించే పొలిటికల్ రోడ్‌మ్యాప్‌కు తొలి సంకేతాలుగా మారే అవకాశం ఉంది.

## శ్రీకాకుళం నుంచి పల్నాడు వరకు వర్షాలు.. ఏపీఎస్డీఎంఏ అలర్ట్



- అల్పపీడనం ప్రభావంతో ఏపీలో వర్ష సూచన
- కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ జిల్లాలకు భారీ వర్ష హెచ్చరిక
- గంటకు 60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం
- శ్రీకాకుళం నుంచి పల్నాడు వరకు వర్షాలు కురుస్తాయని అంచనా
- అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ప్రజలకు సూచన

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో రానున్న కొన్ని గంటల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. రాగల 6 గంటల

02

## అమరావతి క్వాంటం బయో వ్యాలీకి కేంద్ర సాయం.. చంద్రబాబు పాలనలో ఏపీ సురక్షితంగా ఉంటుంది: నడ్డా

- చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటీలను ప్రారంభించిన నడ్డా
- సంజీవని పథకాన్ని జాతీయ స్థాయిలో అమలు చేసే దిశగా ఆలోచిస్తామని వెల్లడి
- విజన్, నిబద్ధత కలిగిన నాయకుడు చంద్రబాబని ప్రశంస







విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదిక ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ... అమరావతిలో 'క్వాంటం బయో వ్యాలీ'ని ఏర్పాటు చేయాలనే చంద్రబాబు ఆలోచనను ఆకాశానికెత్తారు. బయో వ్యాలీకి జాతీయ స్థాయిలో గుర్తింపు ఇవ్వాలన్న వినతికి సానుకూలంగా స్పందించిన ఆయన, దీనికి అవసరమైన సాంకేతిక సాయం అందించేందుకు కేంద్రం నుంచి ఒక ప్రత్యేక నిపుణుల బృందాన్ని అమరావతికి పంపుతామని హామీ ఇచ్చారు. చంద్రబాబు రూపొందించిన 'సంజీవని' పథకం ప్రాధాన్యతను కొనియాడిన నడ్డా.. దీనిని జాతీయ స్థాయిలో అమలు చేసే దిశగా ఆలోచిస్తామని తెలిపారు. చంద్రబాబు ప్రస్తావించిన 'వంటిల్లే ఫార్మసీ – ఆహారమే ఔషధం' అనే ఆలోచన సరైనదని, మెరుగైన ఆరోగ్యానికి అదే మూలసూత్రమని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ, హంద్రీ-నీవా వంటి సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయడంలో సీఎం చిత్తశుద్ధిని ఆయన అభినందించారు. చంద్రబాబు విజన్, నిబద్ధత కలిగిన అరుదైన నాయకుడని, ఆయన సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని ప్రశంసించారు. ఈ సందర్భంగా వేదికపై చంద్రబాబుతో కలిసి నడ్డా సెల్ఫీ దిగడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వైద్య రంగానికి ఏపీ ప్రభుత్వం ఇస్తున్న అత్యున్నత ప్రాధాన్యతను మెచ్చుకుంటూ, కేంద్రం నుంచి రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలా సంపూర్ణ సహకారం ఉంటుందని నడ్డా హామీ ఇచ్చారు.

## బ్రిక్స్‌లో భారత్ దౌత్య విజయం.. విభేదాల మధ్యలోనూ సంయుక్త ప్రకటనపై ఏకాభిప్రాయం

- భారత్ చర్చలతో విభేదాలను పరిష్కరించినట్లు సమాచారం
- తెల్లవారుజామున 4 గంటల వరకు సంప్రదింపులు సాగినట్లు వెల్లడి
- ఇరాన్, సౌదీ, యూఏఈ విభేదాల నేపథ్యంలో ఒప్పందం
- మేలో సంయుక్త ప్రకటనకు బ్రిక్స్ దేశాలు అంగీకరించని వైనం
- గ్లోబల్ సౌత్ ప్రయోజనాలపై భారత్ ప్రత్యేక దృష్టి

ప్రపంచ రాజకీయాల్లో విభేదాలు కొనసాగుతున్న వేళ బ్రిక్స్‌లో భారత్ కీలక దౌత్య విజయం సాధించింది. సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించి సంయుక్త ప్రకటనకు మార్గం సుగమం చేసింది. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో

02



కాకతీయ ప్రాంతీయమ్

## భారీ ప్యాకేజీతో పౌల్ట్రీ రంగానికి కొత్త ఊపిరి: అచ్చెన్నాయుడు

రాష్ట్రంలో పౌల్ట్రీ రంగాన్ని బలోపేతం చేసి, పౌల్ట్రీ రైతులకు పూర్తి స్థాయి అండగా నిలిచేందుకు 'ఏపీ పౌల్ట్రీ డెవలప్‌మెంట్ పాలసీ 2026--29'కు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలో పౌల్ట్రీ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను కలిసిన సందర్భంగా మాట్లాడిన మంత్రి... ఈ రంగం అభివృద్ధికి రూ.657 కోట్ల భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించామని వెల్లడించారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను పెంచడమే ఈ పాలసీ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా కోళ్ల ఫారాలు, హేచరీల రుణాలపై 4 శాతం వడ్డీ రాయితీ, లో-టెన్షన్ ఫారాలకు యూనిట్‌కు రూ.3.75, ఫీడ్ మిక్సింగ్ యూనిట్లకు రూ.4.75 టారిఫ్ క్రమబద్ధీకరణ కల్పించామన్నారు. కొత్త ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్డ్ (ఇుజ) పౌల్ట్రీ షెడ్లకు రూ.25 లక్షల వరకు, పాత షెడ్ల ఆధునీకరణకు రూ.20 లక్షల వరకు 25 శాతం క్యాపిటల్ సబ్సిడీ అందించే అవకాశం కల్పించామని తెలిపారు. బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ ద్వారా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏటా 2,720 మదర్ పౌల్ట్రీ యూనిట్లను స్థాపిస్తామన్నారు. పీపీపీ విధానంలో విజయవాడ, విశాఖపట్నం, చిత్తూరు కేంద్రాలుగా ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని, ఫీడ్ వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్రంతో చర్చించి నూక బియ్యం సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

## శ్రీకాకుళం నుంచి పల్నాడు వరకు వర్షాలు.. ఏపీఎస్డీఎంఏ అలర్ట్

**మొదటి పేజీ తరువాయి**

పాటు శ్రీకాకుళం నుంచి పల్నాడు వరకు ఉన్న జిల్లాల్లో అల్పపీడన ప్రభావంతో వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ముఖ్యంగా కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ జిల్లాల్లో రాగల రెండు గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ వర్షాలతో పాటు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. పైన పేర్కొన్న మూడు జిల్లాలు మినహా మిగిలిన చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల హెచ్చరికల దృష్ట్యా, అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## బ్రిక్స్‌లో భారత్ దౌత్య విజయం.. విభేదాల మధ్యలోనూ సంయుక్త ప్రకటనపై ఏకాభిప్రాయం

**మొదటి పేజీ తరువాయి**

జరుగుతున్న 18వ బ్రిక్స్ సదస్సు తొలి రోజున ఈ ప్రకటన విడుదలయ్యే అవకాశం ఉంది. భారత్ శుక్రవారం నుంచి శనివారం తెల్లవారుజామున 4 గంటల వరకు సభ్య దేశాలతో వరుసగా చర్చలు జరిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. పలు వివాదాస్పద అంశాలపై భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించేందుకు భారత్ తీవ్రంగా ప్రయత్నించినట్లు పేర్కొన్నాయి. ముఖ్యంగా ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ ఒకే బ్రిక్స్ వేదికలో ఉండటం ఈ చర్చలను మరింత క్లిష్టంగా మార్చింది. పశ్చిమాసియాలో యుద్ధాలు, ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ దేశాల మధ్య ఉన్న విభేదాలను అధిగమించి ఏకాభిప్రాయం సాధించడం పెద్ద దౌత్య సవాలుగా మారింది. ఇరాన్, యూఏఈ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మేలో జరిగిన బ్రిక్స్ మంత్రివర్గ సమావేశం తొలిసారి సంయుక్త ప్రకటన లేకుండానే ముగిసింది. అప్పట్లో భారత్ ఛైర్ స్టేట్‌మెంట్, ఔట్‌కమ్ డాక్యుమెంట్‌ను మాత్రమే విడుదల చేసింది. ఈసారి మాత్రం సంయుక్త ప్రకటనకు సభ్య దేశాలు అంగీకరించాయి. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ యుద్ధానికి బదులుగా చర్చలు, దౌత్యం ద్వారా సమస్యలకు పరిష్కారం కనుగొనాలని పదేపదే చెబుతోంది. జీ20 అధ్యక్ష బాధ్యతల సమయంలో అనుసరించిన విధంగానే బ్రిక్స్‌లోనూ భారత్ గ్లోబల్ సౌత్ ప్రయోజనాలను ముందుకు తీసుకెళుతూ పశ్చిమ దేశాలకు వ్యతిరేక వేదికగా బ్రిక్స్‌ను మార్చకుండా బ్యాలెన్స్‌డ్ వైఖరిని కొనసాగిస్తోంది. బ్రిక్స్‌లో సభ్య దేశాల సంఖ్య పెరగడం ఏకాభిప్రాయ సాధనను మరింత కష్టతరం చేసిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత్, బ్రెజిల్ బ్రిక్స్‌ను ప్రధానంగా ఆర్థిక వేదికగా చూస్తుండగా.. చైనా, రష్యా దాన్ని భౌగోళిక రాజకీయ వేదికగా చూస్తున్నాయని విశ్లేషణలు చెబుతున్నాయి.

## అర్జెంటీనాలో రాత్రికి రాత్రే వెనక్కి వెళ్లిన సముద్రం.. అసలేం జరిగింది?

- **అర్జెంటీనాలో సముద్రం ఎండిపోయిందన్న వార్తల్లో నిజం లేదన్న నిపుణులు**
- **బలమైన గాలులు, ఆటుపోట్ల వల్లే నీరు తాత్కాలికంగా వెనక్కి**
- **కొన్ని గంటల్లోనే సాధారణ స్థితికి సముద్రపు నీటిమట్టం**
- **ఇది సునామీ హెచ్చరిక కాదని, ఆందోళన చెందవద్దని నిపుణుల స్పష్టీకరణ**



అర్జెంటీనాలో రాత్రికి రాత్రే సముద్రం ఎండిపోయిందంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వార్తలు తీవ్ర కలకలం రేపాయి. అయితే, ఇది అవాస్తవమని, ప్రకృతి వైపరీత్యం కాదని, కేవలం ఒక తాత్కాలిక సహజ ప్రక్రియ మాత్రమేనని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**అసలేం జరిగింది?..** అర్జెంటీనాలోని మార్ డెల్ ప్లాటా తీరంలో అట్లాంటిక్ మహాసముద్రం నీరు సుమారు 23 కిలోమీటర్ల మేర వెనక్కి తగ్గినట్టు వార్తలు వచ్చాయి. సముద్రం వెనక్కి తగ్గడం వల్ల, సాధారణంగా నీటిలో మునిగి ఉండే 'రెస్టింగా డెల్ ఫారో' అనే భారీ శిలా ప్రదేశం పూర్తిగా బయటపడింది. తీరంలో నిలిచిపోయిన పడవలు, వెనక్కి వెళ్ళిన సముద్ర గర్భం దృశ్యాలను చూసి స్థానికులు, పర్యాటకులు విస్మయానికి గురయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో, సముద్రం ఎండిపోయిందనే తప్పుడు ప్రచారం జోరందుకుంది.

**నిపుణుల వివరణ..** అయితే, ఇది సునామీ హెచ్చరిక గానీ, సముద్రం శాశ్వతంగా ఎండిపోవడం గానీ కాదని నిపుణులు తేల్చిచెప్పారు. తీరం నుంచి సముద్రం వైపు బలమైన గాలులు వీయడం, అదే సమయంలో సముద్రపు పోటు తక్కువగా ఉండటం వల్ల నీరు తాత్కాలికంగా వెనక్కి వెళ్లిందని వివరించారు. కొన్ని గంటల వ్యవధిలోనే నీటిమట్టం తిరిగి సాధారణ స్థాయికి చేరుకుందని అర్జెంటీనా మీడియా వెల్లడించింది. సాధారణంగా భూకంపం సంభవించినప్పుడు నీరు వేగంగా వెనక్కి వెళ్లి, తిరిగి భారీ అలలతో విరుచుకుపడితే దానిని సునామీగా పరిగణిస్తారు. కానీ ఇక్కడ కేవలం వాతావరణ మార్పుల వల్లే నీరు వెనక్కి వెళ్లి, అనంతరం తిరిగి ప్రశాంతంగా యథాస్థితికి చేరుకుంది. కాబట్టి, సముద్రం అదృశ్యమైందంటూ వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని నిపుణులు స్పష్టం చేశారు.

# శభాష్..పాక్ ని గేటు బయటే ఉంచిన భారత్ !




ఏ చిన్న పాటి అవకాశం దొరికినా భారత్ మీద దాయాది పాక్ విరుచుకుపడడానికి చూస్తుంది అన్నది తెలిసిందే. భారత్ తో వెయ్యేళ్ళ పాటు యుద్ధం చేస్తామని ప్రకటించిన ఆ దేశం నోటితో కూడా మంచి మాట చెప్పదు, నొసటితో మాత్రమే కాదు నిలువెల్లా భారత్ పట్ల అసూయను ద్వేషాన్ని వెళ్ళగక్కుతోంది. అందుకే భారత్ పాక్ ని ఎక్కడ పెట్టాలో అక్కడ పెట్టింది. తాజాగా చూస్తే ఢిల్లీ వేదికగా అంగరంగ వైభవంగా బ్రిక్స్ అంతర్జాతీయ సదస్సు జరుగుతోంది. ఇందులో పదకొండు దేశాలు ఉన్నాయి. ప్రత్యేకించి చైనా రష్యా కూడా ఉన్నాయి. కానీ పక్కనే ఉన్న పాక్ కి మాత్రం బ్రిక్స్ లో ప్లేస్ లేదు, ఇలా ఎందుకు అంటే పాక్ బుద్ధి చూసే భారత్ పక్కన పెట్టింది అని అంటున్నారు.

బ్రిక్స్ లో చేరడానికి పాకిస్తాన్ చాలా కాలంగానే ప్రయత్నం చేస్తోంది. జీ 7 కంటే పవర్ ఫుల్ గా మారుతున్న బ్రిక్స్ గురించి అంతర్జాతీయ సమాజమే ఆలోచిస్తున్న వేళ తాను కూడా అందులో చేరి తన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవడమే కాదు బహు పాక్షిక సంబంధాలను అభివృద్ధి చేసుకుంటే తన ప్రతిష్ట కూడా పెరుగుతుందని పాక్ ఆశ పెట్టుకుంటోంది. కానీ బ్రిక్స్ లో చేరాలీ అంటే భారత్ అనుమతి ఉండాలి. అక్కడే పాక్ కి తేడా కొడుతోంది. పాక్ ఎంతగా ఒత్తిడి పెడుతున్నా మరెంతలా ప్రయత్నం చేస్తున్నా భారత్ అయితే ససేమిరా అనే అంటోంది.

**మూడేళ్ళ నుంచి :** ఇక పాక్ తీరు చూస్తే బ్రిక్స్ లో చేరి పోవాలన్న అతి ఉత్సాహం కనిపిస్తోంది. మూడేళ్ళుగా ఆ దేశం చేయని ప్రయత్నం లేదు, 2023 లోనే పాక్ తన సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకుంది అని గుర్తు చేస్తున్నారు. అయితే బ్రిక్స్ లో ఉన్న నిబంధనలు ప్రకారం అన్ని దేశాలూ అంగీకరిస్తేనే ఏ కొత్త దేశానికి అయినా సభ్యత్వం లభిస్తుంది. అలా బ్రిక్స్ లో ఎంట్రీ కోసం పాక్ ఎంతలా ప్రాధేయపడుతున్నా భారత్ నుంచి మాత్రం సానుకూలత రాకపోవడంతో పాక్ ఆశలు అడియాసలు అవుతున్నాయి. ఇక తాజాగా సెప్టెంబర్ 12, 13 తేదీలలో ఢిల్లీ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ లో సభ్యత్వం సంపాదించేందుకు పాక్ ఎత్తులే వేసింది అని అంటున్నారు. తనకు సన్నిహితంగా ఉంటూ వస్తున్న చైనా రష్యా దేశాల మద్దతు కూడగట్టడానికి ప్రయత్నించింది అని కథనాలు వచ్చాయి. రష్యాలో పాకిస్తాన్ రాయబారి మహమ్మద్ ఖలీద్ జమాలీ అయితే దీని మీద మాట్లాడుతూ బ్రిక్స్ సభ్య దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా కూడా వెల్లడించారు.

**భారత్ కీలకం :** బ్రిక్స్ లో భారత్ అత్యంత కీలక దేశంగా ఉంది. ఇప్పటికి 18 ఏళ్ళ క్రితం బ్రిక్స్ ఏర్పడితే ఇప్పటికి నాలుగు సమావేశాలు భారత్ వేదికగా జరిగాయి. అంతే కాదు ఇపుడు సభ్య దేశాల సంఖ్య కూడా పెరిగింది. భారత్ వాణిజ్యం కూడా బ్రిక్స్ దేశాలతో కలసి బాగా పెరిగింది. బ్రిక్స్ దేశాలకు భారత్ ఎగుమతులు 48.8 శాతం విస్తరించాయి. అవి 64.3 బీల్యన్ డాలర్ల నుంచి 95.7 బిలియన్ డాలర్లకు ఎగబాకాయి. ప్రపంచంలో కూడా భారత్ ప్రతిష్ట విస్తరించింది. దీంతో దాయాది పాక్ కి కన్ను కుడుతోంది. తనను కూడా చేర్చుకోవాలని ఎంతగానో ఆరాటపడుతోంది. అందుకు చేయని ప్రయత్నం లేదు. అయితే భారత్ ఆమోదం లేకపోతే పాక్ బ్రిక్స్ గేట్ బయటనే ఉంటుంది తప్పించి లోపలికి నో ఎంట్రీ అని అంతర్జాతీయ నిపుణులు అంటున్నారు. భారత్ మాత్రం పాక్ విషయంలో కఠినంగా ఉండడం పట్ల భారతీయులతో సహా అంతా శభాష్ అని అంటున్నారు.

## సొంతంగా అసెంబ్లీ.. కాంగ్రెస్ కు బీఆర్ఎస్ ఇలా షాకిస్తుందనుకోలేదు



శాసనసభలో మైకులు కట్ చేశారు.. సస్పెన్షన్ ఆర్డర్లు చేతిలో పెట్టారు.. 'పో పోయి బయట కూర్చో' అని పంపేశారు. మరి దానికి బిఆర్ఎస్ ఊరుకుంటుందా? "మీరు అసెంబ్లీలో మాట్లాడనివ్వకపోతే ఏంది భాయ్ మేమే ఓ సీరియల్ సెట్టింగ్ వేసి సొంతంగా అసెంబ్లీ నడిపిస్తాం" అంటూ తెలంగాణ భవన్‌లో ఏకంగా 'మాక్ అసెంబ్లీ' షురూ చేశారు. ఒకవైపు కాంగ్రెస్ దెబ్బకు నిజమైన అసెంబ్లీ నుంచి గెంటేస్తే ఇంకోవైపు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలు కౌంటర్ సినిమా లెవల్లో సెట్టింగ్స్ వేసేశారు. అసెంబ్లీ స్టైల్‌లోనే స్పీకర్ చైర్, మైకులు, బెంచీలు.. చివరికి మనుషులకు కారెక్టర్లు కూడా ఇచ్చేశారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావును తెచ్చి స్పీకర్ కుర్చీలో కూర్చోబెడితే.. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఏకంగా 'ముఖ్యమంత్రి' ప్రమోషన్ ఇచ్చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, గంగుల కమలాకర్ తమకు ఎప్పటినుంచో అలవాటైన 'మంత్రి' పాత్రల్లో జీవించేస్తున్నారు. అయితే అసలైన ట్విస్ట్ ఏంటంటే.. అసెంబ్లీలో ప్రశ్నించేందుకు సమయం దొరక్క బయటపడ్డ ప్రతిపక్ష బీఆర్ఎస్.. తమ సొంత మాక్ అసెంబ్లీలో 'ప్రతిపక్ష నేత' పాత్రను ఎవరికి ఇస్తుందోనని పాతబస్తీ నుంచి వరంగల్ దాకా జనాలు ఆసక్తిగా చూస్తున్నారు. కేటీఆర్, హరీశ్‌రావులు తమ నిజమైన విపక్ష క్యారెక్టర్లను ఇక్కడ రీ-క్రియేట్ చేస్తూ రేవంత్ సర్కార్ ఆరు గ్యారెంటీలపై సెటైర్ల వర్షం కురిపించేందుకు రెడీ అయ్యారు.

రైతు భరోసా ఎటుపోయింది? రుణమాఫీ ఏమైంది? మహాలక్ష్మి పథకం ఎప్పుడు వస్తుంది? అంటూ అసలు అసెంబ్లీలో అడగాల్సిన ప్రశ్నలన్నింటినీ ఈ 'తెలంగాణ భవన్ అసెంబ్లీ'లో స్క్రిప్ట్ రాసుకుని మరీ రిహార్సల్స్ చేస్తున్నారు. సెక్షన్ 22ూా నుంచి నిరుద్యోగ భృతి దాకా కాంగ్రెస్‌ను పిండి పిప్పి చేసేందుకు రోల్-ప్లే డ్రామా అదిరిపోయేలా ప్లాన్ చేశారు. ఏది ఏమైనా "మీరు మైకులు బంద్ చేస్తే.. మేము కొత్త మైకులు కొనుక్కుని మరీ సెట్ వేస్తాం" అని బీఆర్ఎస్ చూపించిన ఈ క్రియేటివిటీకి పొలిటికల్ సర్కిల్స్‌లో కామెంట్లు బాగానే పేలుతున్నాయి. ఈ డ్రామా కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగానే సెగ తగిలిస్తుందో లేక కేవలం సోషల్ మీడియాలో వ్యూస్ పెంచుకోవడానికి పరిమితమవుతుందో చూడాలి.

## లోకేశ్ చేతికి వైసీపీ మీడియా!! పెద్ద చానల్ పై బిగ్ డీల్



అగ్రశ్రేణి తెలుగు మీడియా చానల్ పై పెద్ద డీల్ కుదిరిందనే వార్త మీడియా సర్కిల్స్ ను ఊపేస్తోంది. రెండు రోజులుగా వైరల్ అవుతున్న ఈ సమాచారంతో మంత్రి లోకేశ్ చేతికి పెద్ద చానల్ చేరిందని అంటున్నారు. ఇప్పటివరకు వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆ మీడియాను బ్యాన్ చేశారని, కానీ రెండు రోజుల క్రితం ఈ పరిస్థితి మారిపోయిందని చెబుతున్నారు. మంత్రి నారా లోకేశ్ కు అత్యంత సన్నిహితుడిగా చెబుతున్న ఒక సీనియర్ పాత్రికేయుడు ప్రముఖ టీవీ చానల్ ఎడిటోరియల్ బృందంలో కీలక బాధ్యతలు తీసుకున్నారని అంటున్నారు. గతంలో ఒక మీడియా చానల్ ను నడిపిన ఆయన కొన్నాళ్లుగా టీడీపీ సోషల్ మీడియా విభాగాన్ని పర్యవేక్షిస్తున్నారని, ఇప్పుడు మళ్లీ మీడియా రంగంలోకి ఆయన వెళ్లడం వెనుక మంత్రి లోకేశ్ ఉన్నారని ప్రచారం జరుగుతోంది.

సీనియర్ పాత్రికేయుడు ఎంట్రీతో ప్రముఖ చానల్ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అవుతోంది. తెలుగు రాష్ట్రాల్లో అగ్రశ్రేణి మీడియా చానల్ గా ఆ మీడియా నెట్ వర్క్ గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఆ సంస్థ యాజమాన్యం కారణంగా గత ప్రభుత్వంలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరించిందని విమర్శలు ఎదుర్కొంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సదరు మీడియా చానల్ వ్యవహారశైలిని బహిరంగంగా తప్పుపట్టేవారు. వైసీపీకి కొమ్ముకాస్తుందని విమర్శలు చేయడంతోపాటు తాను అధికారంలోకి వస్తే సంగతి చూస్తానని హెచ్చరికలు జారీ చేసిన సందర్భాలు ఉన్నాయని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు.

ఇక కూటమి అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత ఆ మీడియా సంస్థ యాజమాన్యం ప్రభుత్వానికి లొంగిపోయినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ కారణంగానే ఆ సంస్థలోకి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సన్నిహితుడు ప్రవేశించారని, ఇకపై ఆ సంస్థ ప్రసారాలు అన్నీ ఆయన చెప్పినట్లుగానే ఉండనున్నాయని అంటున్నారు. దీంతో సదరు మీడియాలో ఇప్పటివరకు వైసీపీకి అనుకూలంగా ప్రసారమైన కథనాలు ఇకపై కొనసాగే పరిస్థితి ఉండదని సోషల్ మీడియాలో నెటిజన్లు రాస్తున్నారు. అంటే ఇప్పటివరకు వైసీపీ మీడియాగా కొనసాగిన చానల్ ఇక నుంచి టీడీపీ మీడియా పూర్తిగా రంగు మార్చుకుంటుందని కామెంట్లు చేస్తున్నారు. అంతేకాకుండా సదరు మీడియా చానల్ లోగోను కూడా పసుపు వర్ణంలోకి మార్చుతూ కొందరు ట్వీట్లు, పోస్టులు పెడుతున్నారు. మీడియా రంగంలో ఇది ఒక పెద్ద మార్పుగా అభివర్ణిస్తున్నారు. వైసీపీ అనుకూల మీడియా అంటూ ఇంతకాలం దుమ్మెత్తిపోసిన టీడీపీ సోషల్ మీడియా కూడా ఈ ప్రచారంపై స్పందించకపోవడం విశేషంగా చెబుతున్నారు. దీనిని బట్టి పెద్ద డీల్ కుదిరినట్లేనని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిణామంతో వైసీపీ చానల్ టీడీపీ చానల్ గా మారిపోవడం ఖాయమంటున్నారు. అంతేకాకుండా సదరు మీడియా చానల్ యాజమాన్యానికి అనుబంధంగా ఉన్న మరో ప్రముఖ చానల్ తోపాటు ఇతర వ్యాపార సంస్థలకు ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయాలు వెలువడుతున్నాయని కూడా ప్రచారం చేస్తున్నారు. ఏదిఏమైనా ప్రముఖ చానల్ మేనేజ్మెంట్ లోకి మంత్రి లోకేశ్ సన్నిహితుడు ఎంట్రీ ఇచ్చాడనే సమాచారం విస్తృత చర్చనీయాంశంగా మారింది.

## వినాయక మండపాలకు ఉచిత విద్యుత్: సీఎం రేవంత్ రెడ్డి

వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు.

## జనసేన వాళ్ళకు తొక్కేస్తున్నారు... ఎమ్మెల్యే షాకింగ్ కామెంట్స్ !



జనసేనలో ఆ ఎమ్మెల్యే వరసబెట్టి సంచలన కామెంట్స్ చేస్తున్నారు. ఆయనే తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్. ఆయన ఇటీవల అమలాపురంలో జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడుతూ పవన్ అలాగే కాపులు లేకపోతే రెండు తెలుగు రాష్ట్రాలలో రాజకీయమే లేదని ఒక బిగ్ స్టేట్మెంట్ ఇచ్చారు. అంతటితో ఆగకుండా వచ్చే ఎన్నికల్లో జనసేన 60 అసెంబ్లీ సీట్లలో పోటీ చేస్తుందని కూడా చెప్పారు. జనసేన స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమున్న చోట సీట్లు తీసుకుంటుంది అని కూడా ఆయన అన్నారు. అంతటితో ఆయన ఆగడం లేదు, ఆ హాట్ కామెంట్స్ ప్రకంపనలను అలాగే కొనసాగిస్తున్నారు.

**మా వాళ్ళను తొక్కేస్తున్నారు :** ఇక లేటెస్ట్ గా ఆయన ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్యేలు గెలిచిన నియోజకవర్గాలలో జనసేన వాళ్లను తొక్కుతున్నారు అని ఘాటు విమర్శలు చేశారు. తాము అయితే జనసేన గెలిచిన చోట టీడీపీ వాళ్లను గౌరవిస్తున్నామని చెప్పారు. టీడీపీవాళ్లతో కలిసి భోజనం చేస్తున్నామని కూడా గుర్తు చేశారు. కానీ టీడీపీలో మాత్రం అలా జరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో జనసేన భాగస్వామిగా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ రాజకీయ పరిణామాలపై ఆయన బహిరంగంగానే అసంతృప్తి వెళ్లగక్కడం విశేషం. పైగా రెండు పార్టీల మధ్య తేడాను ఆయన ఎత్తి చూపిస్తున్నారు.జనసేన పార్టీ గెలిచిన నియోజకవర్గాల్లో మేము మిత్రపక్షమైన టీడీపీ నేతలను కార్యకర్తలను గౌరవిస్తున్నాం కానీ, టీడీపీ ఎమ్మెల్యేలు గెలిచిన చోట్ల మాత్రం జనసేన వాళ్లను పూర్తిగా అణగదొక్కుతున్నారు అని బొలిశెట్టి చేసిన ఈ ప్రకటన రాజకీయంగా దుమారమే రేపుతోంది.

**పవన్ కళ్యాణ్ కి కూడా తెలుసు :** అంతటితో కూడా బొలిశెట్టి ఆగలేదు, ఈ విషయాలు అన్నీ కూడా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి కూడా తెలుసు అని మరో ప్రకటన చేశారు. వాస్తవానికి క్షేత్రస్థాయిలో తమ పార్టీ కార్యకర్తలపై టీడీపీ నేతలు తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారని ఆయన చెప్పారు. గ్రౌండ్ లెవెల్ లో ఉన్న ఈ రకమైన సమస్యలపైన చంద్రబాబుతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడతారని బొలిశెట్టి చెప్పడం విశేషం. అంతే కాదు ప్రస్తుతం రెండున్నరేళ్లు కాలంలో కార్యకర్తల బాధను చూశామని ఇకపై మీరు బాధపడకుండా చూస్తామని హామీ కూడా ఇచ్చారు. అదే విధంగా భవిష్యత్తులో జనసేన బలం మరింత పుంజుకుంటుందని బొలిశెట్టి ధీమాగా చెప్పారు.

**కూటమి ఎమ్మెల్యేగా ఉంటూ :** సరే కూటమిలో పార్టీలు అన్న తరువాత అనేక రకాల సమస్యలు ఉంటాయి. కానీ కూటమిలో కలిసి చర్చించి సర్దుకోవాల్సి ఉంది కదా అని అంటున్నారు. కానీ ఏపీలో టీడీపీ జనసేన బీజేపీ కలసి ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న తరుణంలో ఒక ఎమ్మెల్యే అది కూడా తన సొంత కూటమి ప్రభుత్వం మీదనే ఈ తరహా వ్యాఖ్యలు చేయడంతో ఇది కాస్తా రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. దీని మీద జనసేన వర్గాలు ఏ విధంగా స్పందిస్తాయి అన్నది చూడాల్సి ఉంది. అలాగే టీడీపీ వారు కూడా ఎలా రియాక్ట్ అవుతారో మరి. ఏది ఏమైనా బొలిశెట్టి అయితే హాట్ కామెంట్స్ చేస్తున్నారు అని అంటున్నారు.

## ఎక్కువ మంది పిల్లలను కనాలన్న సీఎం చంద్రబాబు.. విజయసాయిరెడ్డి స్పందన

- **ఎక్కువ మంది పిల్లల్ని కనాలని సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపుపై విజయసాయిరెడ్డి విమర్శ**
- **ఒక్కరే బిడ్డ ఉన్న చంద్రబాబు ఈ పిలుపునివ్వడం హాస్యాస్పదమని వ్యాఖ్య**
- **పిల్లల పెంపకానికి అయ్యే ఖర్చులు, సౌకర్యాలపైనే కుటుంబాలు నిర్ణయం తీసుకుంటాయని స్పష్టీకరణ**
- **విజ్ఞప్తులు చేయడం కాకుండా, పిల్లల పెంపకాన్ని సులభతరం చేయాలని ప్రభుత్వానికి సూచన**



రాష్ట్రంలో యువత ఎక్కువ మంది పిల్లల్ని కనాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన విజ్ఞప్తిపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. కేవలం ముఖ్యమంత్రి పిలుపునిచ్చినంత మాత్రాన ప్రజలు ఎక్కువ మంది పిల్లల్ని కనరని, అందుకు అనువైన పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన హితవు పలికారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యల్లోని వైరుధ్యాన్ని విజయసాయిరెడ్డి ప్రస్తావించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఒకే సంతానం, ఆయన కుమారుడికి కూడా ఒకే సంతానం. అలాంటప్పుడు ఇతరులను ఎక్కువ మంది పిల్లల్ని కనమని కోరడం హాస్యాస్పదంగా ఉంది" అని ఆయన విమర్శించారు. ప్రజలు పిల్లల్ని కనాలనే నిర్ణయాన్ని సీఎం విజ్ఞప్తుల ఆధారంగా తీసుకోరని, వాస్తవ పరిస్థితులను బేరీజు వేసుకుంటారని స్పష్టం చేశారు. కుటుంబాలు పిల్లల భవిష్యత్తు గురించి తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేసే అంశాలను విజయసాయిరెడ్డి తన పోస్టులో వివరించారు. "తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్య, వైద్యం, మంచి నివాసం, సంరక్షణ అందించగలమా లేదా అనే ఆర్థిక స్తోమతను బట్టి నిర్ణయాలు తీసుకుంటారు. అంతేకాకుండా, ఉద్యోగ జీవితం, కుటుంబ బాధ్యతలను సమన్వయం చేసుకోగలమా అన్నది కూడా ఆలోచిస్తారు" అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో జననాల రేటు క్షీణతపై ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, కేవలం విజ్ఞప్తులు చేయడం పరిష్కారం కాదని విజయసాయిరెడ్డి సూచించారు. "పిల్లల పెంపకాన్ని సులభతరం చేసేలా, మరింత అందుబాటులోకి తెచ్చేలా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలి. తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టినప్పుడే వారు ఎక్కువ మంది పిల్లల గురించి ఆలోచించగలరు" అని ఆయన ప్రభుత్వానికి హితవు పలికారు.



## దేశంలోనే తొలిసారిగా బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నాం: మంత్రి సవిత

బీసీల ఆత్మగౌరవ జీవనమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి సవిత స్పష్టం చేశారు. విజయవాడ సమీపంలోన ఉన్న గొల్లపూడి బీసీ భవన్‌లో నిర్వహించిన 'బీసీ రక్షణ చట్టం' అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యపడుతుందని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో 'బీసీ రక్షణ చట్టం' తీసుకొస్తున్నామని మంత్రి వెల్లడించారు. బీసీలను కులం లేదా వృత్తుల పేరుతో దూషించినా, సంఘ బహిష్కరణకు గురిచేసినా కఠిన శిక్షలు పడేలా జిల్లాల్లో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసి, 2 నెలల్లోనే విచారణ పూర్తిచేసేలా పక్కా నిబంధనలు రూపొందించామని స్పష్టం చేశారు. ఈ చట్టం కోర్టులలో బలంగా నిలబడేలా 156 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకున్నామన్నారు.

# సంపాదకీయమ్

## ఇండియా హైవేలపై ఇక ఆగనక్కర్లేదు.. దూసుకెళ్లడమే..

భారత జాతీయ రహదారులపై ప్రయాణించే కోట్లాది మంది వాహనదారులకు ఇది నిశ్చయంగా తిరుగులేని శుభవార్త. టోల్ ప్లాజా అనగానే మన కళ్లముందు మెదిలే పొడవైన లైన్లు.. నిమిషాల తరబడి వేచి చూడటాలు.. బూమ్ బ్యారియర్‌లు ఇకపై చరిత్ర పుటలకే పరిమితం కానున్నాయి. ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో (ఎంఎల్.ఎఫ్.ఎఫ్) టోలింగ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకువస్తోంది.

ప్రస్తుతం ఫాస్ట్‌ట్యాగ్ అమలులో ఉన్నప్పటికీ టోల్ బూత్ వద్ద ఉన్న బూమ్ బ్యారియర్ తెరచుకోవడానికి ప్రతీ వాహనం వేగం తగ్గించాల్సి వస్తోంది. అయితే కేంద్రం తీసుకువస్తున్న ఈ కొత్త ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్.పీ.ఆర్) , ఫాస్ట్‌ట్యాగ్ సమన్వయ సాంకేతికత ద్వారా వాహనాలు కదులుతున్న వేగంలోనే కెమెరాలు వాటి వివరాలను గుర్తిస్తాయి. వాహనం హైవేపై ప్రయాణిస్తున్నప్పుడే టోల్ రుసుము ఆటోమేటిక్‌గా ఖాతా నుంచి కట్ అవుతుంది. దీనివల్ల డ్రైవర్లు టోల్ బూత్‌ల వైపు వాహనాన్ని మళ్లించడం.. గంటల తరబడి వరుసల్లో నిలబడడం వంటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయి.

ఈ మార్పు కేవలం ప్రయాణ సమయాన్ని ఆదా చేయడానికే పరిమితం కాకుండా దేశ ఆర్థిక రంగానికి , పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుంది. టోల్ ప్లాజాల వద్ద పదే పదే బ్రేకులు వేయడం, మళ్లీ వేగం పెంచడం తగ్గడం వల్ల లీటర్ల కొద్దీ ఇంధనం ఆదా అవుతుంది. వాహనాలు ఆగి ఉండే సమయం తగ్గడంతో కార్బన్ ఉద్గారాలు తగ్గి వాయు కాలుష్యం గణనీయంగా అదుపులోకి వస్తుంది. అంతేకాకుండా ప్రస్తుతం టోల్ వసూలు నిర్వహణకు అవుతున్న వ్యయాన్ని 15 శాతం నుండి కేవలం 3 నుండి 4 శాతానికి తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ అత్యాధునిక విధానం ఇప్పటికే గుజరాత్‌లోని చోరయాసి, ఢిల్లీ పరిధిలోని ముండ్కా-బక్కర్వాలా ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా విజయవంతంగా ప్రారంభమైంది. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని ప్రధాన రహదారులన్నింటికీ దీనిని విస్తరించనున్నారు. కేంద్ర రహదారి రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన ప్రకారం 2027 ప్రారంభం నాటికి దేశవ్యాప్తంగా ఈ 'బారియర్ ఫ్రీ' టోలింగ్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ స్మార్ట్ హైవే యుగంతో భారత రోడ్డు రవాణా వ్యవస్థ సరికొత్త శిఖరాలను తాకనుంది.

## కారు బైకు డి వ్యక్తికి తీవ్ర గాయాలు



త్రిపురాంతకం సెప్టెంబర్ 12 కాకతీయ: త్రిపురాంతకం మండలంలో కర్నూల్ గుంటూరు జాతీయ రోడ్డు పై లేల్ల పల్లి గ్రామానికి చెందిన పల్లె పోగు సుధాకర్ బాబు (20) గుట్టల ఉమ్మడివరం గ్రామంలో తమ బంధువుల వద్ద వ్యక్తిగత పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ప్రమాదవశత్తు బైకుపై వెళ్తూ కారును క ఢీకొన్న సంఘటన శనివారం జరిగింది ఈ ప్రమాదంలో సుధాకర్ బాబుకు తీవ్ర గాయాలు కాగా 108 వాహనం ద్వారా చికిత్స అందించేందుకు వినుకొండ వైద్యశాలకు తరలించారు త్రిపురాంతకం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు

## రూ.253 కోట్లతో అమరావతిలో దేశంలోనే అతిపెద్ద ఫోరెన్సిక్ ల్యాబ్: ఏపీ డీజీపీ

- నేర పరిశోధనకు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబోరేటరీలు వెన్నెముక లాంటివన్న డీజీపీ హరీశ్ గుప్తా
- పలు కేంద్రాల్లో ల్యాబ్‌లను ఆధునీకరిస్తున్నామని వెల్లడి
- కీలకమైన కేసుల్లో 13 గంటల్లోనే నివేదికలు అందిస్తున్నామన్న డీజీపీ



రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబోరేటరీలు పోలీసు నేర పరిశోధనకు వెన్నుముక లాంటివని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. ఈరోజు రాజమండ్రిలో పర్యటించిన ఆయన... రాజధాని అమరావతిలోని తుళ్లూరులో రూ.253 కోట్లతో 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో దేశంలోనే అతిపెద్ద స్టేట్ లెవల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌ను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రాజమండ్రి, తిరుపతి, అనంతపురం, విశాఖ సహా పలు కేంద్రాల్లో ఆర్ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌లను ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. డీఎన్ఏ నివేదికలను ప్రస్తుతం 7 రోజుల్లోనే, అత్యంత కీలకమైన కేసుల్లో 13 గంటల్లోనే అందిస్తున్నామని చెప్పారు. అలాగే, సైబర్ నేరాల నియంత్రణకు జిల్లా స్థాయిలో 'క్లిక్' (CLICK) కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజమండ్రి గోదావరి పుష్కరాల సందర్భంగా రద్దీ నివారణకు అధునాతన డ్రోన్లు, రికార్డింగ్ మోడ్‌లోని సీసీటీవీల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తామని డీజీపీ పేర్కొన్నారు.

## చీడ, పీడల యాజమాన్యం పై రైతులకు శిక్షణా కార్యక్రమం



కందుకూరు(కాకతీయ డివిజన్ ప్రతినిధి) సెప్టెంబర్ 12: మండలంలోని పలుకురు గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పంటలలో సమగ్ర పోషక యాజమాన్యం,చీడపీడల యాజమాన్యం పై రైతులకు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహిచారు.ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్,డాక్టర్ వైయస్సార్ ఉద్యాన యూనివర్సిటీ సైంటిస్ట్ ఉమా మహేశ్వర రావు లు హాజరయ్యారు.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ మామిడి, కూరగాయలలో తీసుకోవాల్సిన సమగ్ర పోషక యాజమాన్యం గురించి,సమగ్ర చీడపీడల యాజమాన్యం గురించి వివరంగా రైతులకు తెలియ జేశారు.మామిడి తోటలలో కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలను,కొమ్మ కత్తిరింపులు,కొమ్మలు కత్తిరించిన తర్వాత ఒక లీటర్ నీటికి 3 గ్రాముల కాపరాక్సిక్ క్లోరైడ్ 2.5 మి.లి క్లోరిపై పాస్ మందులను కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.ప్రతి సంవత్సరం కాయ కోత తర్వాత జూన్, జూలై మాసంలో అడ్డదిడ్డంగా పెరిగే కొమ్మలను రెమ్మలను తీసివేయడం వలన సూర్యరశ్మి చెట్టంతా బాగా సోకి గాలి బాగా తగిలి కిరణజన్య సంయోగ క్రియ ద్వారా ఆహారము తయారు చేసుకుని కొత్త కొమ్మలపై పూత,పిందె,కాయలతో అధిక దిగుబడులు లభిస్తాయని తెలియజేశారు.మామిడి పంటలలో రసాయన ఎరువులు కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సేంద్రీయ ఎరువులను సూటి ఎరువులను వినియోవించాలని తెలియజేశారు. మామిడి కూరగాయలలో చేయాల్సినటువంటి సమగ్ర యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ,తెగుళ్ల యాజమాన్యం,కాయ కోత అనంతరం యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ఎల్ నినో పరిస్థితిని రైతులు గుర్తించి సరైన నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలని తెలిపారు. డ్రిప్ పద్ధతిలో నీరు ఎరువులను అందించాలని సూచించారు.ఎల్ నినో ప్రభావం వల్ల సరైన వర్షాలు లేక ఉద్యాన పంటలు వాడు మొఖం పడే అవకాశం ఉంటుందని రైతుల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఉద్యాన పంటలు గల ప్రతి రైతు వారి పొలాలలో నీటి కుంటను తవ్వుకోవాలని సూచించారు.ఈ నీటి కుంటలకు ప్రభుత్వం 50 శాతం రాయితీని అందిస్తుందని తెలిపారు.అలాగే తోటలు ఉన్న రైతులు వీడ్ మ్యాట్ వేసుకోవాలని, రాయితీ గరిష్టంగా 4000 చ మీ వరకు వర్తిస్తుంది అని తెలియజేశారు.ఉద్యాన శాఖ అధికారి విశాల్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్నటువంటి వివిధ పథకాలను గురించి వివరించారు.అమ్మ ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లిమిటెడ్ వారు ఆయిల్ పామ్ సాగు చేసే విధానాలను రాయితీ వివరాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి బి. ధనలక్ష్మి, పలుకురు గ్రామ రైతులు,రైతు సేవా కేంద్రం సిబ్బంది మదన్ పాల్గొన్నారు.

## కక్షిదారులు లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలి

### సీనియర్ సివిల్ జడ్జి కే.కే.వి. బుల్లి కృష్ణ



కందుకూరు(కాకతీయ డివిజన్ ప్రతినిధి) సెప్టెంబర్ 12: జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం స్థానిక కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణము నందు మండల లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ లోక్ అదాలత్ ను సీనియర్ సివిల్ జడ్జి కె. కె. వి బుల్లి కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఆదేశానుసారం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు వీలైనంత వరకు కేసులు రాజీ చేసుకోవాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల విలువైన సమయంతో పాటు ధనం ఆదా అవుతుందన్నారు.ఇరు పార్టీల మధ్య స్నేహ సంబంధ వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని రకాల సివిల్ కేసులు భరణం,గృహహింస,చెక్ బౌన్స్,రాజీ పడదగిన క్రిమినల్ కేసులతో పాటు, కోర్టు మెట్లు ఎక్కని ప్రీ-లిటిగేషన్ కేసులను కూడా లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చు అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి.దుర్గా కళ్యాణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎల్.అన్నపూర్ణ, కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీధర్ నాయుడు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, ఎం ఎల్ ఎస్ సి సభ్యులు కక్షిదారులు,బ్యాంక్, మున్సిపల్,రెవిన్యూ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారామ్ ఏచూరికి ఘనంగా నివాళి



ఉలవపాడు(కాకతీయ డివిజన్ ప్రతినిధి) సెప్టెంబర్ 12: సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సభ శనివారం ఉలవపాడులోని వరిగి చేను సంఘంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు దువ్వూరి జాన్ అధ్యక్షతన నిర్వహించారు.సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం.రమేష్ పూల మాలవేసి జోహార్లు అర్పించారు.ఆయన మాట్లాడుతూ లౌకిక పార్టీలతో వ్యతిరేఖంగా ఇండియా బ్లాక్ ఏర్పాటుకు మార్గదర్శి ఏచూరి అన్నారు.మతోన్మాదం దేశానికి ప్రమాదకరం, ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రజల మధ్య చిచ్చుపెట్టి, వైషమ్యాలను రెచ్చగొట్టి అధికారాన్ని శాశ్వతంగా కొనసాగించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని ఆ స్థానంలో తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.రాజ్యాంగం లేనట్లయితే ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాదాన్ని రాజ్యాంగాన్ని రక్షించుకోవటం,సమాజ మార్పు కృషి చేయడం సీతారాం ఏచూరి కి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.ఈ సభలో ఉలవపాడు ప్రాంతీయ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ లో ఇందిరా గాంధీని రాజీనామా చేయించిన ఘనత ఏచూరికి ఉన్నదని అన్నారు.అధ్యయనం, పోరాటం ఏచూరి ఆచరణలో చూపాడని అన్నారు.భారతదేశంలో వర్గ పోరాటానికి కుల సమస్య ఆటంకంగా మారిందని,పోరాటం చేసి నిర్మూలన కోసం కృషి చేయాలని ఏచూరి అభిప్రాయపడ్డారని తెలిపారు.ఈ సభలో ప్రాంతీయ కమిటీ సభ్యులు ఎస్.డి. గౌస్ భాషాచిమటా శ్రీనివాసులు,పార్టీ నాయకులు దార్ల మాధవరావు,ఎం లలితమ్మ,కొమరగిరి శేషమ్మ, కత్తి కొండమ్మ, చిలకా శ్రీనువాసులు, దార్ల మాల్యాద్రి,డి.చిన్న రామయ్య, గొల్ల పోతు శివకుమార్, ఎస్ డి జహీర్, ఎం రావు, సిపిఎం పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## బోధనా విధానాలపై అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం





కందుకూరు(కాకతీయ డివిజన్ ప్రతినిధి) సెప్టెంబర్ 12: అధ్యాపకులు విద్యార్థుల ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుని,వారి అభ్యాస శైలికి అనుగుణంగా బోధనా పద్ధతులను మార్చుకోవాల్సిన అవసరం ఉందని జేఎన్‌టీయూఏ, అనంతపురం ప్రొఫెసర్ డా. ఎ.పి. శివకుమార్ అన్నారు.ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అంతర్గత నాణ్యత హామీ విభాగం (ఐక్యూఏసీ) ఆధ్వర్యంలో,ఐక్యూఏసీ సమన్వయకర్త డా. కె. సుబ్బారెడ్డి పర్యవేక్షణలో శనివారం జెన్--జెడ్ విద్యార్థుల బోధనా విధానాలు అనే అంశంపై అధ్యాపకులకు ఒకరోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా. శివకుమార్ మాట్లాడుతూ, నేటి విద్యార్థులను అర్థం చేసుకోవాలంటే ముందుగా ఉపాధ్యాయులు వారి ఆలోచనా విధానాన్ని తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థుల నుంచి నిరంతరం అభిప్రాయాలను సేకరించడం,వారితో సానుకూల సంభాషణ కొనసాగించడం,సాంకేతికతను బోధనలో సమర్థంగా వినియోగించడం, వాస్తవ జీవిత ఉదాహరణలతో పాఠాలను అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థుల్లో నేర్చుకోవాలనే ఆసక్తిని పెంపొందించవచ్చన్నారు.

ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పేవాడిగా కాకుండా,విద్యార్థులకు మార్గదర్శిగా,ప్రేరణనిచ్చే వ్యక్తిగా ఉండాలని సూచించారు.భావి భారత నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ,అహంకారం, స్వార్థం,స్వాధీన భావం, కోపం వంటి ప్రతికూల లక్షణాలను ప్రతి ఉపాధ్యాయుడు విడిచిపెట్టాలని పిలుపునిచ్చారు.మంచి విలువలతో కూడిన ఉపాధ్యాయులే ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దగలరన్నారు.ఉత్తమ విద్యార్థులే దేశానికి మంచి పౌరులుగా ఎదుగుతారని అన్నారు.మధ్యాహ్నం నిర్వహించిన పోస్టర్ రూపకల్పన కార్యక్రమంలో అధ్యాపకులు బృందాలుగా పాల్గొని తమ ఆలోచనలను సృజనాత్మకంగా ప్రదర్శించారు.అధ్యాపకుల ఉత్సాహాన్ని అభినందించిన డా. శివకుమార్, విద్యార్థులతో పోటీపడే స్థాయిలో అధ్యాపకులు పాల్గొనడం అభినందనీయం అంటూ ప్రశంసించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ ముఖ్య వక్తను ఘనంగా సత్కరించారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రదానం చేసిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సందర్భంగా డా. ఎ.పి. శివకుమార్‌కు అభినందనలు తెలిపారు.

జెన్--జెడ్ విద్యార్థులు, అధ్యాపకుల మధ్య ఉన్న ఆలోచనా అంతరాన్ని తగ్గించి, పరస్పర అవగాహనను పెంపొందించే ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు భావి భారత నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. రవికుమార్ మాట్లాడుతూ, మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా అధ్యాపకులు తమ బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ ద్వారా అధ్యాపకులకు విద్యార్థి-కేంద్రిత బోధనా విధానాలపై విలువైన అవగాహన లభించిందని, వాటిని తరగతి గదుల్లో అమలు చేయడం ద్వారా విద్యార్థుల అభ్యాస నాణ్యత మరింత మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేత

త్రిపురాంతం సెప్టెంబర్ 12 కాకతీయ: రంగనపాలెంలోని 220 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా ఆదివారం త్రిపురాంతకం,పుల్లలచెరువు మండలాల్లోని పలు విద్యుత్ ఉప కేంద్రాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు త్రిపురాంతకం విద్యుత్ ఏఈఈ సురేష్ తెలిపారు. మేడపి,గణపవరం, సిద్ధనపాలెం, ఐటీ వరం విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా ఉండదు అని తెలిపారు. సింగిల్ ఫేజ్ మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు.

## పాము కాటుకు మృతి

### పత్తికూలికి వెళ్లి పాముకాటుకు గురై మృతి చెందిన యర గొర్ల అనుమాయమ్మ



త్రిపురాంతకం సెప్టెంబర్ 12 కాకతీయ : త్రిపురాంతకం మండలంలోని రామసముద్రం గ్రామంలో పత్తికూలికి వెళ్లి ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు చోటు చేసుకుంది. రామసముద్రం గ్రామానికి చెందిన యరగొర్ల అనుమాయమ్మ ( 54) భర్త చిన్న బాదుర్ల రామసముద్రం పొలాలలో పత్తికూలికి వెళ్తే పాముకాటు వేగా ఆమెను చేను యజమాని మరియు బంధువులు కలిసి ఎర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రి తీసుకువెళ్లి డాక్టర్లు వైద్యం చేస్తుండగా మరణించినట్లు ఆ గ్రామస్తులు బంధువులు తెలిపారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఉటుకూరి కి కన్నీటు వీడ్కోలు



మార్కాపురం, కాకతీయ : మార్కాపురం పట్టణ ప్రముఖ వ్యాపార వేత్త వుటుకూరి మాధవరావు స్నేహితులు, బంధువులు, ఆర్యవైశ్య ప్రముకులు తదితరులు శనివారం నాటి అంత్య క్రియల్లో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. వీరి మృతిపట్ల ఎస్ వీ కే పీ కళాశాల కమిటీ మరియు మండి మర్చంట్ అసోసియేషన్ సభ్యులు తమ తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చారు.

## కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న మాజి ఎమ్మెల్యే అన్నా కుటుంబం



మార్కాపురం, కాకతీయ : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని శనివారం ఉదయం వేకువజామున శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గారు ధర్మపత్ని దుర్గాకుమారి గారు మరియు వారి తనయుడు అన్నా కృష్ణచైతన్య గారు కోడలు ధనలక్ష్మి అనూష గారు మరియు తదితరులు స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది..

## త్రిపురాంతకం మండలం లో7.44కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, 4.35కోట్ల శంకుస్థాపన లు



త్రిపురాంతకం సెప్టెంబరు 12 కాకతీయ: యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు జరగనున్నాయి. త్రిపురాంతకం మండలంలోని నడిగడ్డ బిటి రోడ్డు ప్రారంభోత్సవం -- 1.28 కోట్లు నడిగడ్డ మీదుగా గురిజేపల్లి వరకు బిటి రోడ్డుకు శంకుస్థాపన - 4.35 కోట- త్రిపురాంతకంలోనూతనంగా నిర్మించిన కేజీబీవీ స్కూల్ - 2.06 కోట్లతో ముడివేముల ఆర్ అండ్ బి రోడ్డు నుండి మిరియంపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం - ?1.40 కోట్లు మిరియంపల్లి గుండ్లకమ్మ వాగుపై బ్రిడ్జి, బిటి రోడ్డు ప్రారంభోత్సవం -- 2.70 కోట్లు గణపవరం గ్రామంలోని వడ్డెర కాలనిలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నటరత్న స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు కాంస్య విగ్రహావిష్కరణజరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు మోటకట్ట శ్రీనివాస్ రెడ్డి దేవినేని చలమయ్య, సుబ్బారావు తమ్ముడు రావెల సుధాకర్, వడ్డెర సంఘం నాయకులు పరిమి శీను నాయకులు పాల్గొన్నారు



## కాకాని సన్నిధిలో గణపతి నవరాత్రి ఉత్సవములు.

**(కాకతీయ )గుంటూరు సిటీ సెప్టెంబర్ 12:** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి సన్నిధిలో ది. 14-09-2026 సోమవారం నుండి ది.23-09-2026 బుధవారం వరకు గణపతి నవరాత్రోత్సవములు జరుగునని ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్, పాలకమండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు తెలిపారు. గణపతి నవరాత్రోత్సవములలో భాగముగా ది.22-09-2026 మంగళవారం సహస్ర మోదక గణపతి హోమం విశేషంగా జరుగునని కావున భక్తులందరూ విచ్చేసి శ్రీ స్వామివారి కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించ వలసిందిగా కోరారు. గణపతి నవరాత్రోత్సవములు ఉభయ దాతలుగా చేరుటకు రూ.2000/-లు, సహస్ర మోదక గణపతి హోమంలో పాల్గొనుటకు రూ.2500/-లు చెల్లించి భక్తులు సదరు ఆకాశమును వినియోగించుకో వాల్సిందిగా ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్, పాలకమండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## కొరిటెపాడు వాకింగ్ ట్రాక్ అభివృద్ధే మా లక్ష్యం

- గత రెండేళ్లలో చేసిన అభివృద్ధే మా పనితీరుకు నిదర్శనం
- వాకర్లకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు అఖండ మెజార్టీతో గెలిపించండి -- కన్నసాని బాజీ



**(కాకతీయ) గుంటూరు సిటీ సెప్టెంబర్ 12:** గుంటూరు నగరం లోని కొరిటెపాడు వాకింగ్ ట్రాక్ ఎన్నికల్లో కూటమి తరఫున అధ్యక్ష అభ్యర్థిగా కన్నసాని బాజీ తన ప్యానెల్ సభ్యులతో పోటీ చేస్తున్నారు. వాకింగ్ ట్రాక్‌ను మరింత అభివృద్ధి చేయడం, వాకర్లకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్యానెల్ ఎన్నికల బరిలోకి దిగామని ఈ సందర్భంగా శనివారం నాడు కొరిటెపాడు పార్కు నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కన్నసాని బాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొరిటెపాడు వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని, గత రెండేళ్లలో వాకర్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ట్రాక్‌కు వచ్చే ప్రతి వాకర్‌కు ఆహ్లాదకరమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలన్న లక్ష్యంతో తమ బృందం నిరంతరం పనిచేస్తోందన్నారు. కూటమి ప్యానెల్ తరఫున అధ్యక్ష అభ్యర్థిగా కన్నసాని బాజీ, వైస్ ప్రెసిడెంట్లుగా అనుముల రఘునాథ రెడ్డి, రాగం సదాశివరావు, సెక్రటరీగా అన్నం గంగాధర్, జాయింట్ సెక్రటరీగా నాగూర్ వలి, ట్రెజరర్‌గా పవన్ వెంకీ, జిమ్ బాధ్యతలకు యాంపరాల గోపి యాదవ్, ఈసీ మెంబర్లుగా ఆనంద్, మరియదాస్, గణపతి, సాంబశివరావు పోటీ చేస్తున్నట్టు తెలిపారు "గౌరవనీయ వాకర్ సభ్యులందరికీ నమస్కారాలు. మీ అందరి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ కొరిటెపాడు వాకింగ్ ట్రాక్‌ను మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మీ ముందుకు వస్తున్నాం. గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని, మా బృందం పనితీరును గుర్తించి మీ అమూల్యమైన ఓటుతో మా ప్యానెల్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు"

వాకింగ్ ట్రాక్ అనేది కేవలం నడకకు పరిమితమైన ప్రదేశం కాదని, వందలాది మంది ఆరోగ్య పరిరక్షణకు, స్నేహపూర్వక వాతావరణానికి కేంద్రంగా నిలుస్తోందన్నారు. అందువల్ల ట్రాక్‌లో పరిశుభ్రత, పచ్చదనం, తాగునీరు, విశ్రాంతి సౌకర్యాలు, జిమ్ పరికరాల నిర్వహణ, భద్రత వంటి అంశాలపై మరింత శ్రద్ధ పెట్టేందుకు తమ ప్యానెల్ కృషి చేస్తుందని చెప్పారు.

"పదవుల కోసం కాకుండా వాకర్లకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే మా బృందం ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ప్రతి రూపాయికి జవాబుదారీతనం, ప్రతి నిర్ణయంలో పారదర్శకత, ప్రతి సభ్యుడి అభిప్రాయానికి గౌరవం అనే మూడు అంశాలను ప్రధానంగా తీసుకుని ముందుకు వెళ్తాం. వాకింగ్ ట్రాక్‌ను గుంటూరు నగరంలోనే ఆదర్శవంతమైన ఆరోగ్య, వ్యాయామ కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యం" అని కన్నసాని బాజీ పేర్కొన్నారు.

**మమ్మల్ని ఎదుర్కొనే శక్తి లేక ఆరోపణలు**

నామినేషన్ ఖరారు చేసిన ఉంచి మా మీద ఆరోపణలు చేయడం మొదలుపెట్టారని అన్నారు ప్రతి పైసా కూడా లెక్కతో సహా అన్ని ఆధారాలు మా వద్ద ఉన్నాయని తెలిపారు పార్కు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు గడిచిన రెండు సంవత్సరాల కాలంలో మహిళకు ప్రత్యేకంగా టాయిలెట్స్ మరియు వారి భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు చేశామని అన్నారు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎక్కడలేని విధంగా వాకర్స్ అడ్డెట్లకు ఇసుక ట్రాక్టర్ చేశామని అన్నారు మరి ముఖ్యంగా యువత కొరకు ఆధునికతమైనా కొత్త పరికరాలు ఏర్పాటు చేయడం జరిగాయని తెలిపారు గెలిచిన వెంటనే మేము ఏవైతే చెప్పావో ప్రతి ఒక్కటి నెరవేరుస్తామని అన్నారు. ఆదివారం నాడు జరిగే ఎన్నికల్లో ఉదయించే సూర్యుడు ఓటు వేసి మమ్ములను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. పోలింగ్ సమయం ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మాత్రమే అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గుంటూరు పార్లమెంట్. వాసు పొదిల మాట్లాడుతూ అవినీతి జరిగిందని డబ్బా కొట్టుకుంటున్న నాయకులకు ఎక్కడైనా అవినీతి జరిగి ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. కూటమి నాయకులని చెప్పుకుంటున్న వారికి ఏమాత్రం అర్హత లేదని అన్నారు 74 లక్షల అవినీతి జరిగి ఉంటే నిరూపించాలని అన్నారు గతంలో కన్న సాని బాజీ చేసిన అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని ఆయన తెలిపారు ఉదయించే సూర్యుడికి సభ్యులందరూ ఓటు వేసి కన్నసాని బాజీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆ నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ ఏర్పడిన నాయకులు అని చెప్పుకుంటున్న వారికి ఏమాత్రం కూడా అర్హత లేదని తెలిపారు.

# పౌల్ట్రీ రైతుల సంక్షేమానికి పెద్దపీట

- రూ.657 కోట్ల ప్యాకేజీతో రంగం బలోపేతం.. పాలసీని వేగంగా అమలు చేస్తాం
- ఏటా 2,720 మదర్ పౌల్ట్రీ యూనిట్లు
- ఆధునిక పౌల్ట్రీ ఫారాలకు భారీ ప్రోత్సాహకాలు
- మొక్కజొన్న ధరల నియంత్రణకు ప్రత్యామ్నాయాలపై దృష్టి
- పౌల్ట్రీ అసోసియేషన్ సభ్యులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**(కాకతీయ) గుంటూరు సిటీ సెప్టెంబర్ 12.:** రాష్ట్రంలో పౌల్ట్రీ రంగాన్ని మరింత బలోపేతం చేసి, పౌల్ట్రీ రైతులకు అండగా నిలిచేందుకు ఏపీ పౌల్ట్రీ డెవలప్‌మెంట్ పాలసీ 2026--29కు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పాలసీకి ఆమోదం తెలిపిన సందర్భంగా పౌల్ట్రీ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం విజయవాడలోని కార్యాలయంలో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలసీని త్వరితగతిన అమల్లోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పౌల్ట్రీ రంగానికి నూతన ఊతం అందించడంతో పాటు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం, పెట్టుబడులను ఆకర్షించడం, ఉత్పాదకతను పెంచడం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం లక్ష్యంగా పాలసీని రూపొందించినట్లు తెలిపారు. పౌల్ట్రీ రంగ అభివృద్ధికి ప్రభుత్వం రూ.657 కోట్ల భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించిందని వివరించారు. ఇందులో ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన ప్రోత్సాహకాల కోసం రూ.209 కోట్లు, ఇండస్ట్రియల్ పాలసీ కింద రూ.152.18 కోట్లు, పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు చేయనున్న కార్యక్రమాలకు రూ.296 కోట్లు కేటాయించనున్నారు. కోళ్ల ఫారాలు, హేచరీల మౌలిక వసతుల అభివృద్ధికి తీసుకునే రుణాలపై 4 శాతం వడ్డీ రాయితీ కల్పించనున్నామని, ఇందుకోసం మూడేళ్ల కాలానికి రూ.72 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. పౌల్ట్రీ రైతుల విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు లో-టెన్షన్ కోళ్ల ఫారాలకు యూనిట్‌కు రూ.3.75, ఫీడ్ మిక్సింగ్ యూనిట్లకు యూనిట్‌కు రూ.4.75 చొప్పున టారిఫ్‌ను క్రమబద్ధీకరించినట్లు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్డ్ (జుజ) పౌల్ట్రీ షెడ్లకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై 25 శాతం వరకు, గరిష్ఠంగా రూ.25 లక్షల వరకు క్యాపిటల్ సబ్సిడీ అందించనున్నాం. ఇప్పటికే ఉన్న పౌల్ట్రీ షెడ్లను ఆధునీకరించేందుకు కూడా 25 శాతం వరకు, గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు సబ్సిడీ అందించేలా ప్రతిపాదించాం. అర్హత కలిగిన జుజ పౌల్ట్రీ ఫారాలకు టర్మ్ లోన్లపై వడ్డీ సబ్సిడీతో పాటు విద్యుత్ చార్జీలపై యూనిట్‌కు రూ.2 వరకు, సంవత్సరానికి గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు, మూడు సంవత్సరాల పాటు విద్యుత్ టారిఫ్ సబ్సిడీ అందించనున్నాం. అలాగే నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (చీూవీ) కింద అర్హత కలిగిన ప్రాజెక్టులకు 50 శాతం వరకు క్యాపిటల్ సబ్సిడీ, గరిష్ఠంగా రూ.25 లక్షల వరకు అందించే అవకాశం కల్పించాం అని మంత్రి తెలిపారు.

గ్రామీణ మహిళలకు ఉపాధి, అదనపు ఆదాయం కల్పించేందుకు బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ఏటా 2,720 మదర్ పౌల్ట్రీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ూజుూ్రా, ఙ=ఙూల ఆధ్వర్యంలో మహిళలకు 30--45 రోజుల శిక్షణ, వ్యాక్సినేషన్, డే-ఓల్డ్ చిక్స్ సరఫరా వంటి సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. పౌల్ట్రీ ఉత్పత్తులకు విలువ జోడించి మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు ూ్రూ విధానంలో ఎగ్, చికెన్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తామని, ముఖ్యంగా చిత్తూరు, విజయవాడ, విశాఖపట్నం నగరాలను కేంద్రాలుగా చేసుకుని చికెన్ ప్రాసెసింగ్ ప్లాంట్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పౌల్ట్రీ షెడ్ల నిర్మాణానికి గతంలో ఉన్న డెవలప్‌మెంట్, బెటర్‌మెంట్ చార్జీల నుంచి పూర్తి మినహాయింపు కల్పించి, మున్సిపాలిటీలు, అర్బన్ అథారిటీల పరిధిలో గ్రామ పంచాయతీలకు సమానమైన తక్కువ ఫీజులతో అనుమతులు పొందేలా చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుతం పౌల్ట్రీ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మొక్కజొన్న ధరల పెరుగుదల కూడా ఒకటని పేర్కొన్న మంత్రి, ఫీడ్ వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి నూక బియ్యాన్ని పౌల్ట్రీ ఫారాలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పౌల్ట్రీ రైతులు, పరిశ్రమ ప్రతినిధులు, సంబంధిత శాఖల సమన్వయంతో రాష్ట్ర పౌల్ట్రీ రంగాన్ని దేశంలోనే మరింత అభివృద్ధి చెందిన రంగంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## ప్రజ్ఞా స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు పద ప్రజ్ఞోత్సవం



**(కాకతీయ)గుంటూరు సిటీ సెప్టెంబర్ 12:** ప్రజ్ఞ స్కూల్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నందు శనివారం తెలుగు పద ప్రజ్ఞోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలుగు వాచక పద ప్రజ్ఞాన్ ప్రపంచ రికార్డు ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రిపుల్ గిన్నిస్ ప్రపంచ గాయకుడు, ఆంధ్ర సారస్వత పరిషత్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడారు. తెలుగు భాష అభివృద్ధికి విద్యార్థులలో విద్యార్థి దశ నుండే ప్రజ్ఞా స్కూల్ యాజమాన్యం కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రజ్ఞా స్కూల్ ఇంగ్లీష్ మీడియం అయినప్పటికీ విద్యార్థులను అత్యుత్తమ రీతిలో తెలుగు భాష పై మక్కువ కలిగించే విధంగా తెలుగు భాష వైభవానికి కృషి చేయడం గొప్ప శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనాన్ని, మాతృమూర్తి ప్రేమ హృదయాన్ని విద్యార్థులకు తేట తెల్లముగా చెప్పటం విద్యార్థులనే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది. మన తెలుగు భాష అరుదైనదని, దానిని అరుదు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉద్బోధించారు. మాతృ భాషను ప్రేమించిన వారు మాతృమూర్తిని కూడా ప్రేమిస్తారన్నారు అని గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజ్ఞ విద్యాసంస్థల అధినేతలు వారి మాతృమూర్తి నాయుడు శుభ సుశీల దేవి చేతుల మీదుగా రెండు వరల్డ్ రికార్డులు జీనియస్ బుక్ ,వండర్ బుక్ అందుకున్నారు. ప్రజ్ఞా స్కూల్ డైరెక్టర్ నాయుడు కోటేశ్వరరావు, కరస్పాండెంట్ చక్రనాగ్ నాయుడులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా చార్టెడ్ అకౌంటెంట్ కె.వి బ్రహ్మం, బైరిశెట్టి మల్లికార్జున రావులు హాజరయ్యారు. అతిథులుగా ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేంద్ర గౌడ్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డు రవికుమార్, 21 భాషల సవ్యసాచి మేక్ మై బేబీ జీనియస్ తిరుపతి డైరెక్టర్ సశీగరాజు అశ్విని, తెలుగు భాష పునః వైభవ కృషివలుడు, భాస్కర రాజు ఎడ్యుకేషనల్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సంగరాజు భాస్కరరాజు లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధులను, అతిథులను, విశిష్ట అతిధులను ఘనంగా సత్కరించారు. తెలుగు భాష ప్రజ్ఞావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధాన కార్యక్రమం జరిగింది.

# ఇది కదా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అంటే

- జగన్ హయాంలో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఎక్కడ? రైతులకు చేసిన సాయం ఎంత?
- బడ్జెట్‌లో కేటాయింపులు చూపించి.. రైతులకు మాత్రం నిధులు ఇవ్వని జగన్ సర్కార్
- గత 5 ఏళ్లలో రూ.1,475 కోట్లు ఖర్చు చేసి రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పడం దేనికి సంకేతం?
- రైతు పంటకు ధర పడితే.. వెంటనే రంగంలోకి కూటమి ప్రభుత్వం
- గత ఏడాది వివిధ పంటలకు రూ.800 కోట్ల వరకు ధర రక్షణ
- ఈ ఏడాది తోతాపురి మామిడి రైతులకు కిలోకు రూ.4 ధర లోటు భర్తీ, పొగాకు రైతులకు కిలోకి రూ.10 ప్రోత్సాహం
- రైతు పంటకు ధర లేకపోతే ప్రభుత్వమే అండ.. ఇదే కూటమి మార్కెట్ ఇంటర్వెన్షన్ విధానం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజారాపు అచ్చెన్నాయుడు వెల్లడి



**(కాకతీయ) గుంటూరు సిటీ సెప్టెంబర్ 12.** రైతు పండించిన పంటకు మార్కెట్‌లో కనీస మద్దతు ధర (మీూ) కంటే తక్కువ ధర లభించి నష్టపోయే పరిస్థితి ఏర్పడినప్పుడు, రైతుకు అండగా నిలిచి ధరకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకోవడమే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు మార్కెట్ ఇంటర్వెన్షన్ పేరుతో పెద్దగా ప్రయోజనం కల్పించకపోయినా, భారీగా నిధులు ఖర్చు చేసినట్లు ప్రచారం చేసుకున్నారని మంత్రి విమర్శించారు. బడ్జెట్‌లో కేటాయింపులు చూపించడం, వాస్తవంగా రైతులకు నిధులు అందించడం మధ్య భారీ వ్యత్యాసం ఉందని ఎద్దేవా చేశారు. రైతుల పంటలకు ధరలు పడిపోయినప్పుడు జగన్ ప్రభుత్వం ఎక్కడ ఉంది? రైతులకు ఎంత సాయం చేసింది? అని మంత్రి ప్రశ్నించారు.

2025--26 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద ప్రభుత్వం రైతును ఆదుకునేందుకు చిత్తశుద్ధితో పనిచేసిందని మంత్రి తెలిపారు. వివిధ పంటలకు మద్దతు ధరల కోసం సుమారు రూ.800 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అందులో భాగంగా పొగాకు -- రూ.271 కోట్లు, మామిడి -- రూ.261 కోట్లు, ఉల్లి -- రూ.125 కోట్లు, కోకో -- రూ.14 కోట్లు, టమాటా -- రూ.12 కోట్లు ఖర్చు చేసామని తెలిపారు. ఈ ఏడాది కూడా తోతాపూరి మామిడి, పొగాకు రైతులకు అండగా నిలిచామని వెల్లడించారు. మార్కెట్‌లో తోతాపురి మామిడి ధరలు పడిపోవడంతో రైతులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం కిలోకు రూ.4 చొప్పున ధర లోటు భర్తీ చేసిందని మంత్రి తెలిపారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లాల్లోని రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కల్పించామని చెప్పారు. మొత్తం 7.03 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉత్పత్తికి కిలోకు రూ.4 చొప్పున ధర లోటు చెల్లింపు చేసినట్లు మంత్రి వివరించారు. ఆఫ్-స్టైల్, లో-గ్రేడ్ పొగాకు రకాలను సాగు చేస్తున్న రైతులను ఆదుకునేందుకు కిలోకు రూ.10 చొప్పున ప్రోత్సాహకం అందించామని మంత్రి తెలిపారు. మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్న వేలాది మంది పొగాకు రైతులకు ఈ నిర్ణయం గణనీయమైన ఆర్థిక ప్రయోజనం కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

**వైసీపీ హయాంలో రైతులను గాలికొదిలేశారు**

రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రైతుల పేరుతో ప్రచారం చేసుకోవడం తప్ప, పంటలకు ధరలు పడిపోయినప్పుడు వారికి అండగా నిలిచిన దాఖలాలు ఆ ప్రభుత్వానికి లేవు అని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. 2020లో మార్కెట్ ధర సుమారు రూ.12,000గా ఉన్నప్పటికీ కేవలం రూ.7,000 మద్దతు ధర ప్రకటించి, దానిని అమలు చేయడానికి అవసరమైన నిధులను కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. రైతులకు నిజంగా ఎంత సాయం చేశారో చెప్పకుండా, కాగితాలపై భారీ మొత్తాలు చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ 5 ఏళ్ల కాలంలో మార్కెట్ ఇంటర్వెన్షన్‌కు రూ.2,140 కోట్లు బడ్జెట్ కేటాయించినట్లు చూపించి, వాస్తవంగా కేవలం రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి తెలిపారు. అయితే రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రచారం చేసుకోవడం వైసీపీ ప్రభుత్వ అసమర్థతకు, రైతుల పట్ల దాని నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం 2025-2026 ఏడాదిలోనే 800 కోట్లకు పైగా రైతులకు ఖర్చు చేసామని తెలిపారు.

వైసీపీ ప్రభుత్వం రైతులను మాటలతో మోసం చేస్తే.. కూటమి ప్రభుత్వం చేతల్లో అండగా నిలుస్తోంది. వైసీపీ హయాంలో కాగితాలపై కేటాయింపులు, ప్రచారంలో వేల కోట్లు.. కూటమి ప్రభుత్వంలో రైతుల ఖాతాల్లోకి వాస్తవంగా సాయం. ఇదే రెండు ప్రభుత్వాల మధ్య ఉన్న తేడా అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. పంట ధరలు పడిపోయిన ప్రతిసారీ రైతు మార్కెట్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి లేకుండా మార్కెట్ ఇంటర్వెన్షన్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని మంత్రి తెలిపారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, అవసరమైన సమయంలో ప్రభుత్వమే మార్కెట్‌లో జోక్యం చేసుకుని రైతును ఆదుకోవడం కూటమి ప్రభుత్వ విధానమని చెప్పారు. రైతు కష్టపడి పండించిన పంటకు ధర రాకుండా పోతే కూటమి ప్రభుత్వం చూస్తూ చేతులు ముడుచుకుని కూర్చోదు. రైతు నష్టపోకుండా అవసరమైన ప్రతి సందర్భంలో మార్కెట్‌లో జోక్యం చేసుకుంటాం. నిధులు అవసరమైతే మరిన్ని నిధులు సమకూరుస్తాం. రైతు సంక్షేమమే మా ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## ప్రజల వద్దకే పాలన... ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం - ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు



**(కాకతీయ) గుంటూరు సిటీ సెప్టెంబర్ 12:** ప్రజలకు చేరువగా పాలన అందించాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మన ఎమ్మెల్యే - మన వద్దకు కార్యక్రమాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మార్చుతూ గౌరవ ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు గుంటూరు నగరంలోని 48వ డివిజన్‌లో ఉదయాన్నే స్వయంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమకు ఎదురవుతున్న రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, మౌలిక వసతులు తదితర అంశాలపై ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని స్వయంగా స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గతంలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉండేవని, ఇప్పుడు ప్రజల వద్దకే ప్రజాప్రతినిధి వచ్చి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవడం కూటమి ప్రభుత్వ ప్రజా పాలనకు నిదర్శనం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే నాయకత్వం కాదు... నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేసే నాయకత్వమే ఎమ్మెల్యే రామాంజనేయులు లక్ష్యం అని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సంబంధిత అధికారులు, అభిమానులు కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సచిన్ రికార్డు బద్దలు కొట్టిన ఇంగ్లండ్ క్రికెట్ దిగ్గజం

- టెస్ట్ క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన జో రూట్
- అత్యధిక హాఫ్ సెంచరీల రికార్డు కైవసం
- సచిన్ టెండూల్కర్ 68 అర్ధశతకాల రికార్డు బ్రేక్
- పాకిస్థాన్‌తో టెస్టులో 69వ హాఫ్ సెంచరీ సాధన

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్, కెప్టెన్ జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు సాధించిన ఆటగాడిగా చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రికార్డును రూట్ అధిగమించాడు. ప్రస్తుతం పాకిస్థాన్‌తో జరుగుతున్న మూడో టెస్టులో జో రూట్ తన కెరీర్‌లో 69వ హాఫ్ సెంచరీని నమోదు చేశాడు. దీంతో టెస్టుల్లో అత్యధిక అర్ధశతకాలు బాదిన ఆటగాడిగా అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఇప్పటివరకు ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ (68) పేరిట ఉండేది. సచిన్ 329 ఇన్నింగ్స్‌లలో 68 హాఫ్ సెంచరీలు చేయగా, రూట్ కేవలం 309 ఇన్నింగ్స్‌లలోనే ఈ ఘనతను అందుకోవడం విశేషం. ఈ జాబితాలో రూట్, సచిన్ తర్వాత వెస్టిండీస్ మాజీ ఆటగాడు శివనారాయణ్ చందర్ పాల్ (66) మూడో స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా దిగ్గజం అలన్ బోర్డర్, భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ చెరో 63 హాఫ్ సెంచరీలతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. తాజా రికార్డుతో టెస్ట్ క్రికెట్‌లోని మరో ప్రతిష్ఠాత్మక జాబితాలో జో రూట్ తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు.



కాకతీయ
బాపట్ల



## వెలిగొండ పునరావాస కాలనీల్లో వసతుల కల్పన వేగవంతం చేయాలి.

**తోకపల్లి, ఇడుపూరు-2 లేఅవుట్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు.**

**మార్కాపురం, కాకతీయ :**నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశం. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీలలో మౌలిక వసతుల అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. మార్కాపురం సమీపంలోని తోకపల్లి, ఇడుపూరు-2 పునరావాస లేఅవుట్లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లేఅవుట్లలో అంతర్గత రహదారులు, తాగునీటి సరఫరా, విద్యుదీకరణ, డ్రైనేజీ నిర్మాణాలు మరియు ఇతర ప్రాథమిక వసతుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. నిర్వాసితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను సత్వరమే అందుబాటులోకి తీసుకురావాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.

## కాలవలో నవ శిశువు మృతదేహం లభ్యం



**(కారంపూడి కాకతీయ న్యూస్ :- 12):** కారంపూడి - పెద్ద కొదమగుండ్ల మేజర్ లో నవ శిశువు మృతదేహం లభ్యం... గుర్తుతెలియని వ్యక్తులు పుట్టిన వెంటనే శిశువును మేజర్ కాలువలో పడివేసి ఉండవచ్చునని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.. సుమారు సంవత్సరం క్రితం కారంపూడి ఎస్సీ కాలనీలో ఇటువంటి ఘటన జరిగింది. కొన్ని రోజుల క్రితం మాచర్ల మండలం జమ్మలమడుగులో సైతం ఇటువంటి సంఘటన జరిగింది. మేజర్ కాలువలో ఇటువంటి ఘటనే జరగటం తో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు..
నేటి యువత తప్పుదోవ పట్టటం, తప్పులు కప్పిపుచ్చుకునేందుకు ఇటువంటి ఘటనలు సామాజికంగా మచ్చ తీసుకురాటమే గాక మానవీయ సంబంధాలు దెబ్బతింటాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాసు ఎస్సై నవ శిశు మృతి దేహం బయటకు తీసి గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## దుర్వాసనతో వెలుగులోకి వ్యక్తి మృతి

**ఆక్వా బిల్డింగ్‌పై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు**



**వేటపాలెం:** మండలంలోని రామన్నపేట గ్రామంలో వినాయ కుడి గుడి సమీపంలోని ఆక్వా బిల్డింగ్ పైభాగంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఆక్వా బిల్డింగ్ పరిసరాల్లో దుర్వాసన రావడంతో స్థానికులు ఏమైందో తెలుసుకునేందుకు అక్కడికి వెళ్లగా, ఓ వ్యక్తి మృతి చెంది కనిపించాడు. దీంతో హవాక్కైన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అప్పటికే మృతదేహం పూర్తిగా పాడైపోయిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు. మృతుడికి సంబంధించిన ఆధార్ కార్డు వివరాలను పోలీసులు సేకరించి, వాటి ఆధారంగా మృతుడు వేటపాలెం జాతీయ రహదారి 216 వెంబడి ఉన్న రిక్షా కాలనీకి చెందిన జిడుగు ప్రకాష్, తండ్రి రాజాగా గుర్తించారు. మృతికి గల కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. హత్య, ఆత్మహత్య లేదా ఇతర కారణాలతో మృతి చెందాడా అనే కోణంలో విచారణ కొనసాగుతోంది. ఘటనకు దారితీసిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## అభివృద్ధే ప్రాంతాల ప్రగతికి సోపానాలు..!

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీకారం..!**



**కారంపూడి/దుర్గి/రెంటచింతల సెప్టెంబర్ 12 (కాకతీయ న్యూస్):** అభివృద్ధే ప్రాంతాల ప్రగతికి సోపానాల అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం కారంపూడి మండలంలో పర్యటించిన ఆయన రూ. 42 లక్షతో నూతనంగా నిర్మించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల నందు రూ. 50 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ముందుగా శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన కమిటి ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ఆ తరువాత దుర్గి మండలంలోని అడిగొప్పల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో దేవాదాయ ధర్మదాయ శాఖ నిధులు రూ. 70 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకు, నీటి సంపు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి రెంటచింతల మండలంలో రూ. 1.90 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు చిత్తశుద్ధి అమోఘం: కేంద్రమంత్రి జేపీ నడ్డా



రాష్ట్ర సమగ్రాభివృద్ధికి జీవనాధారమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తున్న చిత్తశుద్ధి, పట్టుదల ప్రశంసనీయమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా కొనియాడారు. కేవలం ఆరోగ్య రంగంపైనే కాకుండా, రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన జలవనరులపైనా ముఖ్యమంత్రికి ఉన్న పట్టు అద్భుతమని ఆయన అన్నారు. శనివారం విజయవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ, హంద్రీ-నీవా వంటి కీలక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో చంద్రబాబు చొరవ రాష్ట్ర ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. సాగునీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారానే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఈ దిశగా చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పర్యటనకు వచ్చినప్పటికీ, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించడం గమనార్హం.

# బాల సంజీవనిలో డ్వాక్రా మహిళలకు భాగస్వామ్యం కల్పించాలి

- **ఒడిశా, కేరళ, తమిళనాడులో విజయవంతంగా అమలు చేయాలి.**
- **రూ.172.80 కోట్ల బాల సంజీవని టెండర్లలో గోల్‌మాల్‌ను అరికట్టాలి.**
- **ముఖ్యమంత్రికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య లేఖ**



**అమరావతి: సెప్టెంబర్ 12 కాకతీయ.** రాష్ట్రంలో అమలవుతున్న ప్రతిష్ఠాత్మకమైన 'బాల సంజీవని' పౌష్టికాహార పథకంలో డ్వాక్రా మహిళలకు భాగస్వామ్యం కల్పించి, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు కూటమి ప్రభుత్వం తోడ్పడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కోరారు. ఒకవైపు ఒడిశా, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో మహిళలను ఇలాంటి పౌష్టికాహార కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నప్పుడు, ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా మహిళలకు ఎందుకు అవకాశం కల్పించకూడదో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. అదే సమయంలో బాల సంజీవని, బాల సంజీవని ట్రైబల్ (4 యూనిట్లు -- రూ.172.80 కోట్లు) టెండర్లలో గోల్‌మాల్‌కు తావులేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఈశ్వరయ్య మరో లేఖ రాశారు.

ఆంధ్రప్రదేశ్‌లో మహిళా సాధికారత చరిత్రను పరిశీలిస్తే డ్వాక్రా మహిళల చారిత్రాత్మక ఉద్యమం ఒక మైలురాయిగా నిలుస్తుందని ఈశ్వరయ్య పేర్కొన్నారు. గ్రామీణ పేద మహిళను కేవలం ప్రభుత్వ పథకాల లబ్ధిదారుగా చూడకుండా, మహిళలను సంఘటిత శక్తిగా, ఆర్థిక శక్తిగా, కుటుంబానికి అండగా, గ్రామీణాభివృద్ధిలో భాగస్వాములుగా తీర్చిదిద్దిన గొప్ప ఉద్యమంగా డ్వాక్రా వ్యవస్థ నిలిచిందన్నారు.

గతంలో చంద్రబాబు ప్రారంభించిన ఆ ఆలోచనకు అంకురార్పణ జరిగిన అనంతరం లక్షలాది మంది మహిళలు తమ శ్రమ, పొదుపు, పరస్పర సహకారంతో ఒక మహత్తరమైన సామాజిక, ఆర్థిక శక్తిగా ఎదిగిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అయితే, నేడు అదే డ్వాక్రా మహిళల ముందు ఒక కీలకమైన ప్రశ్న నిలిచిందన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయగల సామర్థ్యం తమకు ఉన్నప్పుడు, ప్రభుత్వం తమకు పని ఎందుకు కల్పించకూడదని మహిళలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు.

ప్రధానంగా 'బాల సంజీవని' అనేది కేవలం ఒక టెండర్ కాదని, ఒక కిట్ మాత్రమే కాదని ఆయన పేర్కొన్నారు. అది ఒక చిన్నారి ఆరోగ్యానికి సంబంధించిన అంశమని, గర్భిణీ తల్లి పోషణకు సంబంధించిన కార్యక్రమమని, ఒక గ్రామీణ కుటుంబానికి ఉపాధి అవకాశమని వివరించారు. అదే సమయంలో స్థానిక రైతుకు మార్కెట్‌ను కల్పించే అవకాశం, డ్వాక్రా మహిళకు జీవనోపాధిని అందించే మార్గమని పేర్కొన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన బాల సంజీవని పథకంలో డ్వాక్రా మహిళలకు భాగస్వామ్యం కల్పించకపోవడం విచారకరమన్నారు.

ఈ అంశంపై అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని ఈశ్వరయ్య గుర్తుచేశారు. ఐసీడీఎస్ సప్లిమెంటరీ న్యూట్రిషన్ కార్యక్రమానికి సంబంధించి సుప్రీంకోర్టులో జరిగిన విచారణలో పెద్ద కాంట్రాక్టర్ల ఆధిపత్యాన్ని తగ్గించి, మహిళా స్వయం సహాయక సంఘాలు స్థానిక పౌర సమాజ సంస్థలను పోషకాహార సరఫరా వ్యవస్థలో భాగస్వామ్యం చేయాలని స్పష్టం చేసిన విషయాన్ని తెలిపారు.

సుప్రీంకోర్టు రికార్డుల్లో కేరళ, ఒడిశా రాష్ట్రాలు ఎస్‌హెచ్‌జీలు/కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ల ద్వారా స్థానికంగా లభించే పదార్థాలతో సప్లిమెంటరీ న్యూట్రిషన్ మైక్రో ఎంటర్‌ప్రైజ్ నమూనాలను అభివృద్ధి చేసిన రాష్ట్రాలుగా నిలిచాయని వివరించారు.

మహిళా సాధికారత అంటే కేవలం బ్యాంకు ఖాతాలో డబ్బు జమ చేయడం మాత్రమే కాదని, వారికి సుస్థిరమైన పని, ఉపాధి, ఆర్థిక కార్యకలాపాల్లో భాగస్వామ్యం కల్పించడం కూడా అని ప్రభుత్వం గుర్తించాలని ఈశ్వరయ్య అన్నారు. ఇందుకు ఒడిశా రాష్ట్రం ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందన్నారు.

ఒడిశా ప్రభుత్వం సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్‌లో టీహెచ్‌ఆర్ తయారీ, సరఫరాను స్థానిక ఎస్‌హెచ్‌జీలకు వికేంద్రీకరించిందని తెలిపారు. తద్వారా కాంట్రాక్టర్లు, ఇతర సరఫరాదారుల పాత్రను తొలగించిందన్నారు. అక్కడ ఎఫ్‌సీఐ నుంచి గోధుమలను ఎస్‌హెచ్‌జీలకు అందిస్తారని, మిగిలిన అవసరమైన పదార్థాలను ఎస్‌హెచ్‌జీలు, అంటే డ్వాక్రా సంఘాలే కొనుగోలు చేసి, టీహెచ్‌ఆర్‌ను తయారు చేసి అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తాయని వివరించారు.

టీహెచ్‌ఆర్ నాణ్యత, సరఫరా వ్యవస్థను జిల్లా, బ్లాక్ స్థాయి బృందాలతో పాటు గ్రామస్థాయి జాంచ్ కమిటీలు, మదర్స్ కమిటీలు పర్యవేక్షిస్తాయని తెలిపారు. 548 ఎస్‌హెచ్‌జీల ద్వారా 72,587 అంగన్‌వాడీ కేంద్రాలకు టీహెచ్‌ఆర్‌ను వికేంద్రీకృత పద్ధతిలో సరఫరా చేశారని, దీనివల్ల ప్రభుత్వ కొనుగోళ్లలో ఎస్‌హెచ్‌జీలకు భారీ స్థాయిలో భాగస్వామ్యం లభించిందని వివరించారు. ఒకవైపు ఒడిశా రాష్ట్రంలో బాల సంజీవనికి సమానమైన సప్లిమెంటరీ న్యూట్రిషన్ కార్యక్రమాన్ని మహిళా సంఘాల భాగస్వామ్యంతో విజయవంతంగా అమలు చేయగలుగుతున్నప్పుడు, ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా మహిళలకు ఎందుకు అవకాశం కల్పించకూడదని ఈశ్వరయ్య ప్రశ్నించారు. ఈ విషయాన్ని చంద్రబాబు ప్రభుత్వం గమనించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

కేరళ రాష్ట్రం ,స్థానిక భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అక్కడ సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్‌ను స్థానిక స్వపరిపాలనా సంస్థలతో అనుసంధానించి అమలు చేస్తున్నారని వివరించారు. టీహెచ్‌ఆర్, అంగన్‌వాడీ పోషణ సేవలు, స్థానిక సంస్థల భాగస్వామ్యం ద్వారా పథకాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లే విధానం అక్కడ అమల్లో ఉందన్నారు. సుప్రీంకోర్టు రికార్డుల్లో కూడా కేరళ, ఒడిశా రాష్ట్రాల కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్/ఎస్‌హెచ్‌జీ నమూనాలను ఇతర రాష్ట్రాలు అనుసరించదగిన అనుభవాలుగా ప్రస్తావించిన విషయాన్ని గుర్తుచేశారు. గ్రామీణ మహిళలను సంఘటితం చేసి, పొదుపు అలవాటును పెంపొందించి, బ్యాంకులతో అనుసంధానం చేసి, స్వయం ఉపాధి వైపు నడిపించి, సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పించిన గొప్ప మహిళా ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లుగా నిలుస్తోందని ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఏపీ సెర్ప్ వ్యవస్థ గ్రామస్థాయిలో మహిళలను ఎస్‌హెచ్‌జీలుగా సంఘటితం చేసి, వాటిని విలేజ్ ఆర్గనైజేషన్లు, మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యలు వంటి పలు స్థాయిల్లో సమాఖ్యలుగా నిర్మించిన విస్తృత వ్యవస్థను కలిగి ఉందన్నారు. అంటే రాష్ట్రంలో మహిళలు ఉన్నారు, మహిళా సంఘాలు ఉన్నాయి, వాటికి బలమైన సంస్థాగత నిర్మాణం ఉందన్నారు. బ్యాంకింగ్ రంగంలోనూ, స్వయం ఉపాధి రంగంలోనూ వారికి అపారమైన అనుభవం ఉందని, ప్రభుత్వ పథకాలను నిర్వహించి అమలు చేయగల సామర్థ్యం కూడా ఉందని వివరించారు. ఇంతటి విస్తృతమైన మహిళా నెట్‌వర్క్, సంస్థాగత వ్యవస్థ రాష్ట్రంలో అందుబాటులో ఉన్నప్పుడు, బాల సంజీవని ఎస్‌ఎన్‌పీలో ఆ మహిళల చేతులకు పని ఎందుకు ఇవ్వకూడదని ఆయన ప్రశ్నించారు. మహిళా సంఘాల సామర్థ్యాన్ని వినియోగించుకోవడం ద్వారా పౌష్టికాహార పథకానికి మరింత సామాజిక పర్యవేక్షణ, స్థానిక భాగస్వామ్యం, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని పేర్కొన్నారు.

# ప్రభుత్వ వైద్యానికి మరింత బలం

**చీరాలలో ఐపిహెచ్‌ఎల్ కేంద్రం ప్రారంభం.. మూడు నెలల్లో క్రిటికల్ కేర్ బ్లాక్**

**చీరాల:** ప్రభుత్వ వైద్యశాలల్లో అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా చీరాల ఏరియా ఆసుపత్రిలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీ (ఐపిహెచ్‌ఎల్) కేంద్రాన్ని కేంద్ర కుటుంబ సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఐపిహెచ్‌ఎల్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలోని వివిధ విభాగాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి, అక్కడి వైద్య పరీక్షలు, సాంకేతిక సదుపాయాలను పరిశీలించారు.

**సంజీవిని ప్రాజెక్టుతో మెరుగైన వైద్యం**

సంజీవిని ప్రాజెక్టు ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో ఐపిహెచ్‌ఎల్, క్రిటికల్ కేర్ బ్లాకుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.1,270 కోట్లు కేటాయించిందన్నారు. నిర్మాణాలు పూర్తయిన 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలు, 9 క్రిటికల్ కేర్ బ్లాకులను ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. వైద్య రంగాన్ని సమూలంగా మారుస్తున్నామని, జనవరి నుంచి డిజిటల్ మెడికల్ రికార్డులను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతిరోజూ ప్రాణాయామం, ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. కేంద్ర సహకారం, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో వైద్య రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.


**ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునికమైన, మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందుబాటులోకి తీసుకువచ్చామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చీరాల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు ఆసుపత్రిలో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

**చీరాల ప్రజలకు మెరుగైన వైద్యం**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో వైద్య రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నామని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. చీరాల ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఐపిహెచ్‌ఎల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం





ద్వారా ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. చీరాలలోని ప్రైవేటు వైద్యశాలల్లో కూడా అందుబాటులో లేని కొన్ని అత్యాధునిక వైద్య సదుపాయాలను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. మరో మూడు నెలల్లో క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు అధిక మొత్తంలో ఖర్చు చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తోందని, చీరాల ప్రాంతానికి ఐపిహెచ్‌ఎల్ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుకు చీరాల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, చీరాల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ పి. సుభాషిణి, ఏఎంసీ చైర్మన్ కౌతారపు జనార్ధన్, సివిల్ సర్జన్ డాక్టర్ పి. శ్రీకాంత్, ఆర్ఎంఓ ఈ. హరిబాబు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బేతనీ కాలనీలోని విద్యార్థులకు చైతన్య కళాభారతి నంద్యాల వారి ఆర్థిక సహకారంతో స్టడీ మెటీరియల్స్ పంపిణీ.



**సెప్టెంబర్ 12...బాపట్ల కాకతీయ:** బేతనీ కాలనీలోని 8 9 10 తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు నంద్యాలలోని చైతన్య కళాభారతి వారు స్టడీ మెటీరియల్స్ లను చైతన్య కళాభారతి అధ్యక్షులు పి విజయ భాస్కర్, మరియు బేతనీ కాలనీ అడ్మినిస్ట్రేటర్ షేక్ జావిద్ షరీఫ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటర్ మాట్లాడుతూ చైతన్య కళాభారతి వారు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ మరియు బ్యాగులు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని చైతన్య కళాభారతి వారు చేయుచున్న ఈ కార్యక్రమలను అభినందించారు ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, నాగేశ్వరావు, బేతని కాలనీ సంఘ పెద్దలు బేతనీ కాలనీ సోషల్ వర్కర్ ఎస్, జాన్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ముత్తాయిపాలెంలో ఉల్లాస్-అక్షర ఆంధ్ర కేంద్రం ప్రారంభం... స్వచ్ఛందంగా అక్షరదానం చేస్తున్న వాలంటీర్ అరుణ.




**సెప్టెంబర్ 12....బాపట్ల కాకతీయ ;** బాపట్ల మండలం ముత్తాయిపాలెం కృష్ణుడు గుడి రోడ్డులో ఉల్లాస్-అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నూతన అక్షర కేంద్రం ప్రారంభమైంది. వాలంటీర్ కర్రీ అరుణ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఈ "అక్షర ఆంధ్ర సెంటర్"ను ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు ప్రారంభించారు.
వయోజన విద్యాశాఖ చే గుర్తించిన అభ్యాసకులకు వర్ణమాల, చిన్న చిన్న పదాలను పరిచయం చేస్తూ వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్ అరుణను ఈ సందర్భంగా అభినందించారు. ఇంటిసభ్యులతో పాటు ఇరుగుపొరుగు వారికి కూడా అక్షరజ్ఞానం కల్పించి, సంపూర్ణ అక్షర సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. అనంతరం వయోజన విద్యాశాఖ రూపొందించిన "అక్షర ఆంధ్ర సాధన పత్రాలను" (పుస్తకాలను) అభ్యాసకులకు అందజేశారు.
ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ సూపర్వైజర్లు షేక్ బాదుల్లా, ఆర్వీఎస్ ప్రసాద్, ప్రభుత్వ ఉపాధ్యాయులు బి. విజయలక్ష్మి, డి. వందనకుమారి, ఎస్.కే. పర్వీన్, గ్రామ పెద్దలు మరియు అభ్యాసకులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..!

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**మాచర్ల, సెప్టెంబర్ 12 (కాకతీయ న్యూస్):** మట్టిగణపతిని పూజిద్దాం.., పర్యావరణాన్ని కాపాడుదామని ఎమ్మెల్యే జూలకంటి పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయనున్న మట్టి గణపతి ప్రతిమలు, వినాయక వ్రతకల్ప పుస్తకాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. మట్టి గణపతుల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వాసవి క్లబ్ సభ్యులు ఉచితంగా ప్రతిమలను, వ్రతకల్ప పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చుండూరు సత్యనారాయణ, బచ్చు రాజకుమార్, కోశాధికారి బత్తుల వీరబ్రహ్మం, సభ్యులు గంగిశెట్టి రాధాకృష్ణమూర్తి, భవనాసి రవితేజ, కొత్తూరు చందు తదితరులు పాల్గొన్నారు

## మేక వెంకట కృష్ణారావు చిత్రపటానికి దేహానికి నివాళి: మర్రి రాజశేఖర్.



**చిలకలూరిపేట సెప్టెంబర్ 12 కాకతీయ:** పట్టణంలోని వూస వారి వీధికి చెందిన బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి మేక వెంకట కృష్ణారావు ఈనెల 2న స్వర్గస్తులైనారు. అతని స్వగృహం వద్ద దశదినకర్మ కార్యక్రమ సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిరియాల రత్నకుమారి మిరియాల వంశీకృష్ణ తదితరులున్నారు. మాడుగుల రవికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మర్రి. పట్టణంలోని రజక కాలనీకి మాడుగుల రవికుమార్ స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, అతని కుమారుడు కిరణ్ ని,కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ తెలియజేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన.. ప్రభుత్వచీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**కాకతీయ వినుకొండ** పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ కార్యక్రమం లో ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు,పాల్గొని నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 63 మంది లబ్ధిదారులకు, 31 లక్షలు 39 వేలు రూపాయల చెక్కులను శనివారం ఎమ్మెల్యే జీవి పంపిణీ చేశారు.వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు నాయుడు అందించిన నిధులు, తమకు అందేలా కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ కి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి అన్నదానం.



**కాకతీయ వినుకొండ:** విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం సంఘ భవన ఆవరణలో కీ.శే. వెచ్చా సత్యనారాయణ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వారి ధర్మపత్ని గోవిందమ్మ అన్నదానానికి సహకారం అందించారు. ఈ సందర్భంగా సంఘం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను భువనగిరి సుబ్రహ్మణ్యం, జి. నాగేంద్రుడు వివరించారు. భవిష్యత్తులోనూ సంఘం చేపట్టే సేవా కార్యక్రమాలకు సభ్యులు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆనందబాబు, రాఘవయ్య, దుబ్బల దాసు, వై.వి సుబ్బయ్య శర్మ, వెంకటస్వామి, సత్తిబాబు, మస్తాన్, సుబ్రహ్మణ్యం, ఎం.వి. శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**కాకతీయ వినుకొండ** మండలం లోని పెద కంచెర్ల గ్రామంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.'మీ భూమి – మీ హక్కు పథకంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పాసు పుస్తకాలను ఎమ్మెల్యే జీవీ చేతుల మీదుగా రైతులకు అందజే శారు. జీవీ మాట్లాడుతూ, రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు కల్పిస్తూ ప్రభుత్వం పారదర్శకంగా ఈ పుస్తకాలను అందజేస్తోందని తెలిపారు.డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు ఎమ్మార్వో కె సురేష్ నాయక్ ఆర్ ఐ శ్రీహరి రెవెన్యూ అధికారులు కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 239 కేసులను పరిష్కారం అయ్యాయన్న.. న్యాయమూర్తి



**కాకతీయ వినుకొండ** పట్టణంలోని కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ లో 18 సివిల్ కేసులను పరిష్కరించి ఇరవై నాలుగు లక్షల రెండు వేల రూపాయలు, 6 మెయింటెన్స్ కేసులను పరిష్కరించి పందొమ్మిది లక్షల డెబ్బై వేల రూపాయలు, 3 చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించి ఎనిమిది లక్షల రూపాయలు, 63 క్రిమినల్ కేసులను పరిష్కరించి నాలుగు వేల ఆరు వందల రూపాయలు, 6 బ్యాంకు రికవరీ కేసులను పరిష్కరించి పదకొండు లక్షల అరవై వేల నూట ఇరవై ఏడు రూపాయలు, 1 ప్రీ లిటిగేషన్ కేసును పరిష్కరించి ఏడు లక్షల ఇరవై వేల రూపాయలు మరియు 142 పెట్టీ కేసులను పరిష్కరించి రెండు లక్షల అరవై ఆరు వేల తొమ్మిది వందల డెభై రూపాయలు, మొత్తంగా 239 కేసులను పరిష్కరించి డెబ్బై మూడు లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల తొంబై ఏడు రూపాయలు ను బాధితులకు అందచేసినట్లు న్యాయమూర్తి మిస్. యం. మహతి తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన కక్షిదారులకు, న్యాయవాదులకు, పోలీసు అధికారులు మరియు సిబ్బందికి మరియు కోర్టు సిబ్బందికి న్యాయమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వ సాయి జూనియర్ కళాశాల, 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు



**కాకతీయ వినుకొండ** పట్టణంలోనే బ్రహ్మనాయుడు కన్వెన్షన్ హాలు నందు విశ్వ సాయి జూనియర్ కళాశాల, 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహింపబడింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవిఆంజనేయులు హాజరయ్యా ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ, విశ్వ సాయి జూనియర్ కళాశాల విద్యారంగంలో చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు, వినుకొండ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస శర్మ మరియు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీవల్లి పావని మాట్లాడుతూ, గత తొమ్మిది సంవత్సరాలుగా వినుకొండ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా విద్యా, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.కళాశాల విద్యార్థులు సాధిస్తున్న ఉత్తమ ఫలితాలు, వివిధ పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలు కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మరింత మెరుగైన విద్యా ప్రమాణాలతో కళాశాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు లగడపాటి వెంకట్రావు పి.వి.సురేష్ మోటుమర్రి వెంకట నరసింహారావు, పువ్వాడ కృష్ణ , ప్రముఖ బీఈడీ కళాశాల డైరెక్టర్ గాలి శ్రీనివాసరావు, భాగవతం రవికుమార్, అన్నాప్రగడ వెంకటేశ్వరరావు, పరాజు నాగేశ్వరరావు దంపతులు, గాలి రమణారావు పాల్గొని కళాశాల యాజమాన్యానికి, విద్యార్థులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని పంగులూరి అంజయ్య



**(కారంపూడి కాకతీయ న్యూస్ :- 12):** తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని పంగులూరి అంజయ్య అన్నారు. కారంపూడి పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా ప్రజాక్షేమమే లక్ష్యంగా నిరంతరం ప్రజాసేవకై అంకితంభావంతో పనిచేస్తున్న మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురించి అసత్య ప్రచారాలు చేస్తూ అతనిపై లేనిపోని నిందలు మోపుతూ అవహేళన అవమానకరంగా మాట్లాడిన వైసిపి నాయకులకి కార్యకర్తలకి ఒకటే చెప్తున్నాం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకే వారి మాటకు కట్టుబడి ఉన్నాం కాబట్టే, అభివృద్ధి తప్ప గొడవలు కానీ మరి ఇతర చర్యలుగా గాని పూనుకోవట్లేదు అలాంటి వారిపై అసత్య ప్రచారాలు అవమానకరమైన హేళనగా మాట్లాడి అది చేస్తాము ఇది చేస్తాము అంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఎవరు ఎంతవరకు పరిమితిగా మాట్లాడాలో ఎవరు ఎంతవరకు చట్టానికి కట్టుబడి ఉండాలో అంతవరకే చూసుకోండి, ఏది పడితే అది ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. తప్పుగా మాట్లాడి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఎవరిని వదిలిపెట్టే సమస్యే లేదు వారి తాటతీస్తామంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొల్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, ఎంపీపీ బొల్లినేడి శీను, ఉన్నం లక్ష్మీనారాయణ, బొల్లినేడి కోటేశ్వరరావు, మాదల సత్యనారాయణ, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, కొండపల్లి రవి, మాదల శ్రీహరి, జానీ బాషా నాయకులు పలువురు పాల్గొన్నారు.

# మీసం మెలేసి జూలకంటి సవాల్..!

- మగాడివైతే వరికపూడిశెలపై చర్చకు సిద్ధమా పిన్నెల్లి..?
- స్థానిక ఎన్నికల్లో రౌడీయిజం చూపితే తాటతీస్తాం..!
- అభివృద్ధికి పెద్దపీట.. అరాచకంపై ఉక్కుపాదం..!
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



**మాచర్ల, సెప్టెంబర్ 12 (కాకతీయ న్యూస్):** మీసం మెలేసి సవాల్ చేస్తున్న మాచర్ల నియోజకవర్గంలో రెండేళ్ల కూటమి పాలనకు..ఐదేళ్లు సాగించిన వైసీపీ రాక్షస పాలనపై చర్చకు సిద్దామా అంటూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఎమ్మెల్యే జూలకంటి ధ్వజమెత్తారు. శనివారం నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిపై కీలక వ్యాఖ్యలు చేశారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణంపై అసత్య ప్రచారాలు మానుకుని.., మాగాడివైతే.. నీకు దమ్ముంటే మీ హయంలో తెచ్చిన అనుమతులతో నువ్వు రా.., మా ప్రభుత్వంలో మేము తీసుకొచ్చిన అనుమతులు.., ఇచ్చిన నిధులతో నేను వస్తా.. రైతుల సమక్షంలో చర్చకు కుర్చుందామని తెగేసి చెప్పారు. అటవీశాఖ అనుమతులు వస్తే సరిపోవు అని.., పర్యావరణ, కృష్ణా రివర్ బోర్డు, పక్క రాష్ట్రాల అంగీకార పత్రాలు, కేంద్ర జలవనరుల శాఖ అనుమతులు ఇలా అనేక అనుమతులను దాటుకుని ప్రాజెక్ట్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయని చెప్పారు. ఇప్పటికే ఫారెస్ట్ క్లియరెన్స్ కు రూ. 14.05 కోట్లు.., భూ సేకరణకు రూ.63.14 కోట్ల నిధులును ప్రాధమికంగా ఖర్చు చేశామన్నారు. భూటకపు భూమి పూజలతో, శంకుస్థాపనలతో రెండు దశాబ్దాలుగా నమ్మి ఓటేసి గెలిపించిన ప్రజలను వంచించిన నీచుడెవరో అందిరికీ తెలుసన్నారు. రైతుల కోసం జూలకంటి దుర్గాంబ జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొస్తే.., వ్యాపార వనరుగా మల్చుకుని నీళ్ల అమ్ముకున్న ఘనుడివి నువ్వు కాదా పిన్నెల్లి అని ఆరోపించారు. అనుపు, కొప్పునూరు, ధర్మవరం , పేటసన్నెగండ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ మూలన పెట్టి, కమిషన్ల కోసం కక్కుర్తిపడింది నీవు కాదా కాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తారు. రూ.850 కోట్లతో జల్ జీవన్ మిషన్, రూ. 160 కోట్లతో అమృత్ స్కీం పథకాలు ద్వారా గ్రామీణ, పట్టణ తాగునీటికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ఒక్కసారి గ్రామాల్లోకి తిరిగితే అర్థమౌతోందని పేర్కొన్నారు. మాటలతో మభ్యపెట్టడాలు, భుజాలు నిమిరి గొంతులు కొయ్యడం తనకు చేతకాదని, నవులూరి చెన్నారెడ్డిని నమిలిమింగింది ఎవరో ప్రజలందరికీ తెలుసున్నారు. కష్టపడి పని చేసిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలందరికీ తగిని న్యాయం చేస్తానని.., అది నీలాంటి నీచ రాజకీయాలు చేసే వ్యక్తులు విమర్శిస్తే తాను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

**స్థానిక ఎన్నికల్లో రౌడీయిజం చూపితే తాటతీస్తాం..!**

రానున్న స్థానిక ఎన్నికల్లో నియోజకవర్గంలో రౌడీయిజం చేయాలని చూస్తే తాటతీస్తామని పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, వైసీపీ నాయకులను ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి హెచ్చరించారు. రెచ్చిపోయి, ఎన్నికల్లో అలజడులు సృష్టిస్తే.., చూస్తూ ఊరుకోమని.., చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. గుండాయిజానికి వచ్చినా.., రౌడీలతో వచ్చినా .. భయపడేదే లేదన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనే తమకు విజయం తెచ్చిపెడుతోందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు, రాష్ట్ర, జాతీయ రోడ్లు , డ్రైనేజీలు, పట్టణ సివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్యా, వైద్యం వంటి వాటికి గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయిస్తూ.., అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నామన్నారు.

**అభివృద్ధికి పెద్దపీట.. అరాచకంపై ఉక్కుపాదం..!..** మాచర్ల నియోజకవర్గం లో అభివృద్ధికి పెద్దపీట వేస్తూ.. అరాచకాలపై ఉక్కుపాదం మోపుతున్నామని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. కూటమి పార్టీలు వారు, వైసీపీ, ఇతర వర్గాలు వారు ఎవరైనా, ఎటువంటి వ్యాపారాలు చేసుకుంటున్నా.. వారి వద్ద నుంచి సింగిల్ పైసా కూడా కమిషన్ ను ఆశించేది లేదని పేర్కొన్నారు. మీ హయంలో ఏ విధంగా దోచుకున్నారో నిరూపితమైయ్యాయని వివరించారు. తాగు,సాగు, రోడ్లు, మౌలిక వసతుల ప్రాజెక్టుల అభివృద్ధి.., ఉద్యోగం, ఉపాధి, పారిశ్రామీకరణ వంటి అనేక రంగాలకు ఊతం ఇచ్చేలా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో పాలనను సాగిస్తున్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు పంగులూరి అంజయ్య, కజ్జం సైదయ్య, రాజబోయిన మధు, కళ్లం రామాంజిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, మాచర్ల వాసు, వజ్రం నాయక్, మంజుల వెంకటేశ్వర్లు, బత్తుల అంకమరావు, కాంతి కుమార్, లాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పసుమర్రు గ్రామ సర్పంచ్‌గా పోటీ చేయనున్న జాలాది సుబ్బారావు

- కులమతాలకతీతంగా నిలుస్తున్న నేత.
- గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ... విద్యార్థులకు అండగా నిలుస్తున్న వైనం



**చిలకలూరిపేట సెప్టెంబర్ 12 కాకతీయ:** మండలంలోని పసుమర్రు గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేను ఉన్నానంటూ అభయహస్తం ఇవ్వడమే కాకుండా నిరంతరం ప్రజల పక్షాన అహర్నిశలు శ్రమిస్తున్న వ్యక్తి మాజీ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే దివంగత సోమేపల్లి సాంబయ్య 1993 నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటి నుంచి నేటి నుంచి నాటి వరకు సుబ్బారావు ప్రజల పక్షాన నిలుస్తూ వచ్చారు. పసుమర్రు గ్రామంలో చర్చి, మసీదు, ఆలయాల నిర్మాణాల కొరకు కులమతాలకు అతీతంగా భారీ విరాళాలు అందజేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. గ్రామంలోని లోని ఉర్దూ పాఠశాలకు రెండో ఉపాధ్యాయునిరాలిని కేటాయించి ముస్లిం, మైనార్టీ విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు. గ్రామంలోని ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు ప్రతి ఏటా అందజేస్తున్నారు. అదేవిధంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల చదువులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. గ్రామంలో పలుచోట్ల సుమారు 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ విధంగా అభివృద్ధికి విశేషంగా కృషి చేసి ఆ ప్రాంత ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారని ఆ ప్రాంత ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

## గోపి మృతికి లాఠీ దెబ్బలు కారణం కాదు



**తాడికొండ సెప్టెంబర్ 12(కాకతీయ):** పొన్నెకల్లు గ్రామానికి చెందిన చీకటి గోపి లాఠీ దెబ్బలకు చనిపోలేదని అనారోగ్యంతో మృతి చెందాడని తుళ్లూరు డిఎస్పి తక్కెళ్ళపాటి మురళీకృష్ణ తెలిపారు. ఆయన మండల కేంద్రమైన తాడికొండ పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోపి మృతి విషయమై పలు విషయాలను వెల్లడించారు.పొన్నెకల్లు గ్రామానికి చెందిన నెల్లూరు ప్రసాద్ ఉంగరం జూన్ 5వ తేదీన అడ్డరోడ్డు సమీపంలోని ప్రియా గార్డెన్స్ లో చోరీకి గురైందన్నారు.ఈ నేపథ్యంలోనే ప్రసాద్ భార్య నాగేంద్రం ఆగస్టు 25వ తేదీన స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు.పొన్నెకల్లు గ్రామానికి చెందిన చీకటి గోపి, చింతజళు ు గోపికృష్ణ ,నూతక్కి శాంతి రాజును అదుపులోకి తీసుకున్నామని డిఎస్ తెలిపారు.వారు నేరం అంగీకరించారని తెలుపుతూ విచారణ సందర్భంగా లాఠీలను ఉపయోగించ లేదని డీఎస్పీ స్పష్టం చేశారు. చీకటి గోపి అనారోగ్యంగా ఉండటంతో అదే నెల 27న ఇంటికి పంపినట్లు తెలిపారు.అనంతరం పొన్నెకల్లు పీహెచ్సీ , గుంటూరు, తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నారని , ప్లేట్లెట్స్ పడిపోవడంతో ఈనెల 1వ తేదీన మృతి చెందారని,గోపి మృతికి సంబంధించి అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. ఎలాంటి అపోహలకు తావు లేదన్నారు. ఎవరికైనా అనుమానాలు ఉంటే తనను నేరుగా కలవచ్చని విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట నల్లపాడు సిఐ. ఎం . మధుసూదన్ రావు, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## జాతీయ రహదారి పై ఫ్లెక్సీలను తొలగించి ప్రమాదాలను నివారించాలి. మాదాసు భాను ప్రసాద్.



**చిలకలూరిపేట సెప్టెంబర్ 12 కాకతీయ:** జాతీయ రహదారిపై ముఖ్యమైన కూడళ్లు, కార్నర్ పాయింట్ల వద్ద ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలను తక్షణమే తొలగించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని సామాజికవేత్త, అడ్వకేట్ మాదాసు భాను ప్రసాద్ కోరారు. జాతీయ రహదారి వెంట, ముఖ్యంగా కూడళ్లకు సమీపంలో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు, రహదారి పరిస్థితులు స్పష్టంగా కనిపించకుండా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే ఫ్లెక్సీలను తొలగించి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు లేకపోవడం బాధాకరమన్నారు. రాజకీయ పార్టీలు, ఇతర సంస్థలు హైవేలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా స్వీయ నియంత్రణ పాటించాలని కోరారు. అదేవిధంగా అధిక శబ్దం చేసే సైలెన్సర్లతో వాహనాలు నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని భాను ప్రసాద్ కోరారు.

## కారంపూడి చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ గా శ్రీనివాసరావు



**(కారంపూడి కాకతీయ న్యూస్ :- 12):** కారంపూడిలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు నూతన చైర్మన్ గా నియమితులైన పల్లిశెట్టి శ్రీనివాసరావు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. మెంబర్ అయినా కాలే స్వప్న ప్రతిపాదించడంతో మిగతావారు ఆమోదించడం జరిగింది. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చెన్నకేశవ స్వామి అధికారి కొల్లి హనుమంత్ రావు, మండల కూటమి నాయకులు, ఆలయ సిబ్బంది, కార్యవర్గ సభ్యుల సమక్షంలో కార్యక్రమం జరిగింది. అనంతరం నూతన చైర్మన్ ను నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధే ప్రాంతాల ప్రగతికి సోపానాలు..!

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీకారం..!



**(కారంపూడి కాకతీయ న్యూస్ :- 12):** అభివృద్ధే ప్రాంతాల ప్రగతికి సోపానాల అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం కారంపూడి మండలంలో పర్యటించిన ఆయన రూ. 42 లక్షతో నూతనంగా నిర్మించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల నందు రూ. 50 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు.

## అంతరించిపోయిన జీవిపై కీలక పరిశోధన.. అమెరికన్ చీతాపై వీడిన మిస్టరీ



"అమెరికన్ చీతా"గా పిలుస్తున్న అంతరించిన ఒక జీవి, వాస్తవానికి చీతా జాతికి చెందినది కాదని, అది ఆధునిక ప్యూమాకు అత్యంత సన్నిహిత సంబంధం కలిగినదని తాజా అధ్యయనంలో తేలింది. పొడవాటి కాళ్లు, వేగంగా పరుగెత్తడానికి అనువైన సన్నని శరీర ఆకృతి ఆఫ్రికన్ చీతాలను పోలి ఉండటంతో దీనికి ఆ పేరు స్థిరపడింది. అయితే, 'కరెంట్ బయాలజీ' జర్నల్‌లో ప్రచురితమైన ఈ కొత్త అధ్యయనం పాత అంచనాలను పూర్తిగా పటాపంచలు చేసింది. వ్యోమింగ్ నుండి ఒకటి, కెనడాలోని యుకాన్ నుండి మూడు చొప్పున మొత్తం నాలుగు పురాతన శిలాజాల నుంచి సేకరించిన న్యూక్లియర్ డీఎన్ఏను పరిశోధకులు విశ్లేషించారు. ఈ ఫలితాల ఆధారంగా అమెరికన్ చీతా, ఆధునిక ప్యూమాకు ఒకే సంతతికి చెందిన సోదర జాతి అని స్పష్టమైంది. దాదాపు 26 లక్షల సంవత్సరాల క్రితం ఇవి ఒకే వంశం నుంచి విడిపోయాయని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. అసలు చీతాతో ఎటువంటి జన్యుపరమైన సంబంధం లేకపోయినా, ఒకేలా కనిపించడానికి ప్రధాన కారణం "కన్వర్జెంట్ ఎవల్యూషన్".. అంటే, ఒకే రకమైన వాతావరణ పరిస్థితుల్లో (వేగానికి అనుకూలమైన విశాల మైదానాలు) నివసించే సంబంధం లేని జీవులు, కాలక్రమేణా ఒకే విధమైన శారీరక లక్షణాలను పెంపొందించుకోవడం.

## బిల్లు ఎగ్గొట్టిన ప్రబుద్ధులు



ఎల్. ముత్యాలబాబు, చీరాల | కోటేశ్వరరావు, చెరుకుపల్లి | పాముల చిననారాయణ, కనిగిరి | షేక్ సుబాని, పొన్నూరు

"విఘ్నాలు తొలగించే దేవుడిని నేను.. కానీ మీ ఆర్భాటాలే సామాన్యుల జీవితాలకు విఘ్నాలుగా మారుతున్నాయి. నన్ను భారీ విగ్రహాల్లో కాదు.. స్వచ్ఛమైన భక్తిలో చూడండి" అన్న సందేశం ఇప్పుడు ప్రతి వినాయక భక్తుడూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఓ వైపు ధరలు భగ్గుమంటుండగా.. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో జలవనరులు ఒట్టిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పండగ పేరుతో దుబారా, నీటి వృథా, కాలుష్యానికి తావివ్వకుండా పర్యావరణహితంగా వినాయక చవితిని నిర్వహించుకోవాల్సిన సమయం వచ్చింది.

# ఆర్భాటం వద్దు.. భక్తే ముద్దు!



**ఎల్‌నినో వేళ గంగమ్మను కాపాడుకుందాం..**

- కాలుష్యం కాదు.. ప్రకృతి పరిరక్షణ కావాలి!
- మంత్రాలు వినిపించాలి.. డీజేల మోత కాదు!
- మండపాల్లో
- భారీ విగ్రహాలు,



### భక్తులారా.. నా మాట వినండి!

గరికతో పూజించినా చాలు.. భక్తితో పూజిస్తే కరుణిస్తా. నా కోసం భారీ విగ్రహాలు అవసరం లేదు. లక్షల రూపాయలు ఖర్చు చేసి ఆర్భాటంగా వేడుకలు నిర్వహించాల్సిన అవసరం అంతకంటే లేదు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన భారీ విగ్రహాలను నదులు, చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమవుతుంది. పూడిక పెరుగుతుంది. జలవనరులపై మరింత భారం పడుతుంది. అసలే నీటి ఎద్దడి ఉన్న సమయంలో ఉన్న కొద్దిపాటి నీటిని కూడా వృథా చేయడం ఎంతవరకు సమంజసం?

### మట్టి వినాయకుడిని పూజించండి.. మట్టి కళాకారుడిని ప్రోత్సహించండి

ఒకరిని చూసి మరొకరు పోటీపడి భారీ విగ్రహాలు ఏర్పాటు చేయడం కంటే.. ప్రకృతికి మేలు చేసే మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించడం గొప్ప భక్తి. మరోవైపు నవరాత్రి వేడుకల పేరుతో భారీ మండపాలు ఏర్పాటు చేసి వీధులు, రోడ్లను మూసేస్తున్నారు. ఇప్పటికే ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్న నెల్లూరు నగరంలో ఈ వేడుకలు సామాన్యులకు మరింత ఇబ్బందిగా మారకూడదు. మండపాల వద్ద సినిమా పాటలు, డీజేలతో భారీ శబ్దాలు చేస్తూ ధ్వనికాలుష్యాన్ని పెంచడం భక్తి కాదు. పూజలందుకోవాల్సిన వినాయకుడి పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం సరైన పద్ధతి కాదు.

### విఘ్నాలను తొలగించే దేవుడిని నేను.. నా పేరుతోనే కొత్త విఘ్నాలు సృష్టించకండి!

ఎల్‌నినో ప్రభావంతో ఇప్పటికే గంగమ్మకు కష్టకాలం మొదలైంది. కొన్ని చెరువుల్లో నిమజ్జనానికి సరిపడా నీరు కూడా లేని పరిస్థితి. జలాశయాల్లో నీటిమట్టాలు పడిపోతున్నాయి. అక్టోబర్, నవంబర్ నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోతే వచ్చే వేసవిలో పరిస్థితులు మరింత గడ్డుకాలంగా మారే అవకాశం ఉంది. అందుకే ఇప్పుడే జాగ్రత్త పడాలి. ఉన్న జలవనరులను కాపాడుకోవాలి. భారీ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను కొనుగోలు చేసి చెరువుల్లో నిమజ్జనం చేస్తే భవిష్యత్తులో నీటి సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. నా విగ్రహం వల్ల మీకు నీటి కష్టం రావడం నేను కోరుకోను.

# 4,500 ఏళ్ల పిరమిడ్‌లో దాగిన కోడ్?.. లెక్కల్లో బయటపడ్డ షాకింగ్ సంకేతాలు!

- మహా పిరమిడ్‌లో ఖగోళ గణిత సంకేతాలున్నాయన్న కొత్త సిద్ధాంతం
- లెవీ లెక్కల్లో 27.5, 70 వంటి సంఖ్యలు గుర్తింపు
- చంద్రుడు, సిరియస్ చక్రాలతో వాటికి సంబంధం ఉందని వాదన
- పలు గ్రహాల కదలికలతోనూ కొలతలకు పోలికలు ఉన్నట్లు వెల్లడి
- పిరమిడ్ గణిత కోడ్ అన్న వాదనకు ప్రస్తుతానికి లేని ఆధారాలు



ఈజిప్టులోని గిజా మహా పిరమిడ్ మరోసారి చర్చలోకి వచ్చింది. 4,500 ఏళ్ల నాటి ఈ అద్భుత నిర్మాణంలో చంద్రుడు, నక్షత్రాలు, గ్రహాలకు సంబంధించిన గణిత సంకేతాలు దాగి ఉండొచ్చని ఓ కొత్త సిద్ధాంతం చెబుతోంది. స్వతంత్ర పరిశోధకుడు సెఫీ లెవీ ఈ వాదనను తెరపైకి తెచ్చారు. పిరమిడ్ ఎత్తు, పునాది, వాలుదిశల కొలతలను ప్రాచీన ఈజిప్టు గణిత పద్ధతులకు సంబంధించిన భిన్నాలతో లెవీ విశ్లేషించారు. కొన్ని లెక్కల్లో వచ్చిన సంఖ్యలు ఖగోళ చక్రాలకు దగ్గరగా ఉన్నాయని ఆయన చెబుతున్నారు.

**చంద్రుడితో 27.5కి సంబంధం?**

ఓ లెక్కలో 27.5 అనే సంఖ్య వచ్చిందని లెవీ తెలిపారు. ఇది చంద్రుడు భూమికి అత్యంత దగ్గరగా వచ్చే వరుస కక్ష్య బిందువుల మధ్య సగటు 27.55 రోజుల వ్యవధికి దగ్గరగా ఉందని ఆయన అంటున్నారు. మరో లెక్కలో 70 అనే సంఖ్య వచ్చింది. సూర్యకాంతి కారణంగా సిరియస్ నక్షత్రం కనిపించని దాదాపు 70 రోజుల వ్యవధితో దీనికి సంబంధం ఉండొచ్చని చెబుతున్నారు.

**గ్రహాల కదలికలపైనా లెక్కలు**

గురు, శని, శుక్రుడు, అంగారక గ్రహాల కదలికలతోనూ కొన్ని లెక్కలు సరిపోతున్నాయని లెవీ వాదిస్తున్నారు. పై విలువలు, గోల్డెన్ రేషియో వంటి గణిత స్థిరాంకాలతోనూ పిరమిడ్ కొలతలకు సంబంధం ఉందని ఆయన పేర్కొన్నారు.

**కంప్యూటర్ పరీక్ష ఏం చెప్పింది?**

ఈ నమూనాలు యాదృచ్ఛికంగా ఏర్పడ్డాయా, కావాలనే రూపొందించారా అన్నది పరిశీలించేందుకు 1 లక్ష కంప్యూటర్ నమూనాలను రూపొందించారు. వాటిలో 2.4 శాతం నమూనాల్లో ఇలాంటి పోలికలు కనిపించాయని లెవీ తెలిపారు. ఇది పిరమిడ్ కొలతలు ఉద్దేశపూర్వకంగా రూపొందించి ఉండొచ్చన్న వాదనకు బలం ఇస్తుందని ఆయన అభిప్రాయం. అయితే ఈ పరిశోధనకు ఇంకా శాస్త్రీయ సమీక్ష జరగలేదు. ప్రధానంగా, ఈజిప్టు పురావస్తు నిపుణులు ఈ వాదనను అంగీకరించలేదు. పిరమిడ్‌ను గణిత, ఖగోళ సంకేతాల కోసం నిర్మించారనే స్వతంత్ర ఆధారాలు కూడా ఇప్పటివరకు లేవు. ఫారో ఖుఫు పాలనలో నిర్మించిన మహా పిరమిడ్‌ను సాధారణంగా ఆయన సమాధి సముదాయంలో భాగంగా భావిస్తారు. కానీ లెవీ మాత్రం ఇది ప్రాచీన జ్ఞానాన్ని శాశ్వతంగా భద్రపరిచే నిర్మాణం అయి ఉండొచ్చని అంటున్నారు. ప్రాచీన ఈజిప్టు సృష్టి పురాణాల్లో చెప్పే బెన్‌బెన్ అనే ఆదిమ కొండతోనూ దీనికి సంబంధం ఉండొచ్చని ప్రతిపాదిస్తున్నారు.

## బుమ్రా వచ్చేశాడు.. సూర్యవంశీకి నెట్స్‌లో చుక్కలు!

- ప్రాక్టీస్‌లో అదరగొట్టిన స్టార్ పేసర్ బుమ్రా
- సూర్యవంశీకి వరుసగా యార్కర్లతో పరీక్ష
- ఓ బంతికి సూర్యవంశీ ఎడ్జ్ ఇచ్చిన వైనం
- సుమారు 45 నిమిషాలు పూర్తి తీవ్రతతో బౌలింగ్ చేసిన బుమ్రా
- గాయం తర్వాత ఫిట్‌గా కనిపించిన స్టార్ పేసర్



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ అదిరిపోయింది. ఆఫ్ఘనిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు ముందు ఢిల్లీలో జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో బుమ్రా అదరగొట్టాడు. నెట్స్ లో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి తన బౌలింగ్‌తో గట్టి పరీక్ష పెట్టాడు. బుమ్రా వేసిన తొలి బంతి యార్కర్. సూర్యవంశీకి కాస్త దూరంగా వెళ్లింది. రెండో బంతికి మంచి లెంగ్త్‌తో బంతిని బయటకు మళ్లించి అతడిని పూర్తిగా బీట్ చేశాడు. మూడో బంతి మరో యార్కర్. ఈసారి సూర్యవంశీ బ్యాట్ దించి బంతిని అడ్డుకున్నాడు. ఆ తర్వాత బుమ్రా వేసిన బంతికి సూర్యవంశీ ఎడ్జ్ ఇచ్చాడు. వికెట్ కీపర్‌కు సులభంగా క్యాచ్ వెళ్లే బంతి కావడంతో బుమ్రా వెంటనే సంబరాలు చేసుకున్నాడు. ఎట్టకేలకు సూర్యవంశీ ఓ ఓవర్‌పిచ్ బంతిని బౌండరీకి తరలించాడు. మొత్తంగా బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కొన్న సమయంలో యువ బ్యాటర్ పెద్దగా దూకుడుగా ఆడలేకపోయాడు. బుమ్రా సుమారు 45 నిమిషాల పాటు పూర్తి తీవ్రతతో బౌలింగ్ చేశాడు. చాలా కాలం తర్వాత నెట్స్‌లోకి వచ్చినా ఫిట్‌నెస్‌పై ఎలాంటి సందేహాలు లేకుండా కనిపించాడు. గాయం నుంచి కోలుకుని జట్టులోకి తిరిగొచ్చిన బుమ్రాకు ఇది తొలి ప్రాక్టీస్ సెషన్. ఐపీఎల్‌లో గతంలో బుమ్రా బౌలింగ్‌లోనే సూర్యవంశీ సిక్సర్ కొట్టాడు. ఈసారి మాత్రం నెట్స్‌లో బుమ్రా పైచేయి సాధించాడు. ఢిల్లీ

Printed, Published & Owned by **Mandalapu Benarji Naddh** and Printed at Raghava Printers, N.T.R. journalist Colony, Near Dakshnya, J.K.C. College Road,GUNTUR,and Published at N.T.R. journalist Colony, Near Dakshnya, J.K.C. College Road,GUNTUR, Editor.: Mandalapu Benarji Naddh

కాకతీయ
ప్రకాశం

## జాతీయ లోక్ అదాలత్‌లో 1568 కేసులు పరిష్కారం

కనిగిరి (కాకతీయ) సెప్టెంబర్ 12 : కనిగిరి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. కనిగిరి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 1568 కేసులు పరిష్కారం అయినట్లు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. రూపశ్రీ తెలిపారు. ఈసందర్భంగా క్రిమినల్ కేసులు 52, సివిల్ కేసులు 12, భరణం కేసులు 1, చెక్ బౌన్స్ కేసులు 3, ఎస్ టి సి 1500 కేసులను ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు. కక్షలు, వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజ మార్గాన్ని అనుసరించాలని రాజీ మార్గమే రాజ మార్గం అని లోక్ అదాలత్ లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే అని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి బి. రూపశ్రీ అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## కొండబోయినపల్లిలో 46వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్



కనిగిరి (కాకతీయ) సెప్టెంబర్ 12 : కనిగిరి నియోజకవర్గ సి ఎస్ పురం మండలం కొండబోయినపల్లి గ్రామంలో శనివారం పామూరు మల్లిఖార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇప్పటివరకు కనిగిరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో 45 ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈక్యాంపులో సుమారు 400 మంది రోగులకు ఉచితంగా ఓపీ పరీక్షలు చేశారు. అలాగే ఉచితంగా బి. పి, (ఆర్ బి ఎస్ ), మరియు ప్రత్యేకంగా పరీక్షలు






నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించిన వైద్యులు డా. పి మల్లిఖార్జునరెడ్డిని గ్రామస్తులు కేతనబోయిన శ్రీనివాస్, బి అది నారాయణ, బి రమణయ్య, బి ఆంజినేయులు, ఆర్ పుల్లయ్య, సుకుమార్, రూబెన్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన



కనిగిరి (కాకతీయ) సెప్టెంబర్ 12 : పేదల ఆకలి తీర్చాలనే సేవా సంకల్పంతో మల్లిఖార్జున రెడ్డి ఆధ్వర్యంలో, నెక్స్ట్ జెన్ రోబోటిక్స్ వారి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న 38 వ అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మంది హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ముఖ్యంగా రోజువారీ కూలీ పనులు చేసుకునే సిమెంట్ వర్కర్స్, నిర్మాణ కార్మికులు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆకలితో వచ్చిన ప్రతి ఒక్కరికీ ఎలాంటి భేదభావం లేకుండా గౌరవంగా అన్నం అందిస్తూ, మానవత్వమే మహోన్నతమైన సేవ అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న మల్లిఖార్జున రెడ్డిని పలువురు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దోహదపడటం ప్రతి ఉపాధ్యాయుడి యొక్క బాధ్యత

### - ఆర్డీవో రామ భూపాల్ రెడ్డి

ధర్మవరం (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దోహదపడడం ప్రతి ఉపాధ్యాయుడు యొక్క అతి ముఖ్యమైన బాధ్యత అని ఆర్డిఓ రామ భూపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో పట్టణంలోని మార్కెట్ వద్ద గల సెంట్రల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. 2025లో ఈ ప్రభుత్వ పాఠశాలలో 11 మంది విద్యార్థులు ఉన్నటువంటి వాటిని 2026 ఆగస్టు నాటికి 55 మంది విద్యార్థులను చేర్చడం పట్ల వారు అభినందించారు. అనంతరం ఎం.ఈ.ఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ ఈ పాఠశాల యొక్క పరిస్థితిని వివరిస్తూ, ప్రస్తుత హెడ్మాస్టర్ నిమ్మల హేమంత్ బాబు 2025 డీఎస్సీలో ప్రథమ పోస్ట్ ఈ పాఠశాలకే వేయించుకున్నారని, పట్టుదలతో పాఠశాల సంఖ్యను పెంచడంలో తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు ఎంతగానో సహకరించడంతో నేడు 55 మంది విద్యార్థులను చేర్చుకోవడం జరిగిందని వారు స్పష్టం చేశారు. అకుంఠిచ్చిత దీక్షతో, పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రతి ఉపాధ్యాయుడు ఇటువంటి కార్యక్రమాన్ని చేస్తే, రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య పెంచడంతోపాటు నాణ్యమైన విద్య కూడా లభిస్తుంది అని వారు



తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా, వాటిని అడ్డుకొని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దోహదపడుతున్నాడని వారు తెలిపారు. అనంతరం ఆర్డిఓ హెడ్మాస్టర్ నిమ్మల హేమంత్ బాబు చేస్తున్న కృషికి వారు ప్రత్యేకంగా అభినందిస్తూ, ఘనంగా సన్మానించారు. ఇటువంటి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలకు ఎంతో అవసరమని వారు వెల్లడించారు. ఈ పాఠశాలకు ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తెస్తే, జిల్లా కలెక్టర్ ద్వారా సమస్యలను పరిష్కరిస్తారని వారు హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఇటువంటి పాఠశాలను ఎం.ఈ.ఓ లు అయినా రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ గుర్తించి మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించడం గర్వించదగ్గ విషయమని తెలుపుతూ ఎంఈఓ లను ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా ఈ పాఠశాల విద్యార్థులకు కరాటే మాస్టర్ శిరిపి వెంకటేశులు ఉచితంగా కరాటే నేర్పడం పట్ల ప్రత్యేక అభినందనలు ఆర్డిఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నళిని, అహిష, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 2.38 కోట్లతో నిర్మిస్తున్న పెళ్లూరు - వాసేపల్లిపాడు రోడ్డుకు శంకుస్థాపన

### - శంకుస్థాపన చేసిన రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ అండ్ జోనల్ కో-ఆర్డినేటర్ దామచర్ల సత్య





ఒంగోలు, (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 12: ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం టంగుటూరు మండలంలోని వాసేపల్లిపాడు గ్రామంలో రూ. 2.38 కోట్లతో నిర్మిస్తున్న పెళ్లూరు - వాసేపల్లిపాడు రోడ్డుకు రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ అండ్ జోనల్ కో-ఆర్డినేటర్ దామచర్ల సత్య శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. కొంత ఆలస్యమైనప్పటికీ ఈ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

### టీడీపీ-జనసేన-బీజేపీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలి

ఒంగోలు, (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 12: ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పార్టీలైన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఒంగోలు పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఒంగోలు రాంనగర్ రెండవ లైన్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కూటమి పార్టీల అధిష్టానం ఇచ్చిన దిశానిర్దేశాల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకోసం మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని, ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో సంసిద్ధం కావాలని, గ్రామస్థాయి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కూటమి పార్టీల మధ్య పరస్పర సమన్వయం, సహకారంతో పనిచేస్తూ ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గ స్థాయిలో ఎన్నికల వ్యూహాన్ని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి ప్రజల మద్దతును కూడగట్టాలని నాయకులు దిశానిర్దేశం చేశారు. మూడు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించే విధంగా ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో కార్యాచరణను ప్రారంభించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గం



శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ప్రకాశం జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, మార్కాపురం జిల్లా బిజెపి అధ్యక్షులు పివి కృష్ణారావు, జనసేన ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు పెద్దపూడి విజయకుమార్, రాయపాటి అరుణ, వరికుటి నాగరాజు పాల్గొన్నారు.

## దివ్యాంగుడి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ దరఖాస్తు ఫారాలను స్వీకరించిన టిడిపి నాయకులు

పెనుకొండ కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 12: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన కొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా పెనుకొండ పట్టణంలోని 5వ వార్డు బోయపేట



కాలనీలో నడవలేని స్థితిలో బెడ్ పేషెంట్ గా ఉన్న దివ్యాంగుడు బోయ నరేష్ ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ దరఖాస్తు ఫారాన్ని స్వీకరించారు.రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ సూచనల మేరకు పట్టణ కన్వీనర్ శ్రీరాములు, స్థానిక వార్డు నాయకులు బిఎస్ రాము,ఎస్ రాము కలిసి నరేష్ యొక్క దరఖాస్తు ఫారాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా రామాంజనేయులు, పులుగూర శ్రీనివాసులు,షమూయిల్, బోయ సోముశేఖర్,సలీం బాషా,బోయ పోతన్న,అంద్రూస్ తదితరులు పాల్గొన్నారు.దివ్యాంగులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని నాయకులు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పెన్షన్ దరఖాస్తు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

### - గుండుమల పీహెచ్‌సీలో 80 మంది గర్భిణీలకు ఉచిత భోజనం

గుడిబండ/మడకశిర ( కాకతీయ ప్రతినిధి ) మడకశిర: మహిళల ఆరోగ్యం, ముఖ్యంగా గర్భిణీలు మరియు శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉద్దేశంతో మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గుండుమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ఉచిత భోజనం అందించారు. గుండుమల పీహెచ్‌సీకి సుమారు 80 మంది గర్భిణీలు ఆరోగ్య



పరీక్షల నిమిత్తం వచ్చారు. ఆరోగ్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో వారికి ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు. తల్లి, బిడ్డల ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో ముఖ్యమని, ఆసుపత్రికి వచ్చిన ఏ గర్భిణీ కూడా ఆకలితో తిరిగి వెళ్లకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

గుడిబండ/మడకశిర, (కాకతీయ ప్రతినిధి): రాయలసీమ జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను మడకశిరలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.

శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వై.సి. గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద కేక్ కట్ చేసి మిథున్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి



నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్‌రెడ్డి, మండల అధ్యక్షులు కల్లుమరి శ్రీరాములు, పట్టణ అధ్యక్షులు ఓంకుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నగేష్, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వసీంబేగ్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు చిరంజీవి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు శేషాద్రి, నియోజకవర్గ బూత్ మేనేజర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణ ప్రచార విభాగం కార్యదర్శి రఘునందన్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధను, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఎస్.బాబు, పట్టణ వికలాంగుల విభాగం అధ్యక్షులు జబీవుల్లా, పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరిష్, పట్టణ కార్యదర్శి సురంగాల నాగరాజు, పంచాయతీరాజ్ విభాగం మండల కార్యదర్శి నరేష్‌రెడ్డి, పంచాయతీ రైతు విభాగం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, పంచాయతీ అధ్యక్షులు వై.సి. బాలకృష్ణారెడ్డి, చాంద్‌బాషా, కిషోర్, నరసింహమూర్తి, బీఎల్ఏలు రాజారెడ్డి, నందిరెడ్డి, కృష్ణగౌడ్ తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## విజన్ లో మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలు

యాడికి,(కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 11: యాడికి మండల కేంద్రంలోని విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యా ర్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలను శుక్రవారం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌కు బదులుగా మట్టి గణప తుల ప్రాధాన్యతను తెలియజే సేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలిపారు.. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భం గా విశ్వనాథ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మక తను పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహ న కల్పించడమే పోటీల లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజిం చి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు,విద్యార్థు లు పాల్గొన్నారు.

## ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి



ఒంగోలు, (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 12: ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులను మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. శనివారం తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో కొండపి నియోజకవర్గ జలవనరులు, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగమేశ్వర ప్రాజెక్టు టెండర్ల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు, టెండర్లు పూర్తి అయ్యాయని అధికారులు మంత్రికి తెలిపారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఎల్ నినో నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలోని చెరువులన్నీ నింపి ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

## వినాయకుని మండపాల ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి

### - ఎస్సై పవన్ కుమార్

మాచవరం(కాకతీయ) సెప్టెంబర్12: మాచవరం మండలంలో వివిధ గ్రామాల్లో వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఆయా గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వినాయకుని మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని మాచవరం ఎస్ఐ పవన్ కుమార్ శనివారం తెలిపారు. దీనిపై జిల్లా అడిషనల్ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అలాగే గణనాథుని ఊరేగింపు సమయంలో డి జే లు వినియోగం నిషేధం అన్నారు. నిబంధనలు అధిక్రమించి డీజే లు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే దరఖాస్తు చేసుకున్న ప్రాంతాల్లో మాత్రమే వినాయకుని మండపాలు ఏర్పాటు చేయాలని తప్పనిసరిగా మండపాల వద్ద సెక్యూరిటీ కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు అలాగే నిమజ్జనాలు ఏ ప్రాంతంలో చేస్తారో ముందుగానే పోలీసులకు సమాచార ఇవ్వాలని దాన్నిబట్టి పోలీసు బందోబస్తు నిర్వహిస్తామన్నారు ప్రజలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై పవన్ కుమార్ కోరారు. అలాగే ఊరేగింపు సమయంలో అల్లర్లు గొడవలు సృష్టించిన బైండెవరు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఆయుష్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

### - శ్రీ రణం గోపాలకృష్ణ
### డాక్టర్ ఎం శేఖర్ రాజు డాక్టర్ ఆర్ శ్రీనివాస్



రాజుపాలెం (కాకతీయ): పల్నాడు జిల్లా కారంపుడి కొత్త హెల్త్ సబ్ సెంటర్ నందు పై అధికారుల శ్రీ రోణంకి గోపాలకృష్ణ డైరెక్టర్ ఆయుష్ శాఖ, శ్రీ డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి పిల్లలు సీజనల్ వ్యాధుల, నీరసం నుంచి తప్పించుకోవడానికి ప్రతిరోజూ 2-3లీటర్ల నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలి. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత తెలియపరచి వారందరికీ వైద్య శిబిరం నిర్వహించే మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య



అతిథులుగా డాక్టర్ రమ్య డాక్టర్ మౌనిక పాల్గొని ఆయుష్ పందులను పంపిణీ చేయడం జరిగింది. హెచ్ ఎస్ మస్తాన్వలి, మలేరియా లాలూ నాయక్. ఎం ఎల్ హెచ్ పీ శివ, రాజేశ్వరి .రాజేశ్వరి ఏఎన్ఎం ఆశలు వేములమ్మ , ఏసమ్మ కాంపౌండర్ లక్ష్మీనారాయణ గ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారు.


## ఆశ కార్యకర్త ఉద్యోగమునకు దరఖాస్తు చేసుకోండి

ధర్మవరం (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 12
పట్టణంలోని శివానగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గల కేశవ నగర్ లో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త ఉద్యోగం పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్వో భాగ్యలక్ష్మి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వయస్సు 25 సంవత్సరాల నుండి 46 సంవత్సరాల లోపు ఉండాలని, పదవ తరగతి పూర్తి చేసి, సర్వీస్ ఉన్నవారికి మంచి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. సెప్టెంబర్ 19వ తేదీలోగా శివానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి అయిన డాక్టర్. గౌతమీకు అందజేయాలని తెలిపారు.

## తుంపర్తి కాలనీకి ప్రత్యేక వార్డు హోదా కల్పించాలి

### ఆర్ ఎస్ పి పార్టీ రాష్ట్ర నాయకులు మంజుల నరేంద్ర, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్

ధర్మవరం (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) : తుంపర్తి కాలనీకి ప్రత్యేక వార్డు హోదా కల్పించాలని, ఇందుకు డెలిమిటేషన్లో విలీనం చేయాలని, ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆర్.ఎస్.పి పార్టీ రాష్ట్ర నాయకులు మంజుల నరేంద్ర, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, ఆర్ఎస్పీ రాష్ట్ర నాయకులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ సుమారు 1,500 పేద కుటుంబాలు నివసిస్తున్న తుంపర్తి కాలనీ అటు పంచాయతీకి, ఇటు మున్సిపాలిటీకి చెందకుండా ప్రజలు ఎటూ కాని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. జీవోలు, నిబంధనల పేరుతో అధికారులు కాలనీ విలీనాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వం చట్టపరమైన



అధికారాలను వినియోగించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే కాలనీలో తాగునీరు, రహదారులు, వీధిలైట్లు, రేషన్, ప్రాథమిక పాఠశాల వంటి కనీస సౌకర్యాలు లేక వేలాది మంది పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న సమస్యలకు సోషల్ మీడియాలో స్పందించే మంత్రి, వేలాది మంది పేదల సమస్యపై ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు. ప్రజల అభ్యంతరాలను విస్మరించి ఏకపక్షంగా డెలిమిటేషన్ చేపడితే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. అవసరమైతే దశలవారీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘాల శీను, నారాయణస్వామి, కనుమ దామోదర్, బీఎస్పీ--ఆర్ఎస్పీ ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలి

### - మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపు






ధర్మవరం (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 12
అవినీతి, అక్రమాలే పరమావధిగా చేసుకుంటూ పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన రాక్షస కూటమి ప్రభుత్వాన్ని తక్షణమే గద్దె దించాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. అందుకు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే నాంది కావాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఆయన మార్గదర్శనం చేశారు. శనివారం ధర్మవరం పట్టణంలోని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితో పాటు నియోజకవర్గ పరిశీలకుడు నార్పల సత్యనారాయణరెడ్డి, పార్టీకి చెందిన వివిధ కమిటీల నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు మరియు వేలాదిగా కార్యకర్తలు హాజరయ్యారు.



**ప్రజాస్వామ్యబద్ధంగా అభ్యర్థుల ఎంపిక:**
ఈ సమావేశంలో కేతిరెడ్డి మాట్లాడుతూ.. తన రాజకీయ జీవితంలో ఇప్పటివరకు నాలుగు పర్యాయాలు స్థానిక సంస్థల ఎన్నికలను చూశానని తెలిపారు. ఈసారి నాయకులకు, కార్యకర్తలకు పూర్తి స్వేచ్ఛనిచ్చి, ప్రజలకు నచ్చిన నాయకుడిని తమ అభ్యర్థిగా వాళ్లే ఎంపిక చేసుకుని రావాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలంటే కేవలం ఏదో షో చేయడం కాదని, ప్రజలకు మంచి చేసేందుకు అవి ప్రతి ఒక్కరి బాధ్యతను రెట్టింపు చేస్తాయని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో విజయ శంఖారావం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ధర్మవరం పట్టణంలోని 48 వార్డులలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయఢంకా మోగించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని 110 క్లస్టర్లలో నాయకులు నూతన కమిటీ సభ్యులతో సమగ్రంగా సమావేశాలు జరిపి, పట్టింపులకు, భేషజాలకు పోకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు, కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొందని కేతిరెడ్డి దుయ్యబట్టారు. ఒకవైపు సంక్షేమం లేక, మరోవైపు అభివృద్ధి శూన్యమైందని మండిపడ్డారు. ఉన్నదల్లా కేవలం అవినీతి, కూటమి నాయకులు దోచుకోవడం, దాచుకోవడమేనని ధ్వజమెత్తారు. అవినీతి వైఫల్యాలను, అక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ శ్రేణులపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ధర్మవరం పట్టణంలో అత్యధిక సంఖ్యలో ఉన్న చేనేత కార్మికులకు చెల్లించాల్సిన 'నేతన్న నేస్తం' పథకాన్ని రెండేళ్ల పాటు నిలిపివేసి, ఎన్నికల స్టంట్‌లో భాగంగా ఈ ఏడాది ఏదో తూతూమంత్రంగా అమలు చేశారని విమర్శించారు. తీరా అర్హులైన చేనేతలకు అందించిన నిధులు అందకుండా "నీకు సగం - నాకు సగం" అంటూ కూటమి కార్యకర్తలు దోచుకుని తింటూ అనర్హులకు కట్టబెట్టారని ఆరోపించారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మూడేళ్ల నేతన్న సేవ నిధులను వెంటనే విడుదల చేసి, అనర్హులకు నిధులు కట్టబెట్టిన కూటమి నాయకులు, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సవాల్ విసిరారు. ఆ పనిచేస్తేనే వైఎస్సార్‌సీపీ తరపున స్థానిక సంస్థల్లో పోటీకి నిలబెడతామని, లేకపోతే ప్రభుత్వానికి సవాల్ స్వీకరించే దమ్ముందా అని నిలదీశారు. నీటి యాజమాన్యంలో తీవ్ర నిర్లక్ష్యం ఎలినో ప్రభావం వస్తుందని శాస్త్రవేత్తలు ముందస్తుగా హెచ్చరించినప్పటికీ, దార్శనికత లేని పాలకులు కనీసం గత ఏడాది పూర్తిగా మెండుగా వర్షాలు ఉన్నప్పటికీ పీ.బీ.ఆర్ కుడి కాలువ ద్వారా నీటిని వదలకుండా నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల ఈ ఏడాది నియోజకవర్గంలో భూగర్భ జలాలు అడుగుంటి పోయి, నియోజకవర్గం ఎడారిని తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, కూటమి నాయకుల వేధింపులు మరియు 'రెడ్ బుక్' బెదిరింపులకు రెట్టింపుగా జవాబిస్తామని ఆయన కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ ఇంచార్జ్ లు, పట్టణ మాజీ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి జెండా ఎగుర వేద్దాం

ధర్మవరం (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 12
ధర్మవరం పట్టణంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి జెండాను ఎగురవేయాలని టిడిపి



నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 10వ క్లస్టర్ సమావేశంలో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం. కాటామయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిసె. సుధాకర్ ఎర్రగుంట టిడిపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో, నారా లోకేష్



ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో టిడిపి విజయడంకా మోగించాలని పిలుపునిచ్చారు. ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్త ప్రతి వార్డులలో కష్టపడి బాధ్యతగా పనిచేసి టిడిపి జెండాను ఎగురవేయాలని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని వారు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. పట్టణంలోని వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేసే వారి పేర్లను పరిటాల శ్రీరామ్ ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి పురుషోత్తం గౌడ్ భీమనేని ప్రసాద్ నాయుడు తో పాటు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవలు చేయటములోనే నిజమైన సంతృప్తి ఉంది

### - శ్రీ సత్యసాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్

ధర్మవరం (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) : ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సేవలు చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మంది రోగులకు, సహాయకులకు, అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్స్ లను, స్వీట్ లను ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిస్టర్ల చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ నామ ప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పుట్టపర్తి సాయిబాబా ఆశీస్సులతో, దాతల సహాయ సహకారములతో పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవ సమితి గాంధీ నగర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. నేటి ఈ సేవా కార్యక్రమానికి సేవాదాతగా కీర్తిశేషులు ఎర్రమల కృష్ణమూర్తి, వారి కుమారుడు చెన్నప్ప దాతలుగా నిర్వహించినందుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డిపేంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి చేస్తున్నటువంటి ఇటువంటి సేవా కార్యక్రమాల పట్ల వారు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు వరంలాగా మారాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## సద్గురు గిరప్ప స్వాముల వారి 28వ పుణ్యారాధన వేడుకలు

ధర్మవరం (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 12
పట్టణంలోని బత్తలపల్లి రోడ్, గాంధీనగర్ లో గల శ్రీ బ్రహ్మానంద ధ్యాన మందిరం నందు సద్గురు శ్రీ గిరప్ప స్వాముల వారి 28వ పుణ్యారాధన వేడుకలను నిర్వహిస్తున్నట్లు భక్త బృందం నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పుణ్యారాధన కార్యక్రమం సెప్టెంబర్ 17వ తేదీ గురువారం ఉదయం 5:30 నిముషాల నుండి రాత్రి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పుణ్యారాధన వేడుకల్లో పతాక ఆవిష్కరణ, కలస స్థాపన, సామూహిక గీతా పారాయణం, గురుపూజా కార్యక్రమాలు, భాగవత భగవద్గీత ప్రవచనములు నిర్వహిస్తామని తెలిపారు. తదుపరి పట్టణములోని రామ్ నగర్ కోదండ రామస్వామి భజన బృందం తాడిపత్రి అభయ ఆంజనేయస్వామి భజన బృందం వారిచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల సమస్యల పక్కనపెట్టి రాజకీయ ప్రదర్శన ఎందుకు

### ఒక పక్క అసెంబ్లీ సమావేశాలు.. మరో పక్క మాక్ అసెంబ్లీ!

### ప్రజల సమస్యలు పక్కనపెట్టి రాజకీయ ప్రదర్శనలెందుకు?

**- ఆబాద్ పార్టీ అధ్యక్షుడు హాసన్**

హైదరాబాద్(కాకతీయ)సెప్టెంబర్ 12 :
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే భారత రాష్ట్ర సమితి తెలంగాణ భవన్‌లో మాక్ అసెంబ్లీ పేరిట సమావేశాలు నిర్వహించడంపై ఆబాద్ పార్టీ అధ్యక్షుడు హాసన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల సమస్యలపై చర్చించాల్సిన సమయంలో రాజకీయ ప్రదర్శనలు నిర్వహించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు.ఒక పక్క రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే, మరో పక్క మాక్ అసెంబ్లీ పేరుతో ప్రత్యామ్నాయ సభ నిర్వహించడం ఎందుకు? ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నుకున్న నాయకులు అసెంబ్లీలో ప్రజల గొంతుకగా నిలబడాలి. అంతేకానీ, సభల పేరుతో రాజకీయ పోటీలు నిర్వహించడం వల్ల ప్రజలకు ప్రయోజనం ఏమిటి? అని హాసన్ ప్రశ్నించారు.హాసన్ మాట్లాడుతూ..మాక్ అసెంబ్లీలు కాదు.. ప్రజా సమస్యలపై చర్చ కావాలని తెలంగాణ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని . రైతులు వర్ష భావం భూముల సమస్యలు, యువత నిరుద్యోగం, విద్యార్థులు విద్యా సమస్యలు, సామాన్యులు వైద్యం మరియు ధరల పెరుగుదలతో సతమతమవుతున్నారు. ఇలాంటి సమయంలో మాక్ అసెంబ్లీలు నిర్వహించడం కంటే, అసెంబ్లీలోనే ప్రజా సమస్యలపై బలమైన చర్చ జరగాలి" అన్నారు.ప్రజాస్వామ్యం అంటే కేవలం సభలు నిర్వహించడం కాదు.. ప్రజల సమస్యలకు పరిష్కారాలు చూపించడం. అసెంబ్లీకి ప్రత్యామ్నాయంగా మాక్ అసెంబ్లీలు నిర్వహించడం ద్వారా ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించకూడదు అని ఆయన పేర్కొన్నారు.అధికార పక్షం, ప్రతిపక్షం ప్రజలకు జవాబుదారీగా ఉండాలినీఅధికార పక్షం ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ప్రతిపక్షం కూడా ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించాలి. సభా సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల సమస్యలపై చర్చించాలి. పరస్పర విమర్శలు, రాజకీయ ప్రదర్శనలతో ప్రజలకు ఎలాంటి మేలు జరగదు అని హాసన్ అన్నారు.



తెలంగాణ ప్రజలకు కావాల్సింది మాక్ అసెంబ్లీలు కాదు.. నిజమైన ప్రజా పాలన. రాజకీయ ప్రదర్శనలకు స్వస్తి పలికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికార పక్షం, ప్రతిపక్షం కలిసి పనిచేయాలని ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని ఆబాద్ పార్టీ అధ్యక్షుడు హాసన్ సూచించారు.

## నందలూరు పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీమీటింగ్

నందలూరు (కాకతీయ ప్రతినిధి )సెప్టెంబర్ 12: కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నందలూరు ఎస్ ఐ మల్లికార్జున్ రెడ్డి శనివారం రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా నందలూరు మండల పరిధిలోని వినాయక చవితి కమిటిదారులతో పీస్ (గ్రామఖవ) కమిటీ మీటింగ్ ని ఏర్పాటు చేసి పండుగను మతసామరస్యం గా జరుపుకోవాలని, వినాయక మండపాలలో విద్యుత్ పరికరాలతోఅప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనంసందర్భాలలో అప్రమత్తతో ఉండాలని పలు సూచనలు చేశారు.



## నేడు మట్టి గణపతి బొమ్మలు పంపిణీ

రాజంపేట(కాకతీయ ప్రతినిధి )సెప్టెంబరు 12 : వినాయక చవితి పర్వదినం నేపథ్యంలో పట్టణ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన గల సాయిబాబా గుడి, మన్నూరు ఐరావత నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ గోదా మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాలలో ఆదివారం ఉదయం 10 గంటలకు మట్టి గణపతి బొమ్మలను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు కార్యక్రమ నిర్వాహకులు సుంకర సుబ్బరాయుడు వారి కుటుంబ సభ్యులు, తెలుగు ఉపాధ్యాయులు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, హైమావతి దంపతులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడుటే ధ్యేయంగా... మట్టి గణపతులే మహాగణపతులను చాటుతూ గత కొన్నేళ్లుగా తాము మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంచుతున్నామని వారు చెప్పారు. కావున భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 6622 కేసుల పరిష్కారం

### - 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. ప్రవీణ్ కుమార్

రాజంపేట (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 12: శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 6622 కేసులు పరిస్కరించినట్లు 3 అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.ప్రవీణ్ కుమార్ తెలిపారు, స్థానిక కోర్టు సముదాయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ లో 3 బెంచీలు ఏర్పాటు చేసి 6622 కేసులు పరిష్కరించి కక్షిదారులకు 63 లక్షల 59 వేల 499 రూపాయలు బాధితులకు చేరే విధంగా తగు రాజీ పత్రాలను జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి 2023 ఫిబ్రవరిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన రామమోహన్ రెడ్డి భార్య గంగాదేవి వేసిన కేసును పరిష్కరించి ఆమెకు, ఆమె ముగ్గురు పిల్లలకు 16 లక్షల 50వేల రూపాయలకు రాజీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎన్.లావణ్య, జూనియర్ సివిల్ జడ్జి పి.రాజన్ ఉదయ్ ప్రకాష్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పి.వరప్రసాద్, బార్ అధ్యక్షులు కే.కృష్ణ కుమార్, ఏ పి పి టి.రామకృష్ణ, ఏ జి పి ఛాయాదేవి, సీనియర్ న్యాయవాదులు జి.రామచంద్ర, పి ఎన్. శ్రీనివాసులు, వి వి రమణ, వల్లభ రావు, ఎన్.చంద్రశేఖర్, శోభారాణి, జి.సురేంద్ర, బెంచ్ మెంబెర్స్, పోలీసులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. రైల్వే కోడూరు బార్ అధ్యక్షులు వెంకట రామ రాజు కక్షిదారులకు భోజనం ఏర్పాటు చేశారు.




## భక్తితో పాటు బాధ్యతనూ స్వీకరించాలి

### - వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడం నారా లోకేష్ గొప్ప మనసుకు నిదర్శనం: తరిగోపుల లక్ష్మీనారాయణ



రాజంపేట (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 12: వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని టిడిపి పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు తెరిగోపుల లక్ష్మీనారాయణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందివ్వడం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గొప్ప మనసుకు నిదర్శనమని కొనియాడారు. వినాయక చవితి పండుగను జరుపుకునే ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ప్రోత్సహించి పీఓపీ, ప్లాస్టిక్, థర్మోకోల్‌కు దూరంగా ఉండాలని, సహజ రంగులు, పదార్థాలతో అలంకరణ చేయాలని కోరారు. విగ్రహ నిమజ్జనాలను నదులు, చెరువుల్లో కాకుండా నిర్దేశిత ప్రాంతాలు లేదా కృత్రిమ నిమజ్జన కొలనుల్లోనే నిర్వహించాలని సూచించారు. పూజా సామగ్రిని నీటిలో వేయకుండా వేరు చేసి, చిన్న మట్టి విగ్రహాలను ఇళ్ల వద్దే నిమజ్జనం చేసి పర్యావరణాన్ని కాపాడాలని లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన అందరికీ ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఇండోర్ స్టేడియంకుస్థలపరిశీలన చేసిన ఎంపీపీ మేడ భాస్కర్ రెడ్డి



నందలూరు( కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 12: మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల అరవపల్లె జిల్లా పరిషత్ క్రీడా మైదానం నందు క్రీడాభిమానుల కోరిక మేరకు ఎంపీ రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథ్ రెడ్డికి శుక్రవారం క్రీడాకారులు వినతిపత్రంఅందజేశారు.అందుకుస్పందించిన ఎంపీ ఆదేశాల మేరకు ఎంపీపీ మేడ భాస్కర్.రెడ్డిఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు. క్రీడా మైదానం నందు ప్రహరీ గోడ నిర్మాణం, బాలికలకు వాష్ రూమ్ , డ్రెస్సింగ్ రూమ్ ఏర్పాటు కొరకు ఎంపీపీ భాస్కర్ రెడ్డి స్థల పరిశీలన చేశారు చేశారుఈకార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ ఖలీముల్లా ఖాన్. వైసీపీ మహిళా మండల అధ్యక్షురాలు పల్లెమాధవి,క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా బయనబోయినభాస్కర్ యాదవ్



నందలూరు( కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 12: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా నందలూరు మండలానికి చెందిన బయనబోయిన భాస్కర్ యాదవ్ నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీకి సిఫార్సు చేసిన అన్నమయ్య జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటిఅమర్‌నాథ్‌రెడ్డికి,రాజ్యసభసభ్యులు మేడ రఘునాథ్‌రెడ్డికి, పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని భాస్కర్ యాదవ్ పేర్కొన్నారు. తనపై నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. పార్టీని నమ్ముకుని కష్టపడుతున్న వారికి సముచిత స్థానం లభిస్తుందనడానికి తన నియామకమే నిదర్శనమని తెలిపారు. రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను, నాయకుడిని నిశితంగా గమనిస్తున్నారని, కష్టపడే వారికి తప్పకుండా తగిన గుర్తింపు, న్యాయం లభిస్తుందని భాస్కర్ యాదవ్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# అన్ని దానముల కన్నా అన్నదానం మిన్న

### కాకతీయ అన్నదాన సేవా సమాజం అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ





రాజంపేట (కాకతీయ ప్రతినిధి)సెప్టెంబర్ 12: పెంచలకోన లోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం దర్శనానికి వచ్చిన భక్తులకు కాకతీయ అన్నదాన సేవా సమాజం ఆధ్వర్యంలో రాజంపేట కు చెందిన దగ్గుపాటి రవికుమార్ కుటుంబ సభ్యులు సహకారం తో శనివారం చక్కటి రుచికర మైన భోజనం తో కూడిన అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా కాకతీయ అన్నదాన సేవా సమాజం అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో అన్నదానం నిర్వహించడం, భక్తులు విరివిరిగా అన్నసంతర్పణకు సహకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు సుదూర ప్రాంతాల నుంచి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రుచికరమైన అన్న ప్రసాదం అందించడంలో ఎంతో తృప్తి ఉందని తెలిపారు. అన్న ప్రసాదలకు సహకరించిన దాతలపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి కరుణాకటాక్షాలు ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షుడు పువ్వాడ రామ సుబ్బయ్య నాయుడు, కొల్లపనేని శివాజీ,సెక్రెటరీ కిలారి శ్రీనివాసులు నాయుడు,ఉప కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి వేణుగోపాల్ నాయుడు,కార్యవర్గ సభ్యులు సుధాకర్ నాయుడు,సింగన నారాయణ నాయుడు, పెనిగలపాటి చంద్ర నాయుడు, రావూరి శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు టీ.డి. జనార్ధన్‌తో డాక్టర్ నవీన్ కుమార్ భేటీ..!



రాజంపేట (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 12: రాజంపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలుగుదేశం పార్టీకి గత 20 సంవత్సరాలుగా సేవలందిస్తూ, పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు టీ.డి. జనార్ధన్‌తో రాజకీయంగా సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్న డాక్టర్ నవీన్ కుమార్ ఆయనను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాజంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్మన్ పదవికి పోటీ చేసే అవకాశం తనకు కల్పించాలని డాక్టర్ నవీన్ కుమార్ కోరినట్లు తెలిపారు. టీ.డి. జనార్ధన్‌తో తనకున్న సన్నిహిత సంబంధాల నేపథ్యంలో తన అభ్యర్థిత్వంపై సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ నవీన్ కుమార్ వెల్లడించారు. అదేవిధంగా రాజంపేట పరిసర ప్రాంతాల్లో రైతులకు ఎదురవుతున్న సమస్యలను కూడా ఆయన జనార్ధన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా అర్హులైన రైతులకు కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా రుణాలు సక్రమంగా అందడం లేదని వివరించారు. చిన్నకారు, సన్నకారు రైతులకు కో-ఆపరేటివ్ రుణాల ద్వారా సబ్సిడీ రుణాలు అందుబాటులోకి వస్తే, వారు తమ భూములను అభివృద్ధి చేసుకోవడంతో పాటు వ్యవసాయ అనుబంధంగా పాడి పరిశ్రమ, ఇతర గ్రామీణ ఉపాధి అవకాశాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజంపేట ప్రాంత రైతుల ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వారికి సబ్సిడీ రుణాలు అందేలా సహకరించాలని టీ.డి. జనార్ధన్‌ను డాక్టర్ నవీన్ కుమార్ కోరారు.

## అగ్నిప్రమాదబాధితులను పరామర్శించినతాసిల్దార్ ఎం.సుజాత

నందలూరు( కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 12: నందలూరు మండలం నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల అరవపల్లి రైల్వే గేట్ సమీపంలో ఉన్న జయలక్ష్మి ఫ్యాన్సీ. అండ్ ఎలక్ట్రిక్ దుకాణం శుక్రవారం షార్ట్ సర్క్యూట్ కారణంగాభారీఅగ్నిప్రమాదం సంభవించింది



తెల్లవారుజామున 4:15 నిమిషాల నుండి 10 గంటల వరకు మంటలుచెలరేగుతూనే ఉన్నాయి, మంటల ను గమనించిన స్థానికులు అప్రమత్తమై నివాసాల నుండి బయటికి వచ్చి సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నారు. ఎలాంటి ప్రాణనష్టంజరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ పూర్తిగాదగ్ధంఅయిపోయింది. ఈప్రమాదంలో భారీనష్టంసంభవించినట్లు యజమానులు తెలిపారు. మంటల్లో కాలిపోతున్న దృశ్యం చూసి యజమానులు బాధతోసొమ్మసిల్లిపోయారు. శుక్రవారం రాత్రి సంఘటన స్థలానికి చేరుకున్న తాసిల్దార్ ఎం సుజాత, ఆర్ ఐ సుశీల్ కుమార్, వీఆర్వో నవీన్, బాధిత కుటుంబానికి పరామర్శించిప్రభుత్వం ద్వారా రావలసిన సహాయంఅందజేస్తామని తెలియజేశారు



## ప్రతి జిల్లా కేంద్రంలో పూలే, అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలి

### - రాష్ట్ర ప్రభుత్వంకు బహుజన ఉద్యోగుల న్యాయ భేరి డిమాండ్

ధర్మవరం (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 12 : ప్రతి జిల్లా కేంద్రంలో పూలే, అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వముకు బహుజన ఉద్యోగుల న్యాయభేరి సమావేశం పట్టణంలోని ఎన్జీవో హోం లో జిల్లా రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు నారాయణస్వామి, ముఖ్య అతిథులుగా వచ్చిన డాక్టర్ పోతుల నాగరాజు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు రాజ్యాంగ పరిరక్షణ కోసం పని చేయాలని, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ప్రభుత్వరంగ సంస్థలను కాపాడు కోవాలని, చట్ట సభలలో బీసీ లకు 44 శాతము రిజర్వేషన్ల కోసం పార్లమెంట్ లో చట్టం అమలు చేయాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, టైమ్ స్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రయివేట్ కార్పొరేట్ ఉద్యోగాలలో రిజర్వేషన్ అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్ అమలు చేయాలని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ప్రభుత్వ రంగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్ లో ప్రతి జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేయక పోతే రిజర్వేషన్ వర్గాల ఐక్యత కోసం ఈ విగ్రహాల ఏర్పాటు ఉపయోగ పడుతుంది అని ఆది ముందుగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని సభ తీర్మానం చేయడం జరిగిందన్నారు. అనంతరం బీసీ మహిళా అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ మాట్లాడుతూ మీ ఉద్యమానికి, మీ సమస్యల పరిష్కారానికి తన వంతు తప్పనిసరిగా మద్దతు ఇవ్వడంతో పాటు పరిష్కార దిశలో తాను ఎల్లప్పుడూ ముందంజలో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు నాగభూషణం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. ఆర్. నారాయణ నాయక్, బీసీ మహిళ అధ్యక్షరాలు సంకారపు. జయశ్రీ, బిసి ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా. నాగరాజు, విశ్వవిద్యాలయాల రాష్ట్ర కన్వీనర్ సి. చింతన్న, ఆర్.పి.ఎస్ యువత అధ్యక్షులు పెరుగు శివకృష్ణ, రాష్ట్ర నాయకులు జి. శ్రీనివాసులు, శ్రీరాములు, బాల రామ్మోహన్ ఆదినారాయణ, రామచంద్ర, కమ్మన్న, బి. రమేష్ బాబు, బాలు నాయక్, శ్రీనివాసులు, కిష్టప్ప, నాగేష్, మురళి, బండారు మల్లికార్జున, ఎం. నరేష్, బాలాజీ నాయక్, అనంతపురం జిల్లా అధ్యక్షులు రాజా రమేష్, హరి, మురళి, తదితరులు పాల్గొన్నారు.



## ఒడిస్సారాష్ట్రగవర్నర్ కంభంపాటిహరిబాబునికలిసి నహిమగిరినాథ్ యాదవ్

నందలూరు(కాకతీయప్రతినిధి) సెప్టెంబర్ 12: ఒడిస్సా రాష్ట్ర గవర్నర్ కంభంపాటిహరిబాబుని శుక్రవారం బిజెపి సీనియర్ నాయకులు హిమగిరినాథ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు..



## నేత్రదానం చేసిన షాకే నరసింహులు

ధర్మవరం (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 12
పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో గల షాకే నరసింహులు వయసు (68 సంవత్సరాలు) మృతి చెందారు. సమాచారం అందుకున్న మానవతా సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి నేత్రదానముకు అంగీకరింపజేశారు. తదుపరి అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ వారితో



మాట్లాడి నేత్రాల స్వీకరణకు అంగీకారం పొందారు. అనంతపురం ఐ టెక్నీషియన్ రాఘవేంద్ర రెండు నేత్రాలను సేకరించడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంస్థ తరపున అభినందన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ ఉపాధ్యక్షులు మంజునాథ్, రవికుమార్, స్థానిక ప్రముఖ కంటి రిటైర్డ్ వైద్యులు సంకారపు నరసింహులు, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్...



అమలాపురం (కాకతీయ జిల్లా ప్రతినిధి ) : ?గణేష్ మండపాలకు ఉచితంగా తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ ఆపేపీడీసీల్ , సూపరింటెండెంట్ ఇంజనీర్ బి. రాజేశ్వరి తెలిపారు. సెప్టెంబరు 14 నుంచి 22 వరకు గ్రామీణ ప్రాంతాల్లో 3కే , పట్టణాల్లో 5కే వరకు ఈ సదుపాయం ఉంటుందన్నారు. ఆసక్తిగల నిర్వాహకులు దరఖాస్తులను పూర్తి చేసి స్థానిక ఏ ఈ లకు అందజేయాలన్నారు. విద్యుత్ సిబ్బంది మండపాలకు వచ్చి ఉచితంగా లైను వేసి మీటరు బిగిస్తారని, డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదని ఆమె చెప్పారు.

# వినాయక చవితి ఏర్పాటుపై అధికారుల సమావేశం

కాట్రేనికోన, కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 12
వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ముమ్మిడివరం సి.ఐ.మోహన్ కుమార్పేర్కొన్నారు.
శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.
కాట్రేనికోన పరిధిలో వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, అన్ని వర్గాల ప్రజల మధ్య సోదరభావం, సామరస్యాన్ని కాపాడే విధంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేయపడుతుందన్నారు.జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు అమలాపురం డీఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్ పర్యవేక్షణ లో వినాయక విగ్రహాల ఏర్పాటు, పూజా కార్యక్రమాలు, ఊరేగింపులు, నిమజ్జనం తదితర అంశాలపై వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.



**ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు**

1. వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే ముందు సంబంధిత శాఖల నుండి అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలి. పోలీస్, మున్సిపల్/స్థానిక సంస్థ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ, ట్రాఫిక్ తదితర సంబంధిత శాఖల నిబంధనలను పాటించాలి.
2. విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశంలో ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలి.
3. పందిళ్లలో విద్యుత్ వైరింగ్, జనరేటర్లు, దీపాలంకరణ తదితర ఏర్పాట్లు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. షార్ట్ సర్క్యూట్ లేదా అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
4. అగ్నిమాపక భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక సిబ్బంది, వాహనాలు చేరుకునే విధంగా మార్గాన్ని ఖాళీగా ఉంచాలి.
5. పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా మతం, కులం, వర్గం లేదా ఇతర సామాజిక వర్గాల మధ్య విభేదాలు, ఉద్రిక్తతలు తలెత్తే విధంగా పాటలు, ప్రసంగాలు, నినాదాలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించరాదు.
6. అనుమతించిన పరిమితికి మించి శబ్ద కాలుష్యం కలిగించే విధంగా డీజేలు, సౌండ్ సిస్టమ్స్, లౌడ్ స్పీకర్లను వినియోగించరాదు. సంబంధిత శాఖల అనుమతులు మరియు అమలులో ఉన్న సమయ పరిమితులను తప్పనిసరిగా పాటించాలి.
7. ఇతర మతాల ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు మరియు ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రాంతాల సమీపంలో అనవసరంగా అధిక శబ్దం చేయరాదు.
8. ఊరేగింపు నిర్వహించే కమిటీలు ముందుగానే మార్గం, సమయం, వాహనాల వివరాలు మరియు ఇతర అవసరమైన సమాచారాన్ని పోలీసులకు అందించి అనుమతులు పొందాలి.
9. ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలను పాటించాలి. అత్యవసర వాహనాలకు మార్గం కల్పించాలి.
10. మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొనడం, అసభ్యకర ప్రవర్తన, గొడవలు, బహిరంగంగా అశాంతికి కారణమయ్యే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబడవు.
11. ప్రజలకు, వాహనాలకు, విద్యుత్ లైన్లకు లేదా పందిళ్లకు ప్రమాదం కలిగే విధంగా ప్రవర్తించరాదు.

**నిమజ్జనం విషయంలో -- ప్రత్యేక సూచనలు**

కాట్రేనికోన మండలం లో గతంలో అనేక వినాయక విగ్రహాలను వివిధ ప్రాంతాలలో నిమజ్జనం చేయడం జరుగుతూ వచ్చింది.
ఈ విషయాన్ని గమనించి పోలీస్ మరియు సంబంధిత శాఖల సూచనల మేరకు నిర్ణయించిన నిమజ్జనం పాయింట్‌లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలి.
నిమజ్జనానికి వచ్చే వాహనాలు, ఊరేగింపు నిర్దేశించిన మార్గాలు మరియు సమయాలను పాటించాలి.
నిమజ్జన ప్రదేశంలో పోలీసుల సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో వ్యవహరించాలి.

**విగ్రహ మండప కమిటీలకు ముఖ్య సూచన**

వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు తమ కార్యక్రమాలకు సంబంధించి అవసరమైన అన్ని శాఖల అనుమతులను ముందుగానే పొందడం మరియు ఆయా శాఖలు విధించే నియమ నిబంధనలను పూర్తిగా పాటించడం బాధ్యతగా తీసుకోవాలి. మతసామరస్యానికి భంగం వాటిల్ల కుండా శాంతియుత వాతావరణం లో పండుగను నిర్వహించుకోవాలి.

## విశ్వబ్రాహ్మణులకు 50 ఏళ్లకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వాలి



అమలాపురం (కాకతీయ జిల్లా ప్రతినిధి ) రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని 50 సంవత్సరాలు దాటిన ప్రతి విశ్వబ్రాహ్మణుడికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించాలని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులను, కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది విశ్వబ్రాహ్మణులు ఉన్నారని తెలిపారు. తరతరాలుగా వడ్రంగి, స్వర్ణకార, కంచరి, కమ్మరి, శిల్పి తదితర కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న విశ్వబ్రాహ్మణులు ప్రస్తుతం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆధునిక యంత్రాలు, కార్పొరేట్ సంస్థలు, మార్కెట్‌లో పెరిగిన పోటీ కారణంగా సంప్రదాయ కులవృత్తులకు ఆదరణ తగ్గిపోయి, వేలాది కుటుంబాలు జీవనోపాధిని కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తి నైపుణ్యం ఉన్నప్పటికీ వయస్సు పెరిగిన తర్వాత పనులు లభించకపోవడంతో అనేక మంది విశ్వబ్రాహ్మణులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా 50 సంవత్సరాలు దాటిన వృత్తిదారులకు స్థిరమైన ఆదాయం లేకపోవడం, వృద్ధాప్య భద్రత లేకపోవడం వల్ల కుటుంబ పోషణ భారంగా మారుతోందన్నారు. ఎన్నికల సమయంలో 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్నప్పటికీ ఇప్పటి వరకు దీనిపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేసి విశ్వబ్రాహ్మణుల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. ఇతర వెనుకబడిన వర్గాల వృత్తిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలు, పెన్షన్ వంటి ప్రయోజనాలను విశ్వబ్రాహ్మణులకు కూడా సమానంగా అందించాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం అనే లక్ష్యంతో 50 సంవత్సరాలు దాటిన విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు విశ్వబ్రాహ్మణులను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, వారి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూర్యనారాయణమూర్తి సూచించారు. రాష్ట్ర అభివృద్ధిలో విశ్వబ్రాహ్మణుల కృషి ఎంతో ఉందని, వారి సంప్రదాయ వృత్తులను కాపాడేందుకు విశ్వబ్రాహ్మణుల ఆర్థిక, సామాజిక పరిస్థితులను అధ్యయనం చేసి ప్రత్యేక సంక్షేమ ప్యాకేజీ ప్రకటించాలని, 50 సంవత్సరాలు దాటిన వారందరికీ ఎటువంటి వివక్ష లేకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించేలా ప్రభుత్వం తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చిట్టిచేతులతో మట్టి గణపతుల తయారీ

### - పర్యావరణ పరిరక్షణకు చిన్నారుల సందేశం

అమలాపురం (కాకతీయ జిల్లా ప్రతినిధి) : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కామనగరువు ఆదిత్య స్కూలులో చిన్నారులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా మట్టి గణపతి విగ్రహాలను కళాత్మకంగా తయారుచేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను



ప్రదర్శించారు. చిన్నారులు తమ చిట్టిచేతులతో వివిధ ఆకృతుల్లో మట్టి గణపతి విగ్రహాలను రూపొందించారు. సంప్రదాయ పద్ధతిలో సహజసిద్ధమైన మట్టితో తయారుచేసిన విగ్రహాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వినాయక విగ్రహాల తయారీతో పాటు వాటి ద్వారా పర్యావరణ పరిరక్షణపై సందేశాన్ని అందించారు. ప్రస్తుతం గణపతి విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పి.ఒ.పి.), రసాయనాలతో కూడిన ఎనామిల్ రంగులను ఉపయోగించడం వల్ల నిమజ్జనం అనంతరం నీటి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని విద్యార్థులు తెలిపారు. అందుకు భిన్నంగా మట్టితో తయారుచేసిన విగ్రహాలు నిమజ్జనం సమయంలో నీటిలో సులభంగా కలిసిపోతాయని, తద్వారా పర్యావరణానికి హాని తక్కువగా ఉంటుందని వివరించారు. "పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు ప్రకృతిని కూడా కాపాడాలి" అనే సందేశాన్ని తమ మట్టి గణపతుల ద్వారా చిన్నారులు చాటిచెప్పారు. పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. చిన్నారుల ప్రతిభను, సృజనాత్మకతను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్. శృతిరెడ్డి,, ఆదిత్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చలపతిరావు అభినందించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంచే ఇటువంటి కార్యక్రమాలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## వినాయక చవితి వేడుకలపై పట్నం పోలీస్ స్టేషన్‌లో అవగాహన సమావేశం

### రూరల్ సీఐ సునీత, టిడిపి నాయకులు నరసింహ యాదవ్,



ముదిగుబ్బ (కాకతీయ ప్రతినిధి)సెప్టెంబర్ 12: ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు వినాయక చవితి పండుగనుశాంతియుతంగా మతసామరస్యంతో, ఐకమత్యంగా జరుపుకునేలా పట్నం పోలీస్ స్టేషన్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు.
వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీసుల నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవడం, ప్రభుత్వ నిబంధనలను పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శాంతియుత వాతావరణంలో పండుగ
గ్రామాల్లో ఎలాంటి మతపరమైన విభేదాలకు తావులేకుండా అందరూ సోదరభావంతో, ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదు
పండుగ సందర్భంగా డీజేలు వినియోగించకూడదని, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దం చేయరాదని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా
వినాయక చవితి వేడుకలను రాజకీయ పార్టీలకు, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి సంతోషంగా నిర్వహించాలని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి సునీత మేడం గారు సూచించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని తెలిపారు.
సీఐ సునీత సూచనలు గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సోదరభావంతో మెలగాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని కోరారు.
ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి చినగాని నరసింహా యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలంతా కలిసిమెలిసి సోదరభావంతో ముందుకు సాగాలని అన్నారు. గ్రామాభివృద్ధిపై దృష్టి:
ప్రజల మధ్య ఐకమత్యం ఉంటేనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని, సమస్యలను అందరూ కలిసి పరిష్కరించుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.
నీటి పొదుపుపై అవగాహన
ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు. వినాయక నిమజ్జనం
వినాయక విగ్రహాల నిమజ్జనం సమయంలో కూడా పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు ప్రజల సమన్వయం : పండుగల సమయంలో పోలీసులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమానికి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీత పట్నం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హర్షద్ భాషా, పోలీసు సిబ్బంది, ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి చినగాని నరసింహా యాదవ్ , మలక వేముల పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండి మల్లికార్జున, తెలుగు యువత ఉపాధ్యక్షులు కార్తీక్ నాయుడు, బీజేపీ నాయకులు శివకుమార్ యాదవ్, కొండగట్టుపల్లి తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్ , శ్రీరాములు నాయక్, నరసయ్య నాయక్, హరీష్ కుమార్, తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభం

### - పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,హిందూపూర్ ఎంపి పార్థసారధి

హిందూపూర్, (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 12: హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక క్రిటికల్ కేర్ యూనిట్ ( సి సి యు ) శనివారం పండగ వాతావరణంలో ప్రారంభమైంది. విజయవాడ నుండి వర్చువల్ విధానంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రసాద్ (జె.పి.) నడ్డా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యప్రసాద్ సంయుక్తంగా ఈ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం హిందూపురం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన స్థానిక ప్రారంభోత్సవంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్, వీరయ్య, బాలాజీ జ్యోతిప్రజ్వలన చేసి యూనిట్‌ను పరిశీలించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు, తీవ్రమైన గుండె సంబంధిత, శ్వాసకోశ వ్యాధులతో బాధపడేవారికి మరియు రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణమే స్థానికంగానే అత్యుత్తమ వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ క్రిటికల్ కేర్ యూనిట్‌ను అందుబాటులోకి తెచ్చింది.అత్యవసర వైద్య సహాయం కోసం బెంగళూరు, అనంతపురం వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ఉచితంగా మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు.ఈ యూనిట్‌లో అత్యాధునిక లైఫ్ సపోర్ట్ సిస్టమ్, వెంటిలేటర్లు, కార్డియాక్ మానిటర్లు మరియు ప్రతి బెడ్‌కు నేరుగా కనెక్ట్ చేసిన సెంట్రలైజ్డ్ ఆక్సిజన్ సరఫరా వ్యవస్థ అందుబాటులో ఉన్నాయి. నిరంతరం (24/7) సేవలు అందించేలా ప్రత్యేక వైద్య నిపుణులు మరియు శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బందిని నియమిస్తున్నట్లు అధికారులు వివరించారు. అవసరమైన మిగిలిన సామాగ్రి మరియు అదనపు సిబ్బంది నియామక ప్రక్రియ త్వరలోనే పూర్తయి, పూర్తిస్థాయి వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఎండహెచ్ఓ డాక్టర్ ఫైరోజాబేగం,జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారిణి డాక్టర్ శ్రీకాంతి, మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆఫ్తాబ్ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ ప్రసాద్, వైద్యాధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ముదిగుబ్బలో సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి

ముదిగుబ్బ కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 12 : సీపీఎం జాతీయ నాయకుడు, మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి రెండో వర్ధంతిని పురస్కరించుకుని ముదిగుబ్బలో సీపీఎం, సీఐటీయూ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అనంతరం సీపీఎంలో వివిధ బాధ్యతలు చేపట్టి జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీతారాం ఏచూరి నిరంతరం పోరాడారని నాయకులు తెలిపారు. ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటాలు, అందించిన సేవలు





చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి 1952 ఆగస్టు 12న జన్మించి, 2024 సెప్టెంబర్ 12న మరణించారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ సీపీఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సీఐటీయూ మండల కార్యదర్శి బాబ్జాన్, ముస్తఫా, పక్కీరప్ప, రహీమ్, నౌసాద్, పంచాయతీ వర్కర్ ఓబిలేసు, వాటర్ సప్లై వర్కర్స్ నారాయణస్వామి, ముత్యాలప్ప, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల గరువులో కడదారి కష్టాలు

కాట్రేనికోన (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 12 :కాట్రేనికోన మండలం పల్లంకుర్రు గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగరువు గ్రామంలో దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న స్మశాన వాటిక సమస్య పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.
ఏమి జరిగింది: తాజాగా గత రాత్రి గొల్లగరువు గ్రామానికి చెందిన పిప్పర దుర్గమ్మ గుండెపోటుతో మరణించగా, ఆమె మృతదేహాన్ని అంత్యక్రియలకు తరలించేందుకు వినాయకుడి గుడి నుండి కేవలం ఒకే ఒక్క మనిషి మాత్రమే నడిచే వీలున్న చిన్నపాటి సన్నని బోదే మార్గం (గట్టు) ఉండడంతో కుటుంబ సభ్యులు, బంధువులు శవాన్ని మోస్తూ తీవ్ర నరకయాతన అనుభవించారు. గొల్లగరువుతో పాటు ఐ.చెరువు, దాసరి వారి పేట, గెద్దాడివారి పేట వంటి నాలుగు గ్రామాల పరిధిలోని దాదాపు 500 పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఒక్క స్మశానమే దిక్కు అయినప్పటికీ, ఇక్కడ కేటాయించిన ఒక ఎకరం భూమి పూర్తిగా పల్లం (లోతట్టు) ప్రాంతంలో ఉండడం వల్ల స్వల్ప వర్షానికే చెరువును తలపిస్తూ అంత్యక్రియలు నిర్వహించడానికి వీలు లేకుండా పోతోంది. కనీసం చనిపోయిన వారికి గౌరవప్రదంగా వీడ్కోలు పలికే భాగ్యం కూడా లేదు.



అధికారులు ఏమి చేయాలి :
ఈ దయనీయ స్థితిపై కాట్రేనికోన ఎంపీడీవో, పల్లంకుర్రు ప్రత్యేక అధికారి బి. రాజేశ్వరరావు, తక్షణమే స్పందించి, ఉపాధి హామీ లేదా ప్రత్యేక నిధుల ద్వారా ఈ స్మశాన భూమిని మెరక చేయించి (మట్టితో పూడ్చి ఎత్తు పెంచి), వినాయకుడి గుడి నుండి శాశ్వత బీటీ లేదా సీసీ రోడ్డు మార్గం నిర్మించాలి. తమ దశాబ్దాల బాధలను తీర్చాలని నాలుగు గ్రామాల ప్రజలు చేతులెత్తి ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలను సిద్ధం చేస్తున్న మాజి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి (కాకతీయ ప్రతినిధి ) సెప్టెంబర్ (12) : తాడిపత్రి పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కార్యాచరణపై చర్చించారు.



కాకతీయ
అనంతపురం - శ్రీ సత్యసాయి

## జాతీయ లోక్ అదాలత్ లో 409 కేసులు పరిష్కారం

**- జడ్జీలు వెంకటేశ్వర్లు, వెంకట హరీష్**

ధర్మవరం (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 12 : పట్టణంలోని కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 409 కేసులు పరిష్కారం కావడం జరిగిందని సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వెంకట హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజి మార్గమే రాజమార్గమని, రాజీకు కాబడిన కేసులు మాత్రమే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఇంతటి విజయానికి కృషిచేసిన పోలీస్ శాఖకు, న్యాయవాదులకు, బార్ అసోసియేషన్ వారికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. పరిష్కారమైన కేసులలో ఓ.ఎస్ కేసులు నాలుగు (రూ.6,02,800), ఈ.పీ కేసులు ఒకటి (రూ.4,500), ఎం.సి కేసులు ఒకటి (నాలుగు లక్షల రూపాయలు), సీ.సీ.ఐ.పీ.సీ కేసులు 40, సీసీ ఎక్సైజ్ కేసులు 93 (రూ.3,32,144), ఎస్ టి సి కేసులో రెండు (రూ.11,33,000), ఎ.స్టి.సి కేసులు 265 ఇందులో జరిమానా నగదు రూ.1,25,060, సీజుడు అమౌంటు రూ.6,11,800, బ్యాంకు పి.ఎల్.సి కేసులు మూడు (రు.1,36,000), తెలిపారు. 409 కేసులు (రూ.27,74,004) పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ తో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



# మట్టి వినాయకునే పూజిద్దాం -పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

పుట్టపర్తి, (కాకతీయ ప్రతినిధి) సెప్టెంబర్ 12: వినాయక చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం చిన్నంపల్లి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు,ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా మట్టి విగ్రహాల తయారీ,చిట్టి చేతుల్లో మట్టి గణపతి కార్యక్రమంలో చిన్నారులు చేసిన మట్టి బొమ్మలకు బహుమతి ప్రదానం చెసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకోవాలన్నారు. వినాయక చవితి పండుగను సుస్థిరంగా మరియు పర్యావరణానికి అనుకూలంగా జరుపుకోవాలని, చెరువులు మరియు జల వనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిద్దాం లేదా పూర్తిగా మానేయాలన్నారు. మట్టితో చేసిన ప్రతిమలను వాడాలని, విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ( పిఓపి ) విగ్రహాల వాడకం నిషేధించబడిందని మరియు పిఓపిలో హానికరమైన రసాయనాలు నీటి కాలుష్యానికి దారితీస్తాయని మరియు నీటి వనరుల కాలుష్యాన్ని నివారించడానికి పర్యావరణ అనుకూలమైన (క్లే) గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా విగ్రహాల తయారీ, నిమజ్జన కార్యక్రమం జరగాలని సూచించారు. వినాయక మండపాలకు అనుమతులు జారీ చేసేటప్పుడు మరియు విగ్రహాల ఏర్పాటు సమయంలో కూడా రెవెన్యూ డిపార్ట్మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ డిపార్ట్మెంట్, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు డిపార్ట్మెంట్లు కేంద్ర



కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన సవరించిన మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ ఇంజనీర్, శ్రీమతి శశికళ,డిఆర్డిఎ పిడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టీడీపీ నాయకులు

**- అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? ఆధారాలతో వస్తాం: టీడీపీ నేతలు**

గుడిబండ మడకశిర సెప్టెంబర్ 12 ( కాకతీయ ప్రతినిధి ) : మడకశిర: మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప చేసిన వ్యాఖ్యలను టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈరలక్కప్ప నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.

నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడే ముందు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకోవాలని టీడీపీ నాయకులు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మడకశిర నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఆధారాలతో సహా ప్రజల ముందుకు తీసుకువస్తామని, వాటిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ చేశారు.




నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి 300కు పైగా బోర్లు వేయించిన ఘనత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామికి దక్కుతుందని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్లు, రైతులకు ట్రాన్స్ఫార్మర్లు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోట్ల రూపాయల ఆర్థిక సహాయం, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు స్మశాన వాటికల ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు.

అదేవిధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సొంత ఖర్చులతో పలు ప్రాంతాల్లో నీటి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీరు అందించారని, చీపులేటి గ్రామం వద్ద ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ను ప్రారంభించిన ఘనత కూడా టీడీపీ ప్రభుత్వానిదేనని నాయకులు తెలిపారు.

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు, అంగన్వాడీ పోస్టుల విషయంలో అక్రమ వసూళ్లు జరిగాయంటూ టీడీపీ నాయకులు ఆరోపించారు. అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలపై ఆధారాలతో సహా చర్చకు సిద్ధమని ప్రకటించారు. ఈరలక్కప్పకు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు.

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతోమందికి వ్యక్తిగతంగా సహాయం చేస్తూ, నిరుపేదలను ఆదుకుంటున్నారని టీడీపీ నాయకులు అన్నారు.

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీని ప్రజలు తిరస్కరిస్తారని, నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, పట్టణ కన్వీనర్ నాగరాజు, మండల కన్వీనర్ నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ రఘురాం, జనరల్ సెక్రటరీ తిమ్మరాజు, క్లస్టర్ కన్వీనర్ బేగార్లపల్లి రవి, మాజీ కౌన్సిలర్ నాగేంద్ర, కో-క్లస్టర్ కన్వీనర్ ఈశ్వర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి, ఆటో బాబు నాగరాజు, పట్టణ ఎస్సీ సెల్ మంజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బద్రి, బుల్లెట్ శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలపై పట్నం పోలీస్ స్టేషన్లో అవగాహన సమావేశం

**రూరల్ సీఐ సునీత, టిడిపి నాయకులు నరసింహ యాదవ్,**

ముదిగుబ్బ (కాకతీయ ప్రతినిధి)సెప్టెంబర్ 12: ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు వినాయక చవితి పండుగనుశాంతియుతంగా మతసామరస్యంతో, ఐకమత్యంగా జరుపుకునేలా పట్నం పోలీస్ స్టేషన్లో అవగాహన సమావేశం నిర్వహించారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు

వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీసుల నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవడం, ప్రభుత్వ నిబంధనలను పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

శాంతియుత వాతావరణంలో పండుగ

గ్రామాల్లో ఎలాంటి మతపరమైన విభేదాలకు తావులేకుండా అందరూ సోదరభావంతో, ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదు

పండుగ సందర్భంగా డీజేలు వినియోగించకూడదని, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దం చేయరాదని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా

వినాయక చవితి వేడుకలను రాజకీయ పార్టీలకు, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి సంతోషంగా నిర్వహించాలని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి సునీత మేడం గారు సూచించారు.

ప్రజల భద్రతకు ప్రాధాన్యత

విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని తెలిపారు.

సీఐ సునీత సూచనలు

గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సోదరభావంతో మెలగాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని కోరారు.

ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి చినగాని నరసింహా యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలంతా కలిసిమెలిసి సోదరభావంతో ముందుకు సాగాలని అన్నారు.

గ్రామాభివృద్ధిపై దృష్టి:

ప్రజల మధ్య ఐకమత్యం ఉంటేనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని, సమస్యలను అందరూ కలిసి పరిష్కరించుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

నీటి పొదుపుపై అవగాహన

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు. వినాయక నిమజ్జనం

వినాయక విగ్రహాల నిమజ్జనం సమయంలో కూడా పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పోలీసులు ప్రజల సమన్వయం

పండుగల సమయంలో పోలీసులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమానికి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీత పట్నం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హర్షద్ భాషా, పోలీసు సిబ్బంది, ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి చినగాని నరసింహా యాదవ్ , మలక వేముల పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండి మల్లికార్జున, తెలుగు యువత ఉపాధ్యక్షులు కార్తీక్ నాయుడు, బీజేపీ నాయకులు శివకుమార్ యాదవ్, కొండగట్టుపల్లి తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్ , శ్రీరాములు నాయక్, నరసయ్య నాయక్, హరీష్ కుమార్, తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# 'పోషణ్ మాహ్ - 2026' వేడుకలు

పుట్టపర్తి, జిల్లా ప్రతినిధి న్యూస్ సెప్టెంబర్ 12: 'పోషణ్ మాహ్ - 2026' వేడుకలు సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8, 2026 వరకు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే అన్ని పోషణ్ మాహ్ కార్యక్రమాలలో ప్రజలందరూ విశేషంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. సంపూర్ణ, ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పటిష్టమైన ప్రోటీన్ ఆహారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తగినంత ప్రోటీన్ను తమ దైనందిన ఆహారంలో తీసుకోవాలని సూచించారు. ప్రజలందరూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మరియు సరైన పోషకాహార సూత్రాలను తప్పక పాటించాలని కలెక్టర్ కోరారు.



# ఆశా కార్యకర్త పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

**డాక్టర్ అపర్ణ**

అమడగూరు కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 12 : అమడగూరు మండలం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కందుకూరి పల్లి గ్రామం జౌకల కొత్తపల్లి స్వర్ణ వార్డులో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త పోస్టు భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము.

అర్హతలు

1.తప్పనిసరిగా మహిళ అయి ఉండాలి
2.సంబంధిత గ్రామం/వార్డులో నివసిస్తూ ఉండాలి
3.వయస్సు 25--45 సంవత్సరాలు ఉండాలి
4.నిర్దేశించిన 10వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలి
5.సేవాభావం, ప్రజలతో సత్సంబంధాలు కలిగిన స్థానిక మహిళలకు ప్రాధాన్యత.



దరఖాస్తుల స్వీకరణ తేదీలు

15-09-2026 నుంచి చివరి తేదీ 19-09-2026 వరకు.

గ్రామీణ ప్రాంతాల్లో వి.హెచ్.ఎస్.ఎన్.సి( వి,హెచ్ ఎస్, ఎన్,సి,) (గ్రామ ఆరోగ్య, పారిశుధ్య, పోషకాహార) కమిటీ ద్వారా ఎంపిక ప్రక్రియ నిర్వహించబడుతుంది. కమిటీ ఎంపిక చేసిన మొదటి ముగ్గురు అభ్యర్థుల పేర్లను జిల్లా స్థాయికి పంపించి, తుది ఎంపిక చేపడతారు.

అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ అపర్ణ తెలిపారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జే వి రమణ**



ధర్మవరం (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 12 : కామ్రేడ్ ఏచూరి సీతారాం ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జే వి రమణ తెలిపారు. ఈ సందర్భంగా వారు సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఘనంగా రెండవ వర్ధంతి కార్యక్రమం ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు ఉద్యమంలో సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి జాతీయ స్థాయి కమ్యూనిస్టు నాయకుడిగా ఎదిగిన సీతారాం ఏచూరి కార్మికులు, కర్షకులు, సామాన్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలో మతతత్వ శక్తులు, ప్రజా వ్యతిరేక విధానాలు బలపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సీతారాం ఏచూరి చూపిన ఐక్యత, లౌకికవాదం, ప్రజా ఉద్యమాల మార్గంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్మికులు, రైతులు, చేనేత కార్మికులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య ఉద్యమాలను బలోపేతం చేయడమే కామ్రేడ్ సీతారాం ఏచూరి కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్హెచ్ భాష, జె.వి. రమణ, నామాల నాగార్జున, ఎల్. ఆదినారాయణ, అన్నం సూరి, సుధాకర్ పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలి..

**- వినాయక విగ్రహాల నిర్వాహకులకు పోలీస్ అధికారులు సూచనలు..**

పుట్టపర్తి కాకతీయ జిల్లా ప్రతినిధి న్యూస్ సెప్టెంబర్ 12 జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని వినాయక విగ్రహాల నిర్వాహకులతో పోలీసులు సమావేశం నిర్వహించారు.

రానున్న వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకుని వినాయక విగ్రహాల నిర్వాహకులతో సమావేశమై పలు సూచనలు చేశారు.



ఈ సందర్భంగా వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముందు సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తప్పనిసరిగా పొందాలని, ప్రతిష్ఠాపన, ఊరేగింపు, నిమజ్జనం సమయంలో ప్రభుత్వం మరియు పోలీసు శాఖ నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు.

విగ్రహాల వద్ద క్రమశిక్షణ పాటించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, రెచ్చగొట్టే పాటలు, ప్రసంగాలు నిర్వహించరాదని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని తెలిపారు.

అదేవిధంగా విగ్రహాల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత, తగినంత వెలుతురు, అగ్ని ప్రమాదాల నివారణ తదితర అంశాలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా, సోదరభావంతో, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# మడకశిరలో వైఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం

గుడిబండ / మడకశిర, సెప్టెంబర్ 12 (కాకతీయ ప్రతినిధి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మడకశిర పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మడకశిర నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ స్థాయి నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్.ఎల్. ఈరలక్కప్ప మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మడకశిర పట్టణంలోని 23 వార్డుల్లో వైఎస్సార్సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో పార్టీ శ్రేణులు ప్రజలతో ఏకమై స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండాలని సూచించారు. పార్టీ శ్రేణులు విభేదాలకు తావులేకుండా ఐక్యంగా పనిచేస్తూ బూత్ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. ప్రజా సమస్యలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వై.సి. గోవర్ధన్రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలు ప్రజలతో మరింతగా ప్రభావితం



కావాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, స్థానికంగా ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వ హామీల అమలు తీరును క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచేస్తూ, ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకుని ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలను వివరించాలని, స్థానిక ఎన్నికలను సమష్టి కృషితో ఎదుర్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈసీ సభ్యులు వై.టి. ప్రభాకర్రెడ్డి, రాష్ట్ర వక్కలిగ అనుబంధ సంఘాల అధ్యక్షులు రంగేగౌడ, పట్టణ కన్వీనర్ ఓం కుమార్, మండల కన్వీనర్ శ్రీరాములు, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి నాగభూషణ్రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి అన్సర్ఖాన్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఫకృద్దీన్, జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నగేష్, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వసీమ్బేగ్, పట్టణ కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధను, పట్టణ ప్రచార విభాగం అధ్యక్షులు రఘునందన్, పట్టణ వికలాంగుల సంఘం అధ్యక్షులు జబీ ఉల్లా, పట్టణ మున్సిపల్ విభాగం అధ్యక్షులు హరి, పట్టణ కార్యదర్శి నాగభూషణ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తల ఉత్సాహభరితమైన హాజరుతో సమావేశం విజయవంతంగా జరిగింది. మడకశిర పట్టణంలోని 23 వార్డుల్లో వైఎస్సార్సీపీ విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చాయి.

# 16వ తేదీ రాజకీయ పార్టీలతో సమావేశం

అమడగూరు కాకతీయ ప్రతినిధి సెప్టెంబర్ 12 : అమడగూరు మండలంలోని అన్ని రాజకీయ పార్టీలతో డ్రాఫ్ పోలింగ్ కేంద్రాలపై ఈనెల 16న స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శకుంతల, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన డ్రాఫ్, పోలింగ్ కేంద్రాలను ఏప్రిల్ 16న ప్రచరించామన్నారు పోలింగ్ కేంద్రాలపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న 16న నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో పార్టీల అభిప్రాయాలను స్వీకరించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఆమె కోరారు



Printed, Published & Owned by Mandalapu Benarji Naddh and Printed at Raghava Printers, D.No. 28-6-390/1, MIG-90, A.P. Housing Bord Colony, Near Masque, ANANTAPUR, A.P and Published at D.No. 28-6-390/1, MIG-90, A.P. Housing Bord Colony, Near Masque, ANANTAPUR, A.P , Editor.: Mandalapu Benarji Naddh